

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

v i s y i t a u m h t t p : / / e సంపుటిp11 | సంచిక 92a

శనివారం | 27 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : దశమి ఉ.7.08, ఏకాదశి తె.4.58, రోహిణి రా.1.16, వర్జ్యం సా.5.40 నుంచి 7.12 వరకు
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.05 గం.

అంబరానికి గణతంత్ర సంబరం



ఘనంగా 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

• ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఆవిష్కరణ • 100 అడుగుల భారీ వేదికపై ఆసీనులైన పది దేశాల అధినేతలు • 65 వేల మందితో ఐదంచెల భద్రత • చుట్టుపక్కల భవనాలపై స్నిపర్స్ • విమానాల రాకపోకలు నిలిపివేత • ఆకర్షించిన యుద్ధ విమానాలు, క్షిపణులు • వివిధ రాష్ట్రాల శకటాలను చూసి కేరింతలు కొట్టిన ప్రజలు • ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తేజస్ యుద్ధ విమానాలు • బీఎస్ఎఫ్ జవాన్ల టూ వీలర్ విన్యాసాలు హైలైట్ • అశోక చక్ర పురస్కారం అందజేస్తూ రాష్ట్రపతి కోవింద్ భావోద్వేగం • పురస్కారాన్ని అందుకున్న కార్పొరల్ జ్యోతి ప్రకాశ్ కుటుంబం • జ్యోతి ప్రకాశ్ భార్య, తల్లికి అవార్డు అందజేసిన రాష్ట్రపతి • చెమ్మగిల్లిన కోవింద్ కళ్లు • కర్చీఫ్‌తో తుడుచుకున్న వైనం

పది దేశాధినేతల ముందు బలాన్ని చూపిన ఇండియా

69వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని న్యూఢిల్లీలో ఘనంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 ఆసియాన్ దేశాలకు చెందిన అధినేతలు ఆసీనులైన వేళ, రాజ్‌పథ్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జండా వందనం చేశారు. ఈ వేడుకలకు పది ఏషియన్ దేశాల అధినేతలు హాజరు కాగా, మోడీ వారికి ఘనస్వాగతం పలికారు. రాజ్‌పథ్‌లో ఆర్మీ పరేడ్‌తో పాటు సైనిక బలగాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రాజ్‌పథ్‌లో నిర్వహించిన సైనిక పరేడ్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇండియా సార్వభౌమత్వాన్ని ప్రదర్శిస్తూ, వివిధ రకాల అత్యాధునిక క్షిపణులు, సైనికుల విన్యాసాలతో సాగిన పరేడ్‌ను ప్రజలతో పాటు పది దేశాల అధినేతలు కన్నార్పకుండా తిలకించారు. అంతకు ముందు పది దేశాల అధినేతలూ ఒక్కొక్కరుగా రాజ్‌పథ్‌కు వస్తుండగా, ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆహ్వానం పలికారు.










న్యూఢిల్లీ : ఆపై రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, త్రివిధ దళాధిపతులు వారికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ రాజ్‌పథ్‌కు రావడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా మొదలయ్యాయి. కాగా, దాదాపు 100 అడుగుల పొడవైన వేదికను అతిథుల కోసం ఏర్పాటు చేయగా, వారి భద్రత నిమిత్తం 60 వేల మంది సిబ్బందిని కేంద్రం ఏర్పాటు చేసింది. ఢిల్లీ పోలీసులతో పాటు బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఆర్ఏఎఫ్ సహా వివిధ విభాగాలు భాగస్వామ్యమయ్యాయి. చుట్టుపక్కల భవనాలపై స్నిపర్స్‌ను ఏర్పాటు చేశారు. ఎయిర్ ఫోర్స్ సీ-130 జే సూపర్ హెర్క్యులెస్, సీ-17 గ్లోబ్ మాస్టర్, సుఖోయ్ - 30 ఎంకేఐ ఎస్, లైట్ కాంబాట్ తేజాస్ విమానాలు గాలిలో చేసిన

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

దళిత తేజం - తెలుగుదేశం



• అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం • దళితుల కోసం చంద్రన్న ముందడుగు • దళితులకు రిజర్వేషన్ల ఘనత ఎన్టీఆర్‌దే • కాంగ్రెస్ చేసిందేమీ లేదన్న చంద్రబాబు

అమరావతి, సూర్య బ్యూరో : అంబేద్కర్ ఆశయసాధనకు కషి చేస్తున్నాం. ఆయన స్ఫూర్తితోనే చంద్రన్న ముందడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. దళితులు అన్ని రంగాల్లో అభివద్ధి చెందేవరకు వారికి అండగా ఉంటామన్నారు. జనాభా ప్రాతిపదికన దళితులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు దళితులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు టీడీపీ ప్రభుత్వం ఇచ్చింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు దళితుల కోసం నిర్దిష్టమైన కార్యక్రమాలు ఏమీ చేయలేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు తీసుకురాకుండా కార్పొరేషన్‌ను మూయించిన ఘనత కాంగ్రెస్ నేతలకే దక్కుతుందన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు



మిగతా 6లో



గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్య ప్రధాన కార్యాలయం ఎదుట జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం అభివాదం చేస్తున్న చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు, సిబ్బంది

ప్రజ శ్రేయస్సే లక్ష్యం

• వినూత్న కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రభుత్వం • వెల్లడించిన గవర్నర్



వివరాలు 6లో

అంతే ఇంతే!



మీరిక ఈ పదాలు వాడరా సార్

దావోస్‌లో వేడుకలు



• పాల్గొన్న నారా లోకేష్, కేటీఆర్ • ఎంపీ గల్లా జయదేవ్ కూడా • ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

దావోస్ : ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు జరుగుతున్న దావోస్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన ఇండియా ఇన్వెస్ట్ పెవిలియన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర మంత్రులు పీయూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు రాష్ట్ర మంత్రి కె తారక రామారావు, ఆంధ్ర ప్రదేశ్ మంత్రి లోకేష్, ఎంపీ గల్లా జయదేవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

న్యాయం ఇంకెంతదూరం?

• 7 దశాబ్దాల గణతంత్ర భారతావనిలో బడుగులకు రాజ్యాధికారం దక్కేదెప్పుడు? • జనాభాలో అధిక శాతం ఉన్నా అభివృద్ధికి ఆమడ దూరం • నేటికీ ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్న రాజకీయ పార్టీలు • రాజ్యాధికారం కోసం పోరుబాట పట్టేందుకు బీసీలు సై • జనాభా ప్రకారం 59శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ • పార్లమెంటులో బీసీ బిల్లు కోసం మరో ఉద్యమం • తెలుగు ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే దిశగా అడుగులు • చట్ట సభలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని డిమాండ్ • బిసిలకు అన్ని జిల్లా కేంద్రాలలో 100 ఎకరాల స్థలం, నిధులు కేటాయించాలి • బిసి విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించాలి • విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమీలేయర్‌ను వెంటనే ఎత్తివేయాలి • లేకుంటే ఉద్యమమేనని స్పష్టీకరణ





హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః తెలుగు రాష్ట్రాల్లో 69ఏళ్ల భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడకలను ఎంతో ఆర్భాటంగా నిర్వహించేందుకు అటు ఏపీలోని తెలుగుదేశం ప్రభుత్వం , ఇటు తెలంగాణలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు పోటీ పడ్డాయి. వేడుకలు, ఉత్సవాలల్లో పోటీ పడుతున్న తెలుగు ప్రభుత్వాలు.. బడుగుల హక్కులు, అభివృద్ధిపై మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. తమ పార్టీ అధికారంలోకి వస్తే బడుగులకు పెద్దపీట వేస్తామని ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాజకీయ పార్టీలు బీసీలను ఇలా మోసం చేస్తూ.. 7 దశాబ్దాలు గడిచిపోయాయి. అయినా.. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా తలరాత మారడం లేదని బడుగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించే ఒదుకు ఏ ప్రభుత్వమూ ముందుకు రావడం లేదు. విద్యా, ఉద్యోగ రంగాలలో ఉన్న రిజర్వే షన్లకు తూట్లు పొడుస్తున్న ఆయా ప్రభుత్వాలు రాజకీయంగా ఎలా ఎదగనిస్తారని బీసీలు సందేహిస్తున్నారు. కాగా..రాజ్యాధికారం కోసం ఉద్యమించేందుకు బీసీలు సై అంటున్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచు కోవచ్చని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినా..తెలుగు ప్రభు త్వాలు పట్టించుకోవడం లేదు. ఒక వైపు ఆంధ్రప్రదేశ్‌లో బీసీల రిజర్వేషన్లు పెంచకుండా, కాపులకు బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వగా మరో వైపు

మిగతా 6లో

దగ్గరఉండి ప్లాన్ చేసింది డీఎస్పీనే: కోమటిరెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తన ప్రధాన అనుచరుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యపై సీఎల్పీ ఉపనేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ హత్య వెనుక అధికార పార్టీ నేతల ప్రమేయం ఉందని... డీఎస్పీని ఇక్కడకు తీసుకు వచ్చి అరాచకం సృష్టిస్తున్నారని, ఈ హత్యకు దగ్గరుండి ప్లాన్ చేసింది డీఎస్పీనేని ఆరోపించారు. కోమటిరెడ్డి శుక్రవారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ 16 ఏళ్ల క్రితం నా కొడుకు చనిపోయినప్పుడు సగం చని పోయిన. ఇప్పుడు నా ప్రాణానికి ప్రాణం తన తమ్ముడిలాంటోన్ని చంపారు. హంతకులు ఊటకూరు గ్రామంలో ఉన్నారని సమాచారం ఉంది. హత్యలే చేయాలనుకుంటే మీరెవ్వరు మిగలరు. మా పద్ధతి అదికాదు. దోషులను శిక్షిస్తే శ్రీనివాస్ కుటుంబానికి శాంతి కలుగుతుంది. ఆ కుటుంబం కోసం నా ప్రాణాలు ఇస్తా. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే క్రిమినల్ చర్యలకు పాల్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు శ్రీనివాస్ హత్యపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ హత్య చేయించినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. మాఫి యా డాన్ నయీమ్‌కు వీరేశంకు దగ్గర సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ హత్య వెనుక నల్లగొండ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ హస్తం కూడా ఉందన్నారు. ఇది ముమ్మాటికి టీఆర్ఎస్ చేయించిన హత్యేనని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ పతనం నల్లగొండ నుంచే ప్రారంభం అవుతుందని అన్నారు.

అరణ్య భవన్‌లో రిపబ్లిక్ డే వేడుకలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: అటవీశాఖ కేంద్ర కార్యాలయం అరణ్య భవన్ లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీసీసీఎఫ్ ఝా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అటవీశాఖ చేపట్టిన అన్ని కార్యక్రమాలకు మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తోందని పీసీసీఎఫ్ ఝా అన్నారు. వృత్తి జీవితంలో మంచి ప్రతిభ కనపరిచిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు, నగదు పురస్కారాలను అందించారు.





69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేడుకల్లో గవర్నర్ నరసింహన్ , శాసనసభాపతి మధుసూదనాచారి, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్ కార్యక్రమం

- హాజరైన తెలంగాణ సీఎం కేసీఆర్
- ఏపీ, తెలంగాణ మంత్రులు
- కాంగ్రెస్ నేతలు రాపోలు ఆనందభాస్కర్, దానం హాజరు
- కాంగ్రెస్‌తో పాటు సీపీఐ బహిష్కరణ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎట్‌హోమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ తేనీటి విందుకు సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు. శాసనసభాపతి మధుసూధనాచారి, మండలి ఛైర్మెన్ స్వామిగౌడ్‌తో పాటు ఏపీ మండలి చైర్మన్ చక్రపాణి, ఉపముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహరెడ్డి, హరీశ్ రావు, ఈటెల రాజేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు,జూపల్లి కృష్ణారావుతో పాటు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఏపీ ఉపముఖ్యమంత్రి కేఇ కృష్ణమూర్తి, చిన రాజప్ప మంత్రులు పుల్లారావు, కామినేని శ్రీనివాస్‌రావు, మాజీ గవర్నర్ కొణిజేటిరోశయ్య, కాంగ్రెస్ నేతలు, సుబ్బరామిరెడ్డి , మాజీ సీఎం నాదేండ్ల బాస్కర్‌రావు ఎంపీలు వినోద్, దత్తాత్రేయ తేనీటి విందుకు హాజరయ్యారు. వీరితో పాటు బీజేపీ పక్ష నేత కిషన్‌రెడ్డి,



ఎమ్మెల్యేలు రాంచంద్రారెడ్డి, ప్రభాకర్ తదితరులపాల్గొన్నారు. ఎంఐఎంపార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్‌ఓవైసీ సైతం ఎట్‌హోవంలో పాల్గొన్నారు. కాగా ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్‌తో పాటు సీపీఐపార్టీలు ఎట్‌హోంను బషిష్కరించాయి. అయితే కాంగ్రెస్‌పార్టీకి చెందిన నేతలు రాపోలు ఆనందభాస్కర్‌తో పాటు మాజీ మంత్రి దానం నాగేందర్ హాజరయ్యారు.

గవర్నర్ ఎట్ హోం కార్యక్రమాన్ని బహిష్కరణ

గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ నిర్వహించే ఎట్ హోం కార్యక్రమాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు బహిష్కరించారు. ఆగస్టు 15, జనవరి 26 సాయంత్రం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్ ఎట్ హోం కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు, విపక్ష పార్టీల ముఖ్యులు పాల్గొంటారు. కాగా... శుక్రవారం సాయంత్రం జరిగిన ఎట్ హోం కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు ఎవరు కూడా పాల్గొనలేదు. ఎట్‌హోం కార్యక్రమాన్ని బహిష్కరిస్తామంటూ గురువారంనాడు కాంగ్రెస్‌పార్టీ నేతలు నిర్ణయించారు. గవర్నర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ కార్యక్రమాన్ని బహిష్కరించేందుకు నిర్ణయించామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళిన గవర్నర్... ప్రభుత్వ పనితీరు, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు అనుకూలంగా మాట్లాడిన సంగతి తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ నేతలు గవర్నర్‌పై పలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే ఎట్ హోం కార్యక్రమాన్ని కాంగ్రెస్‌నేతలు బషిష్కరించారు. అయితే సీపీఐ నారాయణ సైతం ముందుగానే ఎట్‌హోం కార్యక్రమాన్నిబషిష్కరిస్తామని ప్రకటించడంతో ఆ పార్టీకి చెందిన నేతలు ఎవరు కూడా హాజరుకాలేదు.

టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడుతోంది : కోదండరామ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడుతోందని తెలంగాణ రాజకీయ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. అందులో భాగంగానే హక్కులపై ఉద్యమించిన ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, టీడీపీ వంటేరు ప్రతాప్‌రెడ్డి, అద్దంకి దయాకర్‌పై కేసులు పెట్టారని తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ కోదండరామ్ ఆరోపించారు. శుక్రవారం నాంపల్లిలోని టీజేఏసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని కోదండరామ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విమర్శిస్తే జైల్లో పెడుతున్నారని, పరుష పదజాలం అంటే కొలమానం ఏమిటని కోదండరామ్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేరన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, కేంద్రంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో తప్పేంటని కోదండరామ్ ప్రశ్నించారు.

తెలంగాణలో నియంత పాలన : కిషన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని, హక్కులపై ఉద్యమించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని భారతీయ జనతా పార్టీ శాసన సభాపక్ష నేత జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బిజేపీ రాష్ట్ర కార్యాలయంలోలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జెండాను ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు అందాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, డా.ఎస్.మల్లారెడ్డి, నల్లు ఇంద్రసేనా రెడ్డి, బద్దం బాల్ రెడ్డి, చింతా సాంబమూర్తి, శారద తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్

విజయవాడ, సూర్య బ్యూరో : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనక దుర్గమ్మను గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకస్వాములు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆయనకు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆలయ పీఆర్వో ఎస్.అచ్యుతరామయ్య రమేష్ కుమార్‌కు అమ్మవారి చిత్రపటం, లడ్డూప్రసాదం, శేషవస్త్రం బహుకరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెంట సంబంధిత అధికారులు వున్నారు.

బడ్జెట్‌తో రైల్వే జోన్‌కు సంబంధం లేదు

కేంద్ర మంత్రి సుజనా చౌదరి



విశాఖపట్నం, సూర్య బ్యూరో : ప్రత్యేక రైల్వే జోన్ మనుగడ సాధ్యపడదని ఇప్పటి వరకు ఉన్న కమిటీల నివేదికలు తేల్చి చెప్పాయని కేంద్ర మంత్రి సుజనాచౌదరి అన్నారు. విశాఖ రైల్వే జోన్‌కి ఈ బడ్జెట్ ముందైనా మోక్షం కలిగే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ఆయన సమాధామనిస్తూ బడ్జెట్‌తో జోన్‌కి సంబంధం లేదన్నారు. 99 శాతం జోన్ వస్తుందనే అశిస్తున్నామని, ఈ విషయమ్మై కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక సంస్థల శాఖల ఏర్పాటుకు స్థలం, భవనాలు ఎక్కడ లభ్యత ఉందన్నది రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని మంత్రి తెలిపారు.

యధేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన

- రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న పాలకులు
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో, రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన యధేచ్ఛగా సాగుతుందని, రాజ్యాంగం ప్రసాదించిన మానవ హక్కులను పరిరక్షించాల్సిన పాలకులే భక్షిస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజల ప్రాణాలకు పాలకుల నుంచే రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన 69వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత జానారెడ్డి, మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ, టిపిసిసి కార్య నిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క, మాజీ పిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, వి. హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఎఐసిసి కార్యదర్శి మధు యాష్కి, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎం.పి అంజన్ కుమార్ యాదవ్, సేవాదళ్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లడుతూ ప్రపంచ దళిత మేధావి అంబేద్కర్ రచించిన రాజ్యాం గాన్ని పాలకులు అవమానపరుస్తున్నారని, ఏకంగా అంబేద్కర్ పేరు మీద ఉన్న ప్రాణహిత చేవేళ్ళ ప్రాజెక్టును కూడా మార్చేశారన్నారు. అంబేద్కర్ పేరు మార్చి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అని పేరు పెట్టి వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనార్టీల వర్గాలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని ఉత్తమ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా సిరిసిల్ల జిల్లాలో నేరేళ్ళలో దళితులను, బి.సిలను తీవ్రంగా హింసించినా తాము అన్ని వేదికల్లో ఫిర్యాదులు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. గిరజన రైతులు మద్దతు ధరలు కావాలని అడిగిన పాపానికి వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేసితీవ్రంగా హింసించారన్నారు. గిరిజన రైతుల చేతులకు బేడీలు వేసి జైళ్ళలో పెట్టి అవమానపరిచారని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు దక్కాల్సిన ఏ హక్కును దక్కకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు భావ ప్రకటన స్వేచ్ఛ పూర్తిగా లేకుండా పోయిందని, నిరసన వ్యక్తం చేయడానికి ప్రయత్నిస్తే చాలు కేసులు పెట్టి జైళ్ళో వేస్తున్నాంన్నారు. ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, టి జాక్ నాయకులు ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు ప్రయత్నిస్తే అరెస్టులు చేసి దేశంలో ఎక్కడా లేని కేసులు పెట్టి రోజుల తరబడి జైళ్ళలో పెడుతున్నారని విమర్శించారు. 2019లో జరిగే ఎన్నికలలో కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖచ్చితంగా అధికారంలోకి వస్తాయని ప్రజల పక్షాన నిలబడి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఉత్తమ్ చెప్పారు.

అసెంబ్లీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ కోడెల

అమరావతి, సూర్య బ్యూరో : అసెంబ్లీలో జాతీయ జెండాను స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. దేశం ఉగ్రవాదంతో పాటు అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, కులాలు, మతాలకు అతీతంగా భారతీయులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. సవాళ్లను అధిగమించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని కోడెల శివప్రసాదరావు చెప్పారు.

కృష్ణా జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలు

కృష్ణా జిల్లాలో ఘనంగా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నంలో జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎస్పీ త్రిపాఠి, జేసీ విజయకృష్ణన్, ఎంపీ కొనకళ్ల నారాయణ, మున్సిపల్ చైర్మన్ బాబా వేడుకల్లో పాల్గొన్నారు.

త్రివర్ణ పతాక వర్ణాల దుస్తులతో చిన్నారులు

గణతంత్ర వేడుకల కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంతో పాటు నగరమంతా సర్వాంగసుందరంగా ముస్తాబైంది. ఈ సారి రిపబ్లిక్ వేడుకల్లో



16వేల మంది చిన్నారులు, విద్యార్థులు త్రివర్ణ పతాక వర్ణాల దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం దగ్గరుండి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు.

తెలంగాణ భవన్‌లో గణతంత్ర వేడుకలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ భవన్‌లో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణభవన్‌లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం మహమూద్ అలీతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన ఉత్తమ్

గాంధీభవన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీనేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణలో మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతోందన్నారు. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై కాంగ్రెస్ కార్యకర్తలు పోరాటం చేయాలని పిలువునిచ్చారు.

కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

- వచ్చే ఎన్నికలల్లో అధికారం మాదే
- పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందించడం టీడీపీకే సాధ్యం
- ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన గణతంత్ర వేడుకలల్లో : టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాలను పరిశీలించి, దేశ పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగాన్ని రచించారని, ఇది అమల్లోకి వచ్చి 68ఏళ్లు గడిచినా..నేటికి నిరుపేదల బతుకులో మార్పులేదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఘణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన అనంతరం రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్య పాలనలో రాజ్యాంగానికి విరుద్ధంగా కొన్ని వర్గాల చేతిలో రాజకీయ గుత్తాధిపత్యం ఉన్నందవల్ల పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందించేలనే తపనతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసి, రాజకీయాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకవచ్చారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకోసం చంద్రబాబు సూచనలతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కేసీఆర్ పాలన సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా లేదని, రాష్ట్ర అప్పులు రోజు రోజుకు పెరుగుతున్నాయని చెప్పారు. ప్రజా సమస్యలపై ఉద్యమించేవారిపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ తీరుపై ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తూ రాబోయే ఎన్నికలల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి, టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, పేదలకు రాష్ట్ర క్యాబినెట్‌లో భాగస్వామ్యం కల్పించి రాజ్యాంగ ఫలాలను అందిస్తామని రమణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ.పెద్దిరెడ్డి, అధికార ప్రతినిధి అరవింద్‌కుమార్, నేతలు రమావత్ లక్ష్మణ్ నాయక్, నన్నూరి నర్సిరెడ్డి, బుచ్చిలింగం, కొత్తకోట దయాకర్ రెడ్డి, కొమ్మినేని సాయి వికాస్, రాజునాయక్, బిఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి, పార్టీల కంటే దేశమే ముఖ్యం

- సావిత్రి, ఎస్వీఆర్‌కు పద్మ పురష్కారాలు ఇవ్వాలి
- నేటి నుంచి చలోరే.. చలోరె.. చల్ : పవన్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వ్యక్తి, పార్టీల కంటే దేశం, సమాజం ఎంతో ముఖ్యమని జనసేన అధినేత, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య సముపార్జన కోసం మహానుభావులెందరో త్యాగాలు చేశారని కొనియాడారు. అలాంటి త్యాగధనుల స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని పవన్ ఈ సందర్భంగా అన్నారు. విడిపోవాలనుకు నేందుకు మనుషులకు ఎన్నో కారణాలు ఉంటాయని, జాతి సమైక్యంగా ఉండాలన్న స్ఫూర్తి గణతంత్ర దినోత్సవం గుర్తు చేస్తుందని పవన్ అన్నారు. సావిత్రి, ఎస్వీఆర్‌కు పద్మ పురస్కారాలు ఇవ్వాలి అని అన్నారు. పద్మ అవార్డులకు ఎంపికైన వారికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. పద్మ విభూషణ్‌కు ఎంపికైన ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా, పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన తెలుగుతేజం, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీకాంత్ కిదాంబికి శుభాభినందనలు తెలిపారు. మరింతమంది తెలుగు వారికి అవార్డులు వచ్చి ఉంటే బాగుండేదని పవన్ అభిప్రాయపడ్డారు. సినీరంగంలో అలనాటి సహజనటి సావిత్రి, ఎస్వీ రంగారావుకు పద్మ అవార్డులను ప్రకటించాలని కోరారు. ఇందుకోసం కేంద్రం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు చొరవతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి చలోరే.. చలోరె.. చల్ : ఈ నెల 27 నుంచి 29 వరకు అనంతపురం జిల్లాలో పవన్ పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. చలోరె..




చలోరె.. చల్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలో కరవుపై అధ్యయనం, అవగాహన కోసం వివిధ ప్రాంతాల్లో పవన్ పర్యటించనున్నట్టు ఆ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం ఉదయం అనంత పురం చేరుకోనున్న పవన్ అనంతపురంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం జనసేన ప్రజా వేదికలో సీమ కరవుకు పరిష్కార మార్గాలు అనే అంశంపై కేటీఆర్ ఫంక్షన్ హాలులో రైతులు, వ్యవసాయ, నీటిపారుదల రంగాల నిపుణులతో నిర్వహించే చర్చాగోష్ఠిలో పాల్గొంటారు. దీనికి కేవలం ఆహ్వానితులను మాత్రమే అనుమతిస్తారు. అనంతరం స్థానిక పార్టీ ముఖ్యులు, కార్యకర్తలతో పవన్ మాట్లాడతారు.

ఈ నెల 28న ఉదయం కదిరి చేరుకొని నరసింహస్వామిని దర్శించుకుంటారు. కరవు పరిస్థితులపై అక్కడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అక్కడినుంచి పుట్టపర్తికి పయనమవుతారు. సాయంత్రం పుట్టపర్తి చేరుకొని సత్యసాయి మందిరం, మంచినీటి పథకం, ఆస్పత్రిని సందర్శిస్తారు. రాత్రి అక్కడే బసచేసి 29న ఉదయం పుట్టపర్తి నుంచి ధర్మవరం పయనమవుతారు. అక్కడి చేనేత కార్మికులతో సమావేశమవుతారు. అనంతరం హిందూపురం వెళ్లి అక్కడి జనసేన కార్యకర్తల సమావేశంలో మాట్లాడతారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జనసేన కార్యకర్తలు హాజరు కానున్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్

హైదరాబాద్ జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణలో ఛలో రే ఛల్ పేరుతో పవన్ పర్యటించిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం జిల్లాల జనసేన కార్యకర్తలతో సమావేశమయ్యారు. బుధవారం ఖమ్మంలోని ఎంబీ గార్డెన్స్‌లో జరిగిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. జై తెలంగాణ తనకు పునర్‌జన్మనిచ్చిన తెలంగాణ నేలతల్లికి ప్రణామాలు కొండగట్టు ఆంజేయుడి దగ్గర నుంచి భద్రాచలం రామభదడు వరకు తీసుకువచ్చిన ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల కార్యకర్తలందరికీ నమస్కారాలంటూ పవన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

ప్రగతిభవన్‌లో జెండా పండుగ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రగతిభవన్‌లో జెండా పండుగను ఘనంగానిర్వహించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, మిషన్ భగీరథ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో గణతంత్ర వేడుకలు: భారత 69వ గణతంత్ర వేడుకలను తెరాస ఘనంగా నిర్వహించింది. తెలంగాణ భవన్‌లో హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ వేడుకలకు హజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాల్లో దేశంలోని 29 రాష్ట్రాల కన్నా ముందంజలో ఉందని హోం మంత్రి నాయిని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా తాగునీరు, నూతన ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలకు సాగు నీరు త్వరలోనే అందిస్తామన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ఆప్ ఎమ్మెల్యేల తరహాలో వేటు వేయాలని కాంగ్రెస్ నేత రేవంత్ కోరడం విడ్డూరమన్నారు. టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్ రాజీనామా ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. రేవంత్ రాజీనామా చేసిన తర్వాతే టీఆర్ఎస్ ఎమ్మెల్యేల విషయం మట్లాడాలని సూచించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచిందని మహమూద్ అలీ చెప్పారు.

టీడీపీ, టీఆర్ఎస్‌పట్ల పవన్ వైఖరి ఏమిటి?

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

తిరుపతి, మేజర్‌న్యూస్: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి అవకాశవాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు విమర్శించారు. ఆయనిక్కడ శుక్రవారం మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడంలో చంద్రబాబు విఫలయ్యారన్నారు. ప్రజల దృష్టి మరల్చడానికే సుప్రీం కోర్టు వెళ్తానంటున్నారన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు స్థిరత్వం లేదన్నారు. టీడీపీ, టీఆర్ఎస్‌ల పట్ల పవన్ వైఖరి ఏంటో వెల్లడించాలన్నారు.





69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ దృశ్య మాలిక

సగుటూరులో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న జగన్

వైసీపీ కేంద్ర, రాష్ట్ర కార్యాలయాలలోనూ రిపబ్లిక్‌డే వేడుకలు

నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైసీపీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా ఓజిలి మండలం సగుటూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ రచనకు కృషి చేసిన మహనీయులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు విశ్వవ్యాప్తంగా ఉన్న భారతీయులకు వైఎస్ జగన్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని, చట్టబద్ధ పాలనను నిలబెట్టడంతోపాటు పౌరహక్కులను పరిరక్షిండంలో సామాజిక న్యాయాన్ని అందించడంలో రాజ్యాంగం మహోన్నత పాత్ర పోషించిందని, ఒక రక్షణ కవచంగా నిలిచిందని వైఎస్ జగన్ పేర్కొన్నారు,

వైసీపీ కేంద్ర కార్యాలయంలో..: వైసీపీ కేంద్రకార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ సీనియర్ నేతలు విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ, వివేకానంద రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యాలయంలో...: విజయవాడలోని వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో



పెద్దిరెడ్డి రామచందర్రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పెద్దిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరాలని ఆయన అకాక్షించారు. ప్రజలకు సంక్షేమాన్ని చేరువ చేసేందుకే వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర చేపట్టారని అన్నారు. నిజమైన ప్రజాసంక్షేమరాజ్యం వైఎస్ జగన్ ద్వారానే సాధ్యం అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నేతలు కె.పార్థసారథి, ఎమ్మెల్యేలు మేకా ప్రతాప్ అప్పారావు, రక్షణనిధి, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్‌లు హాజరయ్యారు.

ప్రజాసంకల్పయాత్ర 72వ రోజు షెడ్యూల్ ఇలా

నెల్లూరు, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 72వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం సంగటూరు నుంచి ఆయన శనివారం పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి చిల్లమాను చెన్నైక్రాస్, గుర్రంకొండ, అర్మేనుపాడు వరకూ సాగుతుంది. అక్కడ వైఎస్ జగన్ భోజన విరామం తీసుకుంటారు. అనంతరం ప్రజాసంకల్పయాత్ర గూడూరు మండలం కాండ్ర నుంచి పునఃప్రారంభం అవుతుంది. వెంకటేశుపల్లి, తిమ్మ సముద్రం క్రాస్ వరకూ ఆయన యాత్రను కొనసాగిస్తారు.

శ్రీకాంత్‌కు వైఎస్ జగన్ అభినందనలు

బ్యాడ్మింటన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్‌కు ప్రతిపక్ష నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 24 ఏళ్ల బ్యాడ్మింటన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్ పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయిన విషయం తెలిసిందే. ఇది తెలుగు ప్రజలందరికీ గర్వకారణం అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తన ట్విటర్‌లో పేర్కొన్నారు.

28న బిసి టీచర్ల రాష్ట్ర స్థాయి సమావేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బిసి ఉపాధ్యాయ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని, అందుకోసం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్‌తో 28న టీచర్ల రాష్ట్రస్థాయి సమావే శాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు వెల్లడించించారు. ఈ మేరకు శుక్రవారం బీసీ భవన్‌లో బీసీ సంక్షే మ సంఘం జాతీయ అధ్యక్షుడు ర్యాగ కృష్ణయ్య బీసీ నేత ఎర్ర సత్యనారా యణ, తెలంగాణ టీచర్స్ సంఘం అధ్యక్షుడు కే.కృష్ణుడుతో కలిసి మాట్లా డారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11గంటలకు సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వల్ల ఉన్నత స్థాయి ఉద్యోగులలో బిసిల ప్రాతినిధ్యం జాతీయ స్థాయిలో బిసి ఉద్యోగుల ప్రాతినిధ్యం 9శాతం పెరగడం లేదన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి రాజ్యాంగపరమైన, చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు లేవన్నారు. రాజ్యాంగబద్ధమైన మండల కమిషన్ల ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని 1980లో సిఫార్సు చేసిందని చెప్పారు.



69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకల్లో సూర్య చైర్మన్ నూకారపు సూర్య ప్రకాశ్ రావు, సూర్య సిబ్బంది

కాంగ్రెస్‌లో 'నాగం' చేరికకు చెక్ చెప్పే ప్రయత్నం !

- జిల్లా సీనియర్ నేత తీరుపై ఎంపీ నంది ఎల్లయ్య అసంతృప్తి
- తన నియోజకవర్గంలో సదరు నేత జోక్యంపై నిరసన
- రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కుంతియాకు ఫిర్యాదు
- నాగం చేరికను వ్యతిరేకిస్తున్న ఓ ఎమ్మెల్సీ, పార్టీ ఇన్‌చార్జి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య తగదాలు తారస్థాయికి చేరుకున్నాయి. గత ఎన్నికల ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకున్నారో లేదో తెలియదు కానీ, పాలమూరు జిల్లాలోని కాంగ్రెస్ అగ్రనాయకులు మాత్రం అంతర్గత విభేదాలను వీడినట్లు కనిపించడం లేదు. బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై అధిష్టానం దగ్గరే తాడోపేడో తేల్చుకోవాలని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ నేతలు నిర్ణయించుకున్నారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి కుంతియాను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. కుంతియాతో నాగర్‌కర్నూల్ ఎంపీ నంది ఎల్లయ్య నేతృత్వంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బీరం హర్షవర్ధన్‌రెడ్డి అయ్యారు. వారితోపాటే మాజీ మంత్రి డీకే అరుణ అధిష్టాన పెద్దలను కలిసి జిల్లా రాజకీయ పరిస్థితులను వివరించారు. నాగం జనార్దన్‌రెడ్డిని పార్టీలోకి తీసుకువచ్చేందుకు జిల్లాకు చెందిన ఓ సీనియర్ నేత నేరుగా అధినేత రాహుల్‌గాంధీతో చక్రం తిప్పుతున్నారని, సదరు నేత తన నియోజకవర్గంలో ఎందుకు కల్పించుకుంటున్నారన్నది అర్థం కావడం లేదని ఎంపీ నంది ఎల్లయ్య విస్మయం వ్యక్తంచేశారు. నాగం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అయోమయం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రెండు నెలలుగా ఆయన కాంగ్రెస్‌లో చేరుతున్నానని ప్రచా రం చేసుకోవడం వల్ల ఇటు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో, అటు కొల్లాపూర్ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు అయోమయానికి లోనవుతున్నారని కుంతియా చెప్పారు. మరోవైపు నాగం జనార్దన్‌రెడ్డి తనకు కాంగ్రెస్ పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని సన్నిహితులతో చెప్పుకుంటుండడంతో తాను ఇదే విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి అడిగానని అయితే ఆయన తనకేమీ తెలియదని చెప్పడంతో కుంతియా దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశామని ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి తెలిపారు. 20ఏళ్లుగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పరాభవాలను లెక్కచేయకుండా పార్టీ కార్యకర్తల అభిమానంతో రాజకీయాల్లో కొనసాగుతున్నానని, ఇప్పుడు నాగం జనార్దన్‌రెడ్డి వస్తే కాంగ్రెస్ పార్టీని ఆయన చేతుల్లో ఎలా పెడతామని ఆయన ప్రశ్నించారు. ఎవరు అంగీకరించినా కార్యకర్తలు మాత్రం నాగంని అంగీకరించరని, ఆయన కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు, చేయించిన దాడులను ఇప్పటికీ మర్చిపోలేదని గుర్తు చేశారు. నాగం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి నాగర్‌కర్నూల్ కాకపోతే కొల్లాపూర్‌లో పోటీ చేస్తారన్న ప్రచారం వెనక కుట్ర దాగి ఉందని కొల్లాపూర్ కాంగ్రె స్



నియోజకవర్గ ఇంచార్జి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. నాగం ప్రధాన అనుచరుడైన జగదీశ్వర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరాక తనకే టికెట్ వస్తుందని ప్రచారం చేసుకుంటుండడంతో ఇదివరకే ఈ అంశాన్ని డీకే అరుణ దృష్టికి తీసువెళితే, ఆమె సైతం ఖండించారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఓటమిపాలైన లెక్క చేయకుండా కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలతో మమేకమై పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నానని అన్నారు. మరోవైపు నాగం జనార్దన్‌రెడ్డి పార్టీలోకి రాకుండా డీకే అరుణ గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.


శ్రీనివాస్ హత్యపై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

- ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై హత్యాకాండలు, దాడులకు తగిన బదులు చెబుతామని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. నల్లగొండ మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యను ఆయన ఖండించారు.నల్లగొండలో దారుణహత్యకు గురైన జిల్లా మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త, కాంగ్రెస్ నేత బొడ్డుపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని శుక్రవారం ఆపార్టీ నేతలు పరామర్శించారు. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, షబ్బీర్ అలీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బూడిద బిక్షమయ్యలు శ్రీనివాస్ భార్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మిని ఓదార్చారు. హత్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఉత్తమ్ మాట్లాడుతూ శ్రీనివాస్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీనివాస్‌ది రాజకీయ కక్షలతో కూడిన హత్యగానే భావిస్తున్నట్లు చెప్పారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ గతంలోనే శ్రీనివాస్ పోలీసు ఉన్నతాధికారులను కోరినట్టుగా ఉత్తమ్ వెల్లడించారు. ఈ హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య దిగ్భ్రాంతికరమని మండలిలో కాంగ్రెస్ ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిపై దాడులు జరగడం అలవాటుగా మారిందన్నారు. వీటిపై ఫిర్యాదు చేసినా టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దోషులపై కఠిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శ్రీనివాస్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే : వీహెచ్

శ్రీనివాస్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్ అన్నారు. శ్రీనివాస్ హత్యకు సూత్రధారి నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం అని ఆయన ఆరోపించారు. మాఫియా డాన్ నయీమ్‌కు వీరేశంకు దగ్గర సంబంధాలున్నాయన్నారు. ఎమ్మెల్యే మనుషలే ఈ హత్యను చేసినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది చంపడం కాదని, బీసీల ఆడపడుచు బొట్టు



తీసేశాడని వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈ హత్య వెనుక నల్లగొండ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జి హస్తం కూడా ఉందన్నారు. ఇది ముమ్మాటికి టీఆర్ఎస్ చేయించిన హత్యేనని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ పతనం నల్లగొండ నుంచే ప్రారంభం అవుతుందని హెచ్చరించారు. ప్రాణభయం ఉందని శ్రీనివాస్ దంపతులు గతంలోనే సీఎం కేసీఆర్‌కు మొరపెట్టుకున్నారని గుర్తు చేశారు. హత్య జరిగి 48 గంటలు గడుస్తున్నా పోలీసులు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. నేర చరిత్ర ఉన్న అధికార పార్టీ నేతలను కేసీఆర్ వెనకేసుకొస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకే: జానారెడ్డి

బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని దెబ్బ కొట్టేందుకే రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారని సీఎల్పీనేత జానా రెడ్డి అన్నారు. పోలీసులు శ్రీనివాస్ ఫోన్ కాల్ డేటాను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం హింసను ప్రేరేపిస్తుందని మండిపడ్డారు. ఈ హత్య కేసును సీబీసీఐడీకి అప్పగిస్తే నిజానిజాలు బయటికొస్తాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

దగ్గరుండి ప్లాన్ చేసింది డీఎస్పీనే: కోమటిరెడ్డి

తన ప్రధాన అనుచరుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య వెనుక అధికార పార్టీ నేతల ప్రమేయం ఉందని సీఎల్పీ ఉపనేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. డీఎస్పీని ఇక్కడకు తీసుకు వచ్చి అరాచకం సృష్టిస్తున్నారన్నారు. ఈ హత్యకు దగ్గరుండి ప్లాన్ చేసింది డీఎస్పీనేని ఆరోపించారు. తన కొడుకు చనిపోయినప్పుడు సగం చనిపోయానని, ఇప్పుడు నా ప్రాణానికి ప్రాణం తన తమ్ముడిలాంటి వాన్ని చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. హంతకులు ఊటకూరు గ్రామంలో ఉన్నారని సమాచారం ఉందన్న ఆయన, హత్యలే చేయాలనుకుంటే మీరెవ్వరు మిగలరంటూ హెచ్చరించారు. అయితే అది మా పద్ధతి అదికాదని, దోషులను శిక్షిస్తే శ్రీనివాస్ కుటుంబానికి శాంతి కలుగుతుందన్నారు. శ్రీనివాస్ కుటుంబం కోసం నా ప్రాణాలు ఇస్తానని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే క్రిమినల్ చర్యలకు పాల్పడుతున్నవారిపై చర్యలుతీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

శ్రీనివాస్ హత్య కేసులో ప్రధాన నిందితుల లొంగుబాటు

నల్గొండ: నల్గొండ మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త హత్యకేసులో మరో ముందడుగు పడింది. బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య కేసులో ప్రధాన నిందితులుగా భావిస్తున్న రాంబాబు, మల్లేశ్, శరత్ నల్గొండ ఎస్పీ ముందు లొంగిపోయారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు పోలీసులు అదుపులో ఉన్నారు. నల్గొండ మున్సిపల్ ఛైరపర్సన్ లక్ష్మి భర్త శ్రీనివాస్ బుధవారం రాత్రి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రాజకీయంగా దెబ్బతీసేందుకే శ్రీనివాస్‌ను హతమార్చారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఆ పార్టీ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, వీహెచ్, షబ్బీర్ అలీ తదితరులు ఛైర్‌పర్సన్ లక్ష్మి కుటుంబాన్ని ఇవాళ పరామర్శించారు.

రాజకీయాలల్లో బూతుల సంస్కృతిని ప్రవేశపెట్టింది కేసీఆరే : టీడీపీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాజకీయాలలో బూతుల సంస్కృతిని ప్రవేశపెట్టింది కేసీఆరే అని టీటీడీపీ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలల్లో తిట్టడం, కించపరచడం వంటి పోస్టింగులపై కేసులు పెడతామని బెదిరించే కేసీఆర్..బూతులు తిట్టడం, వ్యక్తిగత దూషణకు పాల్పడడం, కించపరచడం వంటి వాటిని రాజకీయాలకు పరిచయం చేసింది మీరే అన్న విషయం మరచిపోయారా? అని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా మీడియాలో ఎలాంటి కథనాలు రాకుండా చూసుకుంటున్న ప్రస్తుత తరుణంలో సోషల్ మీడియాలలో కేసీఆర్ పాలనపై కథనాలు వస్తున్నాయని చెప్పారు.

యాసంగిలో చివరి ఆయకట్టు రైతుకు సాగునీరు

- కాలువల వెంట క్షేత్ర స్థాయిలో సి.ఇ.ల పర్యవేక్షణ
- ఎస్.ఆర్.ఎస్.పి, ఎన్.ఎస్.పి., నిజాం సాగర్‌లపై మంత్రి హరీష్ రావు సమీక్ష



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఎస్.ఆర్.ఎస్.పి,ఎన్.ఎస్.పి, నిజాంసాగర్‌లలో చివరి ఆయకట్టు రైతులకు కూడా నీరందేలా చూడాలని మంత్రి హరీష్ రావు కోరారు.శ్రీరాంసాగర్,నాగార్జునసాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టుకు రబీ పంటలకు సాగునీటి సరఫరాను క్రమబద్ధం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నాడు జలసౌధలో ఈమూడు ప్రాజెక్టుల ఆయకట్టుకు జరుగుతున్న సాగునీటి సరఫరాపై మంత్రి సమీక్షించారు.కాలువల వెంట సి.ఈ.,ఎస్.ఈ,ఈ.,లు ఇతర సిబ్బంది నిరంతరం తిరగాలని,సాగునీటి సరఫరా తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి,పర్యవేక్షించాలని కోరారు.జిల్లాకలెక్టర్ల సహకారం తీసుకోవాలని కోరారు.రెవెన్యూ సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు.సంబంధిత జిల్లా మంత్రులు,ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన అన్నారు.నీరు అత్యంత విలువైనదని, చుక్క నీరు కూడా వృాఎధా పోకుండా ,అత్యంత పొదువుగా వాడాలని ఆయన కోరారు.సాగునీటి క్రమబద్ధీకరణ వ్యవహారంలో ఎలాంటి లోటుపాట్లు జరిగినా ఈ.ఈ.లదే బాధ్యత అని, వారిపై చర్యలకు ప్రభుత్వం వెనుకాడబోదన్నారు.నీటిని వదిలినప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాత్రి, పగలూ పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ మూడు ప్రాజెక్టుల పరిధిలో రబీ ఆయకట్టును కాపాడవలసిఉందన్నారు. ప్రధాన కాలువలకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగునీటిని సరఫరా చేస్తున్నందున దిగువనున్న రైతులకు నీరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని హరీష్ రావు కోరారు.శ్రీరామ్ సాగర్ లోయర్ మానేరు డ్యామ్ ఎగువ, లోయర్ మానేరు డ్యామ్ దిగువ ప్రాంతాల్లోఉన్న డిస్ట్రిబ్యూటరీలు,ఎన్.ఎస్.పి. ఎడమ కాలువకింద ఉన్న డీస్ట్రిబ్యూటరీలు,నిజాంసాగర్ కింద కాలువల పరిధిలోనూ ఆయకట్టు కు సాగునీటి సరఫరాపై క్షేత్ర స్థాయి పరిస్థితిని మంత్రి సమీక్షించారు.ఎస్.ఆర్.ఎస్.పి. ఎల్ఎండి ఎగువ ప్రాంతాల్లో 4,07,417 ఎకరాలు, ఎల్.ఏం.డి దిగువ భాగాన 1,52,588 ఎకరాలు, ఎన్.ఎస్.పి కింద 5,25,629 ఎకరాలు, నిజాంసాగర్ కింద 1,51,666 ఎకరాలకు ఈ యాసంగిలో తప్పనిసరిగా సాగునీరందించాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశం లో ఈ.ఎన్.సి. మురళీధరరావు, సి.ఈ.లు శంకర్, సునీల్, మధుసూధనరావు ,ఎస్.ఈ ,ఈ.ఈ.లు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం రాష్ట్ర కమిటి క్యాలెండర్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, బిసి వెల్ఫేర్, అటవీశాఖ మంత్రి జోగు రామన్న లు శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బంగారు నర్సింహ్మా సగర, ఉప్పరి శేఖర్ సాగర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈసంధర్భంగా మంత్రులు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందని సగర (ఉప్పర) లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. సగరులకు ఇటీవల విడుదల చేసిన జీఓ 29 ఆధారంగా ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో ఇఎండీ లు లేకుండా రిజర్వేషన్ పనులను రూ. 50 లక్షల నుండి రూ. కోటి వరకు పెంచనున్నట్లు మంత్రులు స్పష్టం చేశారు. బడ్జెట్లో బిసిలకు పెద్దపీట వేయనున్నట్లు మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బిసి నాయకులు బండ ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం ఉపాధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, చీర్ల రామచంద్రయ్య సగర, గ్రేటర్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డపార సత్యనారాయణ సగర, రాష్ట్ర యువజన నాయకులు సాయి గణేష్ సగర, సందుపట్ల రాము సగర, సగర నాయకులు నగేష్ సగర, శ్రీనివాస్ సగర తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"ఈ సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన 69వ గణతంత్ర దినోత్సవాలు ఒక విశిష్టతను సంతరించుకున్నాయి. ఆగ్నేయాసియా దేశాల సంస్థ (ఆసియాన్)లోని 10 సభ్య దేశాల అధినేతలు ఈ రిపబ్లిక్ వేడుకలకు హాజరయ్యారు. ఆగ్నేయాసియా ప్రాంతంతో సంబంధాలకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యానికి, భారత్ పట్ల ఏషియన్ రాజకీయ అధినేతలు ప్రదర్శిస్తున్న సుహృద్భావానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తున్నాయి. అయితే, అంత మాత్రాన ఆగ్నేయాసియా వ్యూహాత్మక వాతావరణంలో కానవస్తున్న మార్పులు వేగానికి, భారత్ స్పందన సత్తాకు మధ్య పెరిగిపోతున్న అంతరాన్ని ఎవరూ అలక్ష్యం చేయరాదు. ఈ ప్రాంతంలో భారత్ పాత్ర వృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ పూనుకోకపోతే ఆయన ఎంతో ఉత్సాహంతో ప్రవచిస్తున్న 'ప్రాక్ కార్యాచరణ' విధానం సార్థకం కాజాలదు. స్వతంత్ర భారత్ ప్రస్తుతం ఆసియాలో పోషిస్తున్న పాత్ర ఇంకా తక్కువేనని ఇది ధ్రువీకరిస్తుంది. 1947లో ప్రప్రథమ ఆసియ ప్రాంతీయ మహాసభ నుంచి ఆసియాన్ దేశాల అధినేతలతో ఏటా నిర్వహిస్తున్న శిఖరాగ్ర సదస్సుల వరకు భారత్ ప్రదర్శన ప్రధాని ఇచ్చిన హామీకి తగినట్లుగా లేనే లేదు. ఇంకా చెప్పాలంటే బాగా తక్కువ స్థాయిలో ఉన్నది."

ఈ ఏటి రిపబ్లిక్ దినోత్సవ విశిష్టత

ఈ సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన 69వ గణతంత్ర దినోత్సవాలు ఒక విశిష్టతను సంతరించుకున్నాయి. ఆగ్నేయాసియా దేశాల సంస్థ (ఆసియాన్)లోని 10 సభ్య దేశాల అధినేతలు ఈ రిపబ్లిక్ వేడుకలకు హాజరయ్యారు. ఆగ్నేయాసియా ప్రాంతంతో సంబంధాలకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యానికి, భారత్ పట్ల ఏషియన్ రాజకీయ అధినేతలు ప్రదర్శిస్తున్న సుహృద్భావానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తున్నాయి. అయితే, అంత మాత్రాన ఆగ్నేయాసియా వ్యూహాత్మక వాతావరణంలో కానవస్తున్న మార్పులు వేగానికి, భారత్ స్పందన సత్తాకు మధ్య పెరిగిపోతున్న అంతరాన్ని ఎవరూ అలక్ష్యం చేయరాదు. ఈ ప్రాంతంలో భారత్ పాత్ర వృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ పూనుకోకపోతే ఆయన ఎంతో ఉత్సాహంతో ప్రవచిస్తున్న 'ప్రాక్ కార్యాచరణ' విధానం సార్థకం కాజాలదు. స్వతంత్ర భారత్ ప్రస్తుతం ఆసియాలో పోషిస్తున్న పాత్ర ఇంకా తక్కువేనని ఇది ధ్రువీకరిస్తుంది. 1947లో ప్రప్రథమ ఆసియ ప్రాంతీయ మహాసభ నుంచి ఆసియాన్ దేశాల అధినేతలతో ఏటా నిర్వహిస్తున్న శిఖరాగ్ర సదస్సుల వరకు భారత్ ప్రదర్శన ప్రధాని ఇచ్చిన హామీకి తగినట్లుగా లేనే లేదు. ఇంకా చెప్పాలంటే బాగా తక్కువ స్థాయిలో ఉన్నది. ఆసియా సారథ్యం కోసం భారత్ చేసిన క్లెయిములకు 1950 దశకంలో తగిన మద్దతు లభించలేదు. ఇక 1960 దశకంలో భారత్ ఆ ప్రాంతంపై ఉపేక్ష వహించింది.

భారత్ 1990 దశకం ప్రథమార్థంలో తన 'తూర్పు వైపు దృష్టి సారించాలన్న విధానం'తో ఆసియాపై తిరిగి దృష్టి కేంద్రీకరించినప్పుడు ఆ ప్రాంతం దానిని సాదరంగా స్వాగతించింది. ఆ దరిమిలా గణనీయమైన పురోగతి కానవచ్చినప్పటికీ ఆర్థిక, రాజకీయ పరంగా భారత్ డోలాయమాన స్థితిని చూసి ఆసియాన్ ఆశ్చర్యం వ్యక్తం చేసింది. 2014లో నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం, 'తూర్పు వైపు దృష్టి సారించాలన్న విధానం' బదులు 'ప్రాక్ కార్యాచరణ విధానం' అనుసరించాలన్న ఆయన నిర్ణయం ఈ ప్రాంతంలో భారత్ మరింత అర్థవంతమైన పాత్ర పోషించబోతుందనే ఆశలను రేపాయి. చైనా ఉత్థానం, దక్షిణ చైనా సముద్రంలో గల ప్రాంతీయ వివాదాలకు సంబంధించి ఆ దేశం దూకుడుగా వ్యవహరిస్తుండడం ఈ ప్రాంతంలో మరింత సమతౌల్యతకు గల ఆవశ్యకతను సుస్పష్టం చేసింది. మరొక వైపు అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో ఆసియా పట్ల అమెరికా అనుసరించే విధానం అనిశ్చితంగా మారింది. ఒబామా తరువాత అధ్యక్ష పదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక ప్రపంచీకరణపై అమెరికా అనుసరిస్తున్న నాయకత్వానికి స్వస్తి పలికారు. దీనితో ఆర్థిక, భద్రత పరమైన భాగస్వామ్యం, ముఖ్యంగా భారత్‌తో సాగర ప్రాంతంలో భాగస్వామ్యం ఆసియాన్‌కు మరింత ముఖ్యమైనది అయింది.

ఇక భారత్‌కు చైనాతో పోటీ పడడమనే ప్రశ్నే కాదు. చైనాకు భౌగోళికంగా గల అవకాశాలను పరిగణనలోకి తీసుకుంటే అది నిజంగా సాధ్యం కూడా కాదు. అయితే, అసలైన సవాల్ ఏమిటంటే భారత్ సొంత లక్ష్యాలను చేరుకోవడం. వాణిజ్యానికి సంబంధించి 2020 నాటికి 200 బిలియన్ డాలర్ల మేరకు వాణిజ్యాన్ని వృద్ధి చేయాలని ఐదు సంవత్సరాల క్రితం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు కనుచూపు మేరలో కూడా లేవు. మయన్మార్ మీదుగా థాయిలాండ్‌కు త్రైపక్ష రహదారి నిర్మాణం వంటి ఆసియాన్‌తో అనుసంధాన ప్రాజెక్టుల అమలు విపరీతంగా ఆలస్యం అవుతున్నాయి. అవి పూర్తయ్యేసరికి చాలా ఏళ్లు పట్టవచ్చు. ఈ ప్రాంతంలో విస్తృతమైన, మరింత దృఢమైన సాగర ప్రాంత, రక్షణ భాగస్వామ్యాల కోసం వస్తున్న డిమాండ్‌ను తీర్చేందుకు భారత్ తంటాలు పడుతోంది. ఆ మూడు అంశాలు ఆసియాన్ దేశాల అధినేతలతో ప్రధాని మోడీ చర్చల అజెండాలో అగ్ర స్థానంలో ఉన్నాయి. ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో భారత్ ప్రకటిత లక్ష్యాలు సాధించడం ప్రధాని తీసుకునే నిర్ణయాత్మక చొరవపై ఆధారపడి ఉంటుంది.

గతంలో ఎన్నడూ లేని విధంగా 10 ఆసియాన్ దేశాలకు చెందిన అధినేతలు ఆసీనులైన వేళ, రాజ్‌పథ్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పతాక వందనం చేశారు. ఈ వేడుకలకు హాజరైన పది ఆసియాన్ దేశాల అధినేతలకు మోడీ ఘన స్వాగతం పలికారు. రాజ్‌పథ్‌లో ఆర్మీ పరేడ్‌తో పాటు సైనిక బలగాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. రాజ్‌పథ్‌లో నిర్వహించిన సైనిక పరేడ్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇండియా సార్వభౌమత్వాన్ని ప్రదర్శిస్తూ, వివిధ రకాల అత్యాధునిక క్షిపణులు, సైనికుల విన్యాసాలతో సాగిన పరేడ్‌ను ప్రజలతో పాటు పది దేశాల అధినేతలు కన్నార్పకుండా తిలకించారు. దాదాపు 100 అడుగుల పొడవైన వేదికను అతిథుల కోసం ఏర్పాటు చేయగా, వారి భద్రత నిమిత్తం 60 వేల మంది సిబ్బందిని కేంద్రం ఏర్పాటు చేసింది. ఢిల్లీ పోలీసులతో పాటు బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఆర్ఎఎఫ్ సహా వివిధ విభాగాలు భాగస్వామ్యమయ్యాయి. చుట్టుపక్కల భవనాలపై స్నిపర్స్‌ను ఏర్పాటు చేశారు. ఎయిర్ ఫోర్స్ సి-130 జె సూపర్ హెర్క్యులెస్, సి-17 గ్లోబ్ మాస్టర్, సుఖోయ్ - 30 ఎంకెఐ ఎస్, లైట్ కాంబాట్ తేజస్ విమానాలు గాలిలో చేసిన విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. సైన్యానికి చెందిన టి-90 ట్యాంకులు, బ్రహ్మోస్ మిసైల్స్, ఆకాశ్ వెపన్ సిస్టమ్‌లతో పాటు 113 మంది మహిళలతో కూడిన 'సీమా భవానీ' పరేడ్‌లో కదులుతున్న వేళ ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. బైకులపై జవాన్లు చేసిన విన్యాసాలు కూడా ఆకర్షించాయి. ఆసియాన్ అధినేతలు కూడా వారి విన్యాసాలకు ముగ్ధులయ్యారు.

ఇది ఇలా ఉండగా, గణతంత్ర దినోత్సవ వేడుకలను హింసాత్మకంగా మార్చేందుకు విదేశీ ఉగ్ర సంస్థలు పన్నిన దుష్ట పన్నాగాన్ని భద్రతా సిబ్బంది భగ్నం చేశారు. కాశ్మీర్‌లో ఆత్మాహుతి దాడికి పాల్పడేందుకు సిద్ధంగా ఉన్న ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఒక భారతీయ యువతిని పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అతిథులు హాజరైన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

బీజేపీ బలం పెంచేందుకు అమిత్ షా ప్లాన్!

- దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీపై ఆకర్షణ
- ఇటీవలి ఎన్నికల్లోనూ అధికారం బీజేపీదే
- ఇప్పటికీ కొరకరాని కొయ్యగా ఏడు రాష్ట్రాలు
- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా కీలకం
- తెలుగు రాష్ట్రాల్లోనూ పాగాకు అమిత్ యత్నాలు



సూర్య సెంట్రల్ డెస్క్

నరేంద్ర మోడీ పట్ల దేశ వ్యాప్తంగా ప్రజల్లో ఏర్పడిన ఆకర్షణను ఆసరాగా తీసుకొని అన్ని రాష్ట్రాలల్లో బలమైన పార్టీగా ఎదగాలని, ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడ అధికారం తమదే అన్న విధంగా ఉండాలని వేసిన ఎత్తుగడలు పారడం లేదు. బి జె పి లో పది కోట్ల మందిని పైగా సభ్యులను చేర్పించి ప్రపంచ రికార్డు కొట్టి వేశామని సంబరం చేసుకొంటున్న ఆ పార్టీ అధ్యక్షుడు అమిత్ షా కు పార్టీ బలహీనంగా ఉన్న ఏడు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడం కొరకరాని కొయ్యగా మారింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయా రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ని అధికార పక్షంగా మార్చాలని ఆయా రాష్ట్రాలలోని పార్టీ నాయకులకు మార్గదర్శనం చేసినా ఆచరణలో చెప్పుకోదగిన పురోగతి కనిపించడం లేదు. మరో వంక ప్రస్తుతం అధికార పక్షంగా ఉన్న రాష్ట్రాల్లో పార్టీ ఆధిపత్యాన్ని కాపాడటం ఆయనకు చికాకుగానే పరిణమిస్తున్నది. ప్రస్తుతం ఏడు రాష్ట్రాల్లో పార్టీ ప్రధాన రాజకీయ పక్షంగా లేదు. సమీప భవిష్యత్ లో అధికార పక్షంగా మారే అవకాశాలు కనిపించడం లేదు. 2019 ఎన్నికల నాటికి కేంద్రంలో అధికారం కాపాడు కోవాలి అంటే ఈ ఏడు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు తలెత్తుకోకుండా చేయాలి. పార్టీ సాంప్రదాయంకగా బలహీనంగా ఉన్న పశ్చిమ బెంగాల్, ఒడిషా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ , అస్సాంలకు ఏడుగురు కేంద్ర మంత్రులను ఇన్ ఛార్జ్ లుగా నియమించి ఆయా రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసే కృషి చేపట్టమని ఆదేశించారు. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం చెందడం గమనిస్తే ఈ ప్రయత్నాలు ఎటువంటి ఫలితాలను ఇవ్వలేక పోతున్నట్లు స్పష్టం అవుతుంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి పరిస్థితి ఆశాజనకంగా లేదనే చెప్పాలి. ఎందుకంటే, గుజరాత్‌లో విపక్ష కాంగ్రెస్‌కు బలం పెరిగింది కాబట్టి.

ఇక పార్టీ అధికారంలో ఉన్న రాజస్తాన్‌లో కాంగ్రెస్ సచిన్ పైలట్ నాయకత్వంలో విశేషంగా బలం పుంజుకొంటున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలం గణనీయంగా పెరిగింది. మరో వంక బి జె పి ముఖ్యమంత్రి వసుంధర రాజ్ పనితీరు పట్ల సొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఇక మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో బిజెపి ముఖ్యమంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్తితులల్లో ఈ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పుంజుకొనే అవకాశం ఉన్నట్లు బి జె పి వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. పెరుగుతున్న బి జె పి సభ్యత్వంతో పాటు ప్రజల్లో ఆ పార్టీ పట్టు పెరగడం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఒకరి పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో బి జె పి ని ప్రబల రాజకీయ శక్తిగా 2019 ఎన్నికల నాటికి నిలబెట్టడం అమిత్ షా కు తలనొప్పి వ్యవహారంగా మారనున్నది.

ఢిల్లీ తరువాత పశ్చిమ బెంగాల్‌లో బిజెపికి భంగపాటు తప్పలేదు. తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమత బెనర్జీ పాలనను తుద ముట్టిస్తామని ప్రగల్భాలు పలికిన కలకత్తా వెళ్లి తోడ చరిచి సవాల్ చేసినంత పని చేసిన అమిత్ షా, తన సత్తాను చాటడంలో విఫలమయ్యారు. దీంతో జాతీయ నాయకులు అందరూ ముఖం చాటేశారు. అంతర్గత కలహాలతో పార్టీ నవ్వులపాలయింది, ఇక ఎన్నికల ఫలితాలల్లో పార్టీ ఏమాత్రం ప్రభావం చూపలేక పోయింది. లోక్ సభ ఎన్నికలల్లో పార్టీ వోట్లను 6 శాతం నుండి 16.8 శాతానికి పెంచుకొని, రెండు లోక్ సభ సీట్లు గెలుచుకున్న బిజెపి ఇక రాష్ట్రంలో పాగా వేసిన్నట్లేనని భావించింది. అయితే ఇప్పుడు వామపక్షాలతో కలసి ఎన్నికలను అధికార పార్టీ రిగ్గింగ్ చేసిందని గగ్గోలు పెట్టడం మినహా మునిసిపల్ ఎన్నికలలో పరాజయానికి కారణాలు చెప్పలేక పోతున్నది. పశ్చిమ బెంగాల్ లోలోక్ సభ ఎన్నికల్లో చూపిన ప్రభావం ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలలో చూపలేకపోతుందనే అంచనాలు ఉన్నాయి. కీలకమైన పంజాబ్‌లో బీజేపీ కూటమి అధికారానికి దూరమైంది. ఆపై గుజరాత్‌లో బొటాబొటిగా విజయం సాధించింది. ఉత్తరాఖండ్‌లో మాత్ర, పాగా వేయగలిగింది. మరోవైపు ఈశాన్య రాష్ట్రాల ప్రజలు బిజెపిని ఉత్తరాది హిందూ పార్టీగానే చూస్తున్నారు. ఇటీవల అమిత్ షా మేఘాలయ పర్యటనకు వెళ్ళినప్పుడు నిరసనగా 'ఆవుమాంసం' పార్టీలు చేసుకోవడం గమనార్హం. దానితో ఈశాన్య రాష్ట్రాల్లో గోవధ అమలులో ఉండదని బి జె పి వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది.

ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పరాజయం అనంతరం కుడా బిజెపి అధ్యక్షుడిగా తిరిగి అమిత్ షా ఎన్నిక కావడం గమనిస్తే ఇక బిజెపి లో ఇప్పట్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ- అమిత్ షాల ద్వయం ఆధిపత్యానికి తిరుగు లేదని స్పష్టం అవుతుంది. వీరిద్దరూ కలసి 2019 లో జరిగే లోక్ సభ ఎన్నికలపై ఇప్పటి నుండే దృష్టి పెట్టవలసి ఉంది. పార్టీ అధ్యక్షుడిగా రెండు పర్యాయం బాధ్యతలు స్వీకరించిన వెంటనే షా ఈ దిశలో వేగంగా అడుగులు వేస్తున్నారు. 2014 లోక్ సభ ఎన్నికలలో యన్ డి ఎ విజయానికి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించిన షా గత ఎన్నికల్లో సగంకు పైగా సీట్లతో అధికారం చేపట్టిన బిజెపి 2019 ఎన్నికలలో సగంకు పైగా ఓట్లతో తిరిగి వచ్చేటట్లు చేయడం తన లక్ష్యంగా ప్రకటించారు. ఇదొక్క విధంగా అయన ముందు విషమ పరీక్షగా మారనున్నది. పార్టీ వోటర్ల ప్రాతిపదికను గణనీయంగా విస్తరించడంతో పాటు, మూడేళ్ళలో జరుగనున్న డజను అసెంబ్లీ ఎన్నికలలో పార్టీని విజయం వైపు నడిపించ వలసి ఉంది.

మరో ఏడాది తరువాత అనుకున్న విధంగా పార్టీని విజయం వైపు తీసుకు వెళ్ళగలిగితే పార్టీ ప్రారంభించిన అనంతరం అత్యంత విజయవంతమైన అధ్యక్షుడిగా నిలిచి పోతారు. పార్టీ అధ్యక్షుడిగా ఇంతవరకు ఆయన పలు సవాళ్ళను ఎదుర్కొన్నారు. ఇంతకు ముందు పార్టీ ఊహించని పలు విజయాలు కుడా సాధించారు. పార్టీ సభ్యత్వాన్ని 12 కోట్లకు చేర్చి ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా మార్చారు. పార్టీని మహారాష్ట్ర, హర్యానా, ఝార్ఖండ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు.

కేవలం ఢిల్లీ, బీహార్ లలో మాత్రమే పరాజయం ఎదురైనా షా నిలదొక్కుకో గలిగారు. మాస్టర్ ప్లాన వేసి బీహార్‌లో విజయం సాధించిన మహాకూటమిని చీల్చారు. అదే సమయంలో నితీశ్ కుమార్ కు దగ్గరై అధికారంలో భాగస్వామిగా బీజేపీని చేర్చారు. ఇక కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి చెందినా రాష్ట్రాలలో పార్టీ ఓట్ల శాతం ఏమాత్రం తగ్గలేదు. అంటే పార్టీ మద్దతు తగ్గడం లేదని, దానిని పెంచుకోవడమే ఇప్పుడు పార్టీ ముందున్న సవాల్ అని స్పష్టం అవుతుంది. అధికారంలోకి వచ్చిన సుమారు రెండేళ్ళ కాలం నాటికి కూడా దేశంలో అత్యంత ప్రజాదరణ గల నాయకుడిగా నరేంద్ర మోడీ కొనసాగడం బిజెపి కి బలమైన అంశం. మరే నాయకుడు ఆయన ఆధిపత్యాన్ని సవాల్ చేసే స్థాయిలో లేకపోవడం బిజెపి కి నేడు కొండంత అండ అని చెప్పుకోవచ్చు.


అయితే మొత్తం మీద బిజెపి ఓటర్ల స్థాయి 30 శాతం దాటటం లేదు. అందుకనే ప్రతిపక్షాలు కలిస్తే, కొన్ని పక్షాలు అదృశ్యమై బిజెపి వ్యతిరేక ఓట్లు సమీకృతమైతే ఢిల్లీ, బీహార్ లలో లాగా పరాజయం తప్పక పోవచ్చు. అందుకనే ఇప్పటి వరకు పార్టీ సభ్యులను, పరిధిని పెంచుకోవడం పట్ల దృష్టి సారించిన అమిత్ షా ఇప్పటి నుండి వోటర్లను పెంచుకోవడం వైపు అడుగులు వేసే ప్రయత్నం చేస్తున్నారు. అనుకోసం ముఖ్యంగా ఇంతవరకు వోటు వేయని యువకులు, మధ్య తరగతి ప్రజలు, బలహీన వర్గాల వారిని లక్ష్యంగా చేసుకొని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అస్సాం లో అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించి, పశ్చిమ బెంగాల్ లో బలం పెంచుకొని, కేరళ అసెంబ్లీ లో అడుగు పెట్టగలిగితే ఆ ప్రభావం దేశ వ్యాప్తంగా ఉండగలదు. అందుకనే అస్సాం లో అధికారంలోకి రావడం, మిగిలిన రాష్ట్రాలలో ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర వహించడం లక్ష్యంగా అమిత్ షా ఎన్నికల వ్యూహాలు రూపొందిస్తున్నారు.

ఇక గత సంవత్సరం జరిగిన ఉత్తరప్రదేశ్ ఎన్నికలు బీజేపీకి భారీ విజయాన్ని అందించాయి. ఈ ఫలితాలతో 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం మాదే అనేశారు అమిత్. మరో వంక పార్టీలో క్రమశిక్షణను పెంపొందించడం కోసం పలు చర్యలు తీసుకో వలసి ఉంది. బీహార్ ఎన్నికల సందర్భంగా, ఆ తరువాత పార్టీ వైఖరికి విరుద్దంగా పలువురు సీనియర్ నాయకులు వ్యవహరించినా కొంత ఉదాసీనతతో వ్యవహరించారనే అభిప్రాయం ఉంది.

దండోరా ఉద్యమం - సామాజిక చైతన్యం

సమానత్వం సమాన ప్రాతినిధ్యం ఆత్మగౌరవంకై పోరాడండి
-డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.

- కారంచేడు ఘటన తరువాత కుల సంఘంగా ఏర్పాటు
- ఎస్సీల్లో వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగ దండోరా
- ఎక్కువ ఉద్యోగాలు మాలలకు వెలుతున్నాయంటున్న మాదిగలు
- 1994లో మంద కృష్ణ అధ్యక్షుడిగా ప్రారంభమైన దండోరా



ఈ భారత నిచ్చెన మెట్ల సమాజంలో అనేక అసమానతలు కొనసాగుతున్నాయిఅనేది కాదనలేని సత్యం. అయితే ఈ సమాజంలో భాగమైన దళితుల్లో కూడా నిచ్చెనమెట్ల వ్యవస్థ ఉంది అనే విషయాన్ని మనం గమనించాలి. యస్.సి (షెడ్యుల్డ్ క్యాస్ట్) లో ప్రస్తుతం 61 కులాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం వీరికి కేటాయించిన రిజర్వేషన్ శాతం 15. యస్.సి (షెడ్యుల్డ్ క్యాస్ట్) ల్లో ఆదిఆంధ్ర, మాల, మాదిగ, చిందు, రెల్లి, బైండ్ల ఇతర ఉపకులాల వారు ఉన్నారు. ఇలా పై స్థాయి నుండి కింది స్థాయి వరకు చూస్తే రెల్లి, మాదిగ ఉపకులాలతో పోలిస్తే మాల కులస్తులు దాదాపు అన్ని రంగాలలో పై స్థాయిలో ఉన్నట్లు మనకు కన్పిస్తుంది. 15 శాతంగా ఉన్న రిజర్వేషన్ ను దాదాపు ఎక్కువ శాతం మాల కులస్తులే అనుభవిస్తున్నారు. మరి మిగిలిన మాదిగ అనుబంధ ఉపకులాల పరిస్థితి ఏంటని ప్రశ్నించి యస్.సిల్లో కూడా అందరికి సరైన న్యాయం జరగాలంటే బి.సిల మాదిరిగానే ఎ.బి.సి.డి లుగా విభజించి అందరికి అన్ని రంగాలల్లో సమాన పంపిణితో రిజర్వేషన్లు జరిగితేనే అన్ని కులాల వారికి సరైన న్యాయం జరుగుతుందనే ఆత్మగౌరవంతో దండోరామాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (యం.ఆర్.పి.యస్)అనే ఒకసంఘం 1994 జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుముడి అనే గ్రామంలో మంద కృష్ణ మాదిగ వ్యవస్థాపక అధ్యక్షులుగా 20 మంది యువకులతో ఏర్పడింది. అప్పుడు ఈ సంఘం కేవలం ఒక కుల సంఘం మాత్రమే. అది ఏర్పడిన పది రోజులకే1994 జులై 17 నాటికి కారంచెడు సంఘటన జరిగి సరిగ్గా తొమ్మది సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో తొమ్మిదవ వర్దంతి సభ సందర్భంగా దళిత మేధావులు ఉద్యమకారులుగా ఉన్న బొజ్జా తారకం, గద్దర్, బాలగోపాల్, కత్తి పద్మారావు మొదలగు వారు ఆ సభకు వస్తున్నారని తెలుసుకొని అక్కడికి దండోరా సభ్యులు వెళ్ళి యస్.సి లకు రావాల్సిన ప్రజాస్వామిక డిమాండ్ రిజర్వేషన్లు కావాలి అని కరపత్రాలు తీసుకెళ్లి ఆ సభలో ఉన్న వారికి పంచుతుండగా అనేక మంది మాల సోదరుల చేతిలో దాడికి గురి కావడం జరిగింది. అంటే ఈ సంఘం ఏర్పడిన పది రోజులకే మాల సోదరుల చేతిలోనే అవమానాలకు, దాడికి గురికావడం జరిగింది. అయినా తమ న్యాయమైన హక్కుల కోసం ఎక్కడా వెనుకడుగు వేయలేదు.1994 ఆగష్టు 25 న ఒంగోలులో ఐదు వేల మందితో భారీ ర్యాలి నిర్వహించి మొదటి విజయం సాధించింది. ఎందుకంటే అప్పుడున్న పరిస్థితికి అది విజయంగానే భావించవచ్చు. తర్వాతర్వాత అనేక మారుమూల గ్రామాలకు వెళ్ళి, గ్రామ సభ, మండల సభ, జిల్లా సభ, రాష్ట్ర సభలు నిర్వహించే స్థాయికి ఎదిగి తమ న్యాయబద్ధ డిమాండ్ యస్.సిల్లో రిజర్వేషన్ అనే ప్రజాస్వామికమైన అంశాన్ని అందరి ముందుంచి ఎంతో మందిని చైతన్యవంతం చేస్తూ ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పట్టించింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (యం.ఆర్.పి.యస్) పోరాటానికి డిమాండ్లను స్పందిస్తూ 10.09.1996లో నాటి రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్. పి. రామచంద్రరాజు అధ్యక్షతన ఒక కమీషన్ ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ వివిధ శాఖలు, రంగాల నుండి సమాచారం సేకరించి యస్.సి జాబితాల్లో కొన్ని కులాలు తక్కువ ఫలితాలు, మరికొన్ని కులాలు అత్యధిక ఫలితాలు పొందడం జరుగుతుందని గమనించింది. అప్పుడు దండోరా(యం.ఆర్.పి.యస్)నాయకులను సంప్రదించి మీరు అడుగుతున్న రిజర్వేషన్లు న్యాయబద్ధమైనవి. మీరు చెప్పినట్లుగా యస్.సి కులాల్లో అసమానత ఉంది. దీన్ని నేను సమర్థిస్తున్నాను. కాని మాల, మాదిగ కులాల కంటే దిగువన ఉన్న కులాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించింది. అప్పుడు దండోర చాలా సహృదయంతో న్యాయబద్ధంగా ఆలోచించి ఒక నిజమైన అంబేద్కర్ వాదిగా యస్.సి ల్లో ఎవరైతే చాలా దుర్భరమైన జీవితం గడువుతూ సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న అంటే రెల్లి, పాకి, పైడి, బుడిగజంగాల ఉపకుల సోదరులను గ్రూపు ఎ జాబితాలో చేర్చి, మాదిగలను గ్రూప్ బి చేర్చండి అని కరాఖండిగ చెప్పింది. దీంతో మాదిగల నుండే దండోరా(యం.ఆర్.పి.యస్) కు అనేక విమర్శలు ఎదురైనాయి. దీంతో కృా ఎష్ణ మాదిగ అనేక మంది మాదిగ సోదరులు, మేధావులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి ఎ.బి.సి.డి రిజర్వేషన్ విభజనల్లో ఎ గ్రూపులో రెల్లి,పాకి, పైడి, వంటి ఉపకులాల ఉండాలి ఎందుకంటే వారు మాదిగల కంటే హీనంగా జీవితం గడుపుతున్నారు. కాబట్టి వారు గ్రూపు ఏ జాబితాలో ఉండాలి అని నిర్ణయం తీసుకొని అక్కడికి వచ్చిన వారందరికి పూర్తి అవగాహన కల్పించారు. ఒకవేళ మీరెవరైన దీన్ని వ్యతిరేకిస్తే నేను నా ఉపకులాల మిత్రుల కోసం న్యాయం జరగాలని మీమీదే పోరాటం చేయాల్సి ఉంటుందని తెలిపారు. వీరికి ఈ విధంగా న్యాయం జరగకపోతే నేడు సమాజంలో బ్రాహ్మణిజం ఎంత ప్రమాదకరంగా ఉందో, రేపు మాదిగిజం కూడా వీరికి అంతే ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని దండోరా (యం.ఆర్.పి.యస్) సూటిగా తెలిపింది . అంటే ఇక్కడ దండోర ఎంత మానవతా వాదంతో ఆలోచించిందో అర్థం చేసుకోవచ్చు.

దండోరా (యం.ఆర్.పి.యస్) ఒక కులం సంఘం గానే ఏర్పడి తన కంటే వెనుకంజలో ఉన్న ఉపకులాల న్యాయమైన డిమాండును మనముందుంచింది. ఇప్పటిదాక అనగా 1994 నుండి నేటికి అనేక న్యాయమైన సమస్యలతో దండోరా ముందుకు వెళుతుంది. దండోరా (యం.ఆర్.పి.యస్) న్యాయమైన డిమాండు, వారి ఆచరణ, కార్యశీలమైన పనులు, వారి ఆలోచనా విధానం ఎంతో మందిని ఆకర్షింపజేసింది. దండోరా చేస్తున్న పనులను వారి ఆలోచనా విధానాన్ని పుణికి పుచ్చుకొని దండోరా స్ఫూర్తితో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అనేక కుల సంఘాలు ఏర్పడడం జరిగింది. లంబాడ హక్కుల పోరాట సమితి(యల్.హెచ్.పి.యస్), తుడుందెబ్బ, సాకిరేవు దెబ్బ, గొల్లకురుమ డోలు దెబ్బ, వడ్డెర గన్ను, వికలాంగుల హక్కుల పోరాట సమితి(వి.హెచ్.పి.యస్), ఇలా మొదలైన అనేక సంఘాలకు స్ఫూర్తి దాయకంగా నిలిచింది. నేడు దండోరా (యం.ఆర్.పి.యస్) ను కేంద్రంగా చేసుకొనే దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతన్నదనేది కాదనలేని సత్యం.ఒక బలమైన ఉద్యమంగా సాగిన దండోరి ఉద్యమం సమాజంలోని ముఖ్యంగా ఉమ్మడి రిజర్వేషన్ ఫలాన్ని అందుకోలేని అట్టడుగునున్న ఉపకులాల్ని చైతన్యపరిచే దిశగా సాగింది. ప్రతి మారు మూల గ్రామంలో సైతం నేడు దండోరా (యం.ఆర్.పి.యస్) ఉందంటే ఎంత కృా ఎతనిశ్చయంతో పని చేసిందో దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు.

దండోరా ఉద్యమ ఫలితమే ఆరోగ్య శ్రీ పథకం: దండోరా (యం.ఆర్.పి.యస్) ఉద్యమం ప్రజలను సంఘటిత పరుస్తూ ఉద్యమాన్ని ఉవెత్తున్న నిలుపటం కోసం ప్రతి వాడలు, గ్రామాలు, తిరుగుతూ మాదిగవాడల్లోనే నిద్రాహారాలు చేస్తూ వర్గీకరణ సమస్యను అతి సామాన్యుడికి అర్థమయ్యేరీతిలో తెలుపుతున్న క్రమంలో 2004 మే నెలలో ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో రాత్ర దండోరా గ్రామ సభ జరుగుతున్నప్పుడు అక్కడికి ఒక ముస్లీ సోదరి తన పిల్లను సంకనేసుకొని మంద కృాఎష్ణమాదిగను ఆశ్రయించి అన్నా! నా సమస్య ఒకటి చెవుతా వింటావా! అని చెప్పగా అప్పుడు అర్థరాత్రి ఒక సోదరి నన్ను ఆశ్రయించి వచ్చిందంటే ఏదో సమస్య ఉందని సభ మధ్యలోనే ఆపి ఆమెను చెప్పమన్నాడు. అప్పుడు ఆమె తన కూతురు నజీమా అని చంకనున్న ఆమెను చూపించి ఈమెకు గుండెకు రంద్రం పడింది ఆపరేషన్ చేస్తే బతుకుతుంది అన్నప్పుడు మనసు చెలించి పోయి ఆమె అడ్రసు తీసుకొని రెండు రోజుల తర్వాత ఆమెను హైదరాబాదుకు రప్పించి ఆనాటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్ళి ఆయన చేత తిరస్కరించబడ్డాడు. దీన్ని దృాఎష్టిలో ఉంచుకొని ఒక్క దళిత కుటుంబం ఇంత బాధపడి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయానికి కూడా నోచుకొకుండా పోయిందని తీవ్రంగా భాదపడి ఇలాంటి కుటుంబాలు ఇంకా ఎన్ని ఉన్నాయని సమాచారం సేకరించి అలాంటి వారందరిని ఏకం చేసి దళిత కుటుంబాలపై ప్రభుత్వం చూవుతున్న మొండి వైకరిని ఖండిస్తూ 2004 ఆగష్టు ఏడున నిజాం కాలేజి గ్రౌండులో అన్ని పార్టీల నాయకులను, డాక్టరులను పిలిపించి గుండె జబ్బుతో బాధ పడుతున్న అనేక మందిని సభకు హజరుపరిచి చాలా పెద్ద సభ విజయవంతంగా పూర్తిచేసి అదే అర్థరాత్రి గుండెజబ్బుతో బాధపడుతున్న శోభన్ అనే పిల్లవాడు చనిపోవడం జరిగింది.

చరిత్రలో ఈరోజు

జనవరి 27

1926: మొట్టమొదటి సారి టెలివిజన్‌ను లండన్‌లో ప్రదర్శించారు.
1988: భారత్లో హెలికాప్టర్ ద్వారా ఉత్తరాల రవాణాను ప్రారంభించారు.
1936: కోడూరి కౌసల్యాదేవి, సుప్రసిద్ధ కథా, నవలా రచయిత్రి జననం.
2008: సుహార్తో, ఇండోనేషియా మాజీ అధ్యక్షుడు మరణం.
2009: ఆర్.వెంకట్రామన్, భారత మాజీ రాష్ట్రపతి, ప్రసిద్ధుడైన రాజనీతివేత్త, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు మరణం.
2010: దాసరి సుబ్రహ్మణ్యం, చందమామ కథా రచయిత మరియు చందమామ తొలితరం సంపాదకవర్గ సభ్యుడు మరణం.

సుహార్తో

సుహార్తో ఇండోనేషియా దివంగత మాజీ అధ్యక్షుడు. ఆయన జనవరి 8, 1921న జన్మించి, జనవరి 27, 2008న మరణించాడు. స్థానికంగా జవనీస్ పాఠశాలలలో విద్యనభ్యసించి కొద్దికాలం బ్యాంకులో పని చేశాడు. ఆ తరువాత 1940లో డచ్చి వలస సైన్యంలో చేరాడు. 1942లో సుహార్తో సైన్యంలో సర్జెంట్‌గా పదోన్నతి పొందినాడు. రెండో ప్రపంచ యుద్ధం చివరిలో జపాన్ లొంగిపోవడంతో 1945 ఆగస్టులో ఇండోనేషియా స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. 1968లో పార్లమెంటు ద్వారా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత 1973, 1978, 1983, 1988, 1993 మరియు 1998లలో కూడా ఎన్నికై వరుసగా 6 పర్యాయాలు ఇండోనేషియా అధ్యక్షపీఠంపై ఆసీనులయ్యాడు. అతడి దాదాపు 3 దశాబ్దాల పాలనలో ఇండోనేషియా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందినది.

వెంకటరామన్



ఆర్.వెంకట్రామన్‌గా ప్రసిద్ధులైన రామస్వామి వెంకట్రామన్ డిసెంబర్ 4, 1910వ తేదీన తంజావూరు జిల్లాలోని రాజామాదం అన్న గ్రామంలో జన్మించాడు. జనవరి 27, 2009న మరణించారు. ఆయన భారత మాజీరాష్ట్రపతి, ప్రసిద్ధుడైన రాజనీతివేత్త, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు. 1984 నుండి కేంద్ర ఆర్థిక మరియు రక్షణ మంత్రిగా పనిచేసిన వెంకట్రామన్ 1984 నుండి 1987 వరకూ భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసాడు. రాష్ట్రపతిగా వెంకట్రామన్ జూలై 25, 1987 నుండి జూలై 25, 1992 వరకూ పనిచేశారు. ఆయన కన్నా ముందు జ్ఞానీ జైల్‌సింగ్, తర్వాత శంకర్‌దయాల్ శర్మలు రాష్ట్రపతులుగా పనిచేశారు. వెంకట్రామన్ రచనల్లో ప్రసిద్ధి చెందినది మై ప్రెసిడెన్సియల్ ఇయర్స్. ఆయన కాలంలో ఉపరాష్ట్రపతిగా శంకర్‌దయాల్ శర్మ పనిచేశారు.

దాసరి సుబ్రహ్మణ్యం



దాసరి సుబ్రహ్మణ్యం చందమామ కథా రచయిత మరియు చందమామ తొలితరం సంపాదకవర్గ సభ్యుడు. 1952లో (కొడవటిగంటి కుటుంబరావు కంటే నాలుగు సంవత్సరాల ముందు) చందమామలో చేరి, 2006 దాకా (అంటే 55 సంవత్సరాల కాలం) అందులోనే కొనసాగాడు. తెనాలి ప్రాంతంలోని చుండూరు రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో ఉన్న పెదగాదెలవర్రులో జన్మించిన ఆయన, 2010 జనవరి 27వ తేదిన, విజయవాడలో కన్నుమూశాడు. పెద్దగా చదువుకోక పోయినా నిరంతర అధ్యయనంతో, బాల్యంలోనే తెలుగు ప్రబంధ కావ్యాలు, పంచతంత్ర కథలు, కథా సరిత్సాగరం లాంటి పుస్తకాలను ఆపోశన పట్టాడు. ధారావాహికల రచనలో మంచి ప్రతిభ కలిగిన దాసరి 12 ధారావాహికలను రాశాడు. ఆయన సృష్టించిన ఖడ్గవర్మ, జీవ దత్తుడు, పింగళుడు, శిఖిముఖి, విక్రమ కేసరి, మౌగ్లీ, కాలశంబరుడు మొదలైన పాత్రలు తెలుగు వారికి సుపరిచితాలు. ఆయన రాసిన మొట్ట మొదటి సీరియల్ తోకచుక్క. అది బాల సాహిత్య చరిత్రలో సంచలనం సృష్టించింది. ఆ తర్వాత మరో పాతికేళ్ళపాటు ఆయన ధారావాహికలు చందమామలో నిరాటంకంగా ప్రచురితమయ్యాయి.



భారతీయ వర్కర్లకు ట్రంప్ గుడ్‌న్యూస్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దేశీయ ఐటీ వర్కర్లకు గుడ్‌న్యూస్ చెప్పారు. వీసా లాటరీ సిస్టమ్‌కు స్వస్తి పలకాలని ట్రంప్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనతో కొన్ని దశాబ్దాలుగా గ్రీన్ కార్డు కోసం వేచిచూస్తున్న భారతీయ ఐటీ నిపుణులకు భారీగా లబ్ది చేకూరనున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన నైపుణ్యవంతులైన వర్కర్లకు ఎంతో మేలు చేయనుందని రిపోర్టులు చెబుతున్నాయి. ఒకవేళ ఈ బిల్లును కాంగ్రెస్ ఆమోదిస్తే, అత్యధిక నైపుణ్యం కలిగిన భారత వలసదారులకు గ్రీన్ కార్డ్ బ్యాక్‌లాగ్‌ను గణనీయంగా తగ్గనుంది. 'ది డైవర్సిటీ వీసా ప్రొగ్రామ్' కింద ఏడాదికి 50వేల మందికి గ్రీన్‌కార్డులను అందిస్తున్నారు. ఈ గ్రీన్‌కార్డు పొందిన వారికి అమెరికాలో శాశ్వత నివాస హోదా లభించనుంది. భౌగోళికపరంగా ఈ వీసాలను అందజేస్తారు. ప్రస్తుతం దేశీయ కోటా కింద వేలమంది భారతీయ ఐటీ నిపుణులు గ్రీన్‌కార్డుల కోసం కొన్ని దశాబ్దాలుగా వేచిచూస్తున్నారు. 'ది డైవర్సిటీ వీసా ప్రొగ్రామ్' ప్రొగ్రామ్‌ను ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. దీంతో అమెరికాకు ఉత్తమమైన, ప్రతిభావంతులైన వర్కర్లు రాలేకపోతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత రోజుల్లో జరిగిన ఉగ్రవాద దాడుల్లో నిందితులు డైవర్సిటీ వీసా లేదా చైనా మైగ్రేషన్‌గా గుర్తించారు.

బడ్జెట్‌తో మోదమా? ఖేదమా?

(బిజినెస్ బ్యూరో, సూర్య)

కంప్యూటర్లు, టీవీలు, సెల్‌ఫోన్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గనున్నాయా? పెరుగుతాయా? పెట్రోలుపై భారమైన సుంకాల పరిస్థితి ఏంటి? ఆదాయపన్ను పరిమితిని మరి కొంత పెంచునున్నారా? వడ్డీ రేట్లు పెంచి బ్యాంకుల అభివృద్ధికి బాటలు వేస్తారా? నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయా? మహిళలకు, చిన్నారులకు కొత్త పథకాలు ఏమైనా ప్రారంభిస్తారా? సరిహద్దు దేశాలతో ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో రక్షణ రంగానికి కేటాయింపులు ఎలా ఉంటాయి? ఉన్న పథకాలకు ఎన్ని నిధులు కేటాయిస్తారు? ఇత్యాది ప్రశ్నలన్నింటికీ సమాధానం 1న పార్లమెంట్ ముందుకు రానున్న బడ్జెట్‌లో సమాధానం లభించనుంది. బడ్జెట్ కేటాయింవులను బట్టే ఆయా రంగాల ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుంది. దీంతో 125 కోట్ల భారత ప్రజలు బడ్జెట్‌వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతంలో పలుమార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనుభవశాలి అరుణ్ జైట్లీపై, బ్యాంకింగ్, పారిశ్రామిక రంగాలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టుకున్నాయి.

వివిధ పన్నుల నుంచి వచ్చే ఆదాయం, ఆయా పథకాలకు అయ్యే ఖర్చుల వివరాల పట్టికే బడ్జెట్. ప్రతి సంవత్సరం మన దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తుంది. దీనికి సెప్టెంబర్‌లో ఏర్పడ్డ కమిటీ రంగంలోకి దిగి తయారుచేయడం, కొత్త కేటాయింవులు, కోతలు జరుగుతాయి ఈ ప్రక్రియ పూర్తయి బడ్జెట్ ప్రతిపాదించే రోజున పార్లమెంట్‌కు చేరుతుంది. సామన్యుడికి సంబంధించి ధరల పెరుగుదల, పరిశ్రమలకు సంబంధించిన రాయితీ షేర్ మార్కెట్ హెచ్చుతగ్గులు పూర్తిగా బడ్జెట్ కేటాయింవులపైనే ఆధారపడి ఉంటాయి.

అరుణ్ జైట్లీ బడ్జెట్: ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటి. ఇరవైయేళ్లలో గణనీయమైన ప్రగతి సాధించింది. 2020 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఓ ప్రబలశక్తిగా అవతరించనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ వేగాన్ని అందివుచ్చుకుని దేశ బడ్జెట్ ప్రవేశపెట్టే మేథావి లోతుగా తర్కించేవాడై ఉండాల్సి ఉంటుంది. గతంలో ఉద్దండులైన ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్, చిదంబరం వంటి వాళ్లు బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టారు. వారికి ఏ మాత్రం తీసిపోని వ్యక్తి అరుణ్ జైట్లీ అనడంలో సందేహం లేదు. కొన్ని రంగాలను అభివృద్ధి పథంలో పయనించేలా చేయడంలో ఆయన కృతక్రత్యుడయ్యారు.

నోట్ల రద్దు, జీఎస్టీ తదితర కారణాల వల్ల కొంత మేరకు ఆర్థిక సంక్షోభం ఏర్పడి వృద్ధి రేటు పడిపోతూ, ఆరు శాతానికి దగ్గరైంది. ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశానికి ఈ వృద్ధి చాలా తక్కువే. రానున్న రెండేళ్లలో ఇది 7 శాతానికి దాటించేలా చర్యలు తీసుకునేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. ఈ దిశగా ఇప్పటికే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే అంచనాలను సిద్ధం చేసింది. ఈ సారి అడ్డంకులను తొలగించుకుని కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇందులో మంత్రి ఎంత వరకు సక్సెస్ అవుతారనే విషయంపై పరిశ్రమ, బ్యాంకింగ్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

రూపకల్పన ఇలా

భారత రాజ్యాంగంలోని 112 ఆర్టికల్ ప్రకారం దేశ వార్షిక ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టాల్సింది రాష్ట్రపతి. కానీ, ఆర్టికల్ 77(3) ప్రకారం ఈ బాధ్యత అంతా కేంద్ర ఆర్థికశాఖ మంత్రిపై ఉంటుంది. ఆయనే వార్షిక ఆర్థిక నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ఇదే బడ్జెట్



ఆర్థిక మంత్రి, ఆర్థిక మంత్రిత్వ శాఖ కలిసి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల బడ్జెట్‌కూ రూపకల్పన చేస్తారు. వీరికి ప్లానింగ్ కమిషన్, ది కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, అడ్మినిస్ట్రేటివ్ మినిస్టర్స్ తగు సహకారం అందిస్తారు.

బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి చాలా రోజుల ముందే దాని రూపకల్పన ప్రారంభమవుతుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ నుంచి ఖర్చులను, నాన్ టాక్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్, రెవెన్యూ టాక్స్ డిపార్ట్‌మెంట్‌ల నుంచి రాబడులను, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ ఎఫైర్స్ నుంచి లోటునూ తెలుసుకుంటారు. సెప్టెంబర్‌లో ప్రారంభమైయ్యే ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలు, విభాగాలు, మంత్రిత్వ శాఖల వారీగా కేటాయింవులు చేసుకుంటూ వెళతారు.

బడ్జెట్ రూపకల్పనకు కొన్ని డ్యూడేట్స్ ఉంటాయి. ఆర్థికమంత్రిత్వ శాఖ తెలిపిన తేదీకి వాటిని అందించవలసిన బాధ్యత ఆయా విభాగాలపై ఉంటుంది.

బడ్జెట్ రూపకల్పన కోసం ఆ సంవత్సరం వివిధ వర్గాల ప్రజలు, వ్యాపార వర్గాలు, పరిశ్రమల విభాగాలన్నింటి నుంచి అనుకూల, ప్రతికూల అంశాలను పరిశీలించడం జరుగుతుంది.

అంతా సిద్ధమైన తరువాత బడ్జెట్ నాలుగైదు రోజుల ముందుగా ప్రింటింగ్ విభాగానికి చేరుతుంది. చాలా సీక్రెట్ జరిగే ప్రింటింగ్ అనంతరం పార్లమెంట్ ముందుకు వస్తుంది.

బడ్జెట్‌కు ఆమోద ముద్ర

రాష్ట్రపతి నిర్దేశించిన రోజున పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి. సౌలభ్యంగా ఉండేందుకు 1999 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి చివరి పనిదినాన ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశాలు రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమవుతాయి.

ఫిబ్రవరి 28న (లీవు సంవత్సరంలో 29న) లోక్‌సభలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో రెండు భాగాలుంటాయి. ఒక భాగం దేశ సాధారణ ఆర్థిక సర్వే కాగా, రెండోది పన్ను విధివిధానాలు. ఆర్థికమంత్రి ప్రసంగం అనంతరం రాజ్యసభ ముందుంచుతారు.

అప్పటికప్పుడు బడ్జెట్‌పై ఏ విధమైన చర్చలూ జరగవు. కొద్ది రోజుల తరువాత తిరిగి పార్లమెంట్ రెండు మూడు రోజులు సమావేశమై బడ్జెట్‌పై చర్చ జరువుతుంది. చివరి రోజు ఆర్థికమంత్రి సమాధానం ఉంటుంది.

చివరిగా బడ్జెట్‌పై స్టాండింగ్ కమిటీ రిపోర్టులను మంత్రిత్వ శాఖల వారీగా కేటాయింవులతో పార్లమెంట్ ముందుంచుతారు. ఓట్స్ ఆన్ డిమాండ్‌ణ చర్చలు జరుగుతాయి. బడ్జెట్ ప్రతిపాదనలపై, ఓట్ ఆన్ డిమాండ్లపై చర్చలన్నింటి తరువాత బడ్జెట్ ఆమోదం పొందుతుంది.

బడ్జెట్ ఎందుకు?


పణాళిక లేకుండా ఏ పని చేసినా ఆశించిన లక్ష్యాలను చేరలేము. అది ఇంటికే గాని, కంపెనీకే గాని, రాష్ట్రానికైనా, దేశానికైనా... అనుకున్న ప్రగతి సాధించాలంటే బడ్జెట్ తప్పనిసరి. ఏ ఏ రంగాలు అభివృద్ధి చెందాల్సి ఉంది. ఆయా రంగాలకు నిధులు ఎంత మేరకు కేటాయిస్తాం. తద్వారా ఎంత ప్రగతి సాధిస్తాం, వనరులను నియంత్రించడం, నిర్వహించాల్సి ప్రణాళికను అందరికీ అందేలా చూడడం, అందులో తీసుకున్న నిర్ణయాలను, లక్ష్యాలను చేరేలా చూడడం, ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని అంచనా వేయడానికి కూడా వీలుగా ఉంటుంది. బడ్జెట్‌పై ఆధారపడే దేశ ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది.

బడ్జెట్ విశేషాలు


- స్వాతంత్ర్యానంతరం 1947 నవంబర్ 26న ఆర్‌కె షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించారు.
- ఆ తరువాత ఫిబ్రవరి చివరి పనిదినాన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది.



- 1958-59లో అప్పటి ఆర్థికమంత్రి టిటి కృష్ణమాచారి రాజీనామాతో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బడ్జెట్‌ను సమర్పించే బాధ్యతలు స్వీకరించారు.
- భారతదేశంలో అత్యధిక సార్లు(8) పార్లమెంట్‌కు బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించిన మంత్రి మొరార్జీదేశాయ్.
- ఉపప్రధానిగా వుంటూ బడ్జెట్‌ను సమర్పించిన ఘనత కూడా ఆయనదే. తన వుట్టిన రోజు నాడు బడ్జెట్‌ను అందించిందీ ఆయనే.
- ఇండియాలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఒకే ఒక్క మహిళ ఇందిరా గాంధీ. మొరార్జీ దేశాయ్ రాజీనామా తరువాత ఆమె ఒకసారి బడ్జెట్‌ను సమర్పించారు.




- రాజ్యసభ సభ్యుడి హోదాలో 1982 నుంచి 85 మధ్య కాలంలో మూడు సార్లు ప్రణబ్ ముఖర్జీ బడ్జెట్‌ను అందించారు.
- విపి సింగ్ ప్రభుత్వం పతనమైన తరువాత 1987-88 బడ్జెట్‌ను రాజీవ్ గాంధీ అందించారు.
- దీంతో ప్రధానిగా వుంటూ బడ్జెట్‌ను సమర్పించిన ఒకే వంశంలో నెహ్రూ, ఇందిరలతో పాటు రాజీవ్ కూడా చేరారు.



- ఎటువంటి చర్చా లేకుండా బడ్జెట్ ఆమోదం పొందింది 1997-98లో. ఐకె గుజ్రాల్ ప్రభుత్వం పతనమైన తరువాత అంతకుముందు చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఆమోదించేందుకు ప్రత్యేక సెషన్ నిర్వహించి చర్చ లేకుండా ఆమోదించారు.
- 2000 సంవత్సరం వరకూ ఫిబ్రవరి చివరి పనిదినాన సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ప్రసంగం ప్రారంభమయ్యేది. ఈ సంప్రదాయాన్ని వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మార్చింది.

2001 నుంచి ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించాలన్న నిర్ణణం తీసుకోగా, ఆ సంవత్సరం యశ్వంత్ సిన్హా ప్రతిపాదనలు అందించారు.

- ఇప్పటివరకూ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వారి సంఖ్య 24. వారు లియాఖత్ అలీ ఖాన్ (స్వాతంత్ర్యం రాక పూర్వం), ఆర్ షణ్ముఖం చెట్టి, జాన్ మథాయ్, చింతామణి రావ్ దేశ్‌ముఖ్, టిటి కృష్ణమాచారి, జవహర్‌లాల్ నెహ్రూ, మొరార్జీ దేశాయ్, సుచీంద్ర చౌదరి, ఇందిరా గాంధీ, యశ్వంత్‌రావ్ చవాన్, సి సుబ్రమణియన్, రాజీవ్ గాంధీ, హెచ్‌ఎం పాటిల్, చౌదరి చరణ్ సింగ్, రామస్వామి వెంకటరామన్, ప్రణబ్ ముఖర్జీ, వీపీ సింగ్, యస్‌బి చవాన్, మధు దండావతే, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్, పి చిదంబరం, జస్వంత్ సింగ్, అరుణ్ జైట్లీ.



- మద్రాస్ యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేసిన ఐదుగురు దేశానికి ఆర్థికమంత్రులుగా సేవలందించడం విశేషం.

నార్త్‌బ్లాక్... ఓ రహస్య ప్రపంచం



బడ్జెట్ రూపకల్పన ఆసాంతం అత్యంత రహస్యంగా సాగుతుంది. ఎంపిక చేసిన కొందరు అధికారుల నేతత్వంలో అన్ని నెట్‌వర్క్ లింకులు కట్ చేయబడ్డ కంప్యూటర్లపై పని జరుగుతుంది. ఫిబ్రవరి చివరి వారంలోనే అన్ని ప్రతిపాదనలతో కూడిన బడ్జెట్ సిడి ముద్రణ కోసం పంపబడుతుంది. ముద్రణా కార్యాలయం న్యూఢిల్లీ సెంట్రల్ సెక్రటేరియట్‌లోని నార్త్ బ్లాక్ బేస్‌మెంట్‌లో ఉంటుంది. ప్రింటింగ్ పనిలో కేంద్రీకతమైవున్న అందరు టెక్నికల్ అధికారులు, లీగల్ అధికారులు, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారులు, నార్త్‌బ్లాక్‌లో పనిచేసే అధికారులు, ఇతర సిబ్బంది అంతా ఎవరూ బయటకు వెళ్ళడానికి వీలు లేకుండా చేస్తారు. అక్కడే తిని, అక్కడే విశ్రమించే వీరంతా ఆర్థికమంత్రి లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరమే బయటకు వస్తారు. వీరి అందరి సెల్‌ఫోన్‌లూ జామ్ చేయబడతాయి. కేవలం 10 నిమిషాల ముందు మాత్రమే మంత్రివర్గ సహచరులకు ఈ బడ్జెట్ కాపీ అందుతుంది.

ట్రంప్‌తో విందులో భారత సంతతి సీఈఓలు

- మొత్తం 15 మందికి ఆహ్వానం
- అందులో ముగ్గురు ఎన్నారైలు
- దావోస్‌లో డొనాల్డ్ ట్రంప్‌తో డిన్నర్ చేసిన వాస్ నరసింహన్, రాజీవ్ సూరి, పునీత్ రంజన్

దావోస్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన విందులో భారత సంతతికి చెందిన ముగ్గురు సీఈఓలు పాల్గొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ట్రంప్ అక్కడ టాప్ యూరోపియన్ ఎగ్జిక్యూటివ్‌లకు ప్రత్యేకంగా విందు ఏర్పాటుచేశారు. ఈ డిన్నర్‌కు ట్రంప్ కేవలం 15 మంది ప్రముఖ యూరోపియన్ సీఈఓలను మాత్రమే ఆహ్వానించారు. అందులో ముగ్గరు భారత సంతతి వ్యక్తులున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు అక్కడ పెట్టుబడులు, వ్యాపార అవకాశాలను తెలియజేసే లక్ష్యంగా ట్రంప్ ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. నోవర్టిస్ సీఈఓ వాస్ నర్సింహన్, నోకియా సీఈఓ రాజీవ్ సూరి, డెలాయిట్ సీఈఓ వునిత్ రంజన్‌లు ఈ విందులో



పాల్గొన్నారు. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ రెక్స్ టిల్లర్‌సన్, హోంల్యాండ్ సెక్యురిటీ సెక్రటరీ క్రిస్టేన్ నీల్సన్, జాతీయ భద్రత సలహాదారు హెచ్ ఆర్ మెక్‌మాస్టర్, జాతీయ ఆర్థిక మండలి డైరెక్టర్ గేరీ కోహెన్‌లు ఈ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ అమెరికా ఆర్థిక వ్యవస్థ గురించి వివరించారు. తమ దేశంలో పెట్టుబడులు పెట్టమని ఆహ్వానించారు. తన హయాంలోని పన్ను విధానాలు, డీరెగ్యులేషన్, అమెరికా వ్యాపార వృద్ధిలో తన పాత్ర గురించి చెప్పారు.

ఫేస్‌బుక్, గూగుల్‌పై సంచలన ఆరోపణలు చేసిన సొరోస్: గూగుల్, ఫేస్‌బుక్‌లపై బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సొరోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవి వినూత్న ఒరవడులకు అవరోధమని, సోషల్ మీడియా కంపెనీలు ప్రజాస్వామ్యానికి చేటని ఆందోళన వ్యక్తం చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ఓ సదస్సును ఉద్దేశించి సొరోస్ మాట్లాడుతూ అమెరికన్ ఐటీ దిగ్గజాలకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ప్రజల ఆలోచనాసరళి, ప్రవర్తనలపై వారికి తెలియకుండానే సోషల్ మీడియా ప్రతికూల ప్రభావం చూవుతోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల రాజకీయాలపై, ప్రజాస్వామ్య పనితీరుపై ఇవి దుష్ప్రభావం చూవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలపై రష్యా జోక్యంతో ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పోషించిన పాత్రపై సందేహాలు నెలకొన్న నేపథ్యంలో సొరోస్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. సోషల్ మీడియా కంపెనీలు అవి అందించే సేవలకు యూజర్లను ఉద్దేశవూర్వకంగా కట్టిపడేస్తున్నాయని అన్నారు. ఈ పరిణామాలు యుక్తవయసు వారికి తీవ్ర హానికరమని ఆయన హెచ్చరించారు.

బ్యాంకింగ్ రంగంలోకి అమెజాన్

- ఇప్పటికే ఈ-కామర్స్ రంగంలో ఎస్‌ఎంఈలపై ప్రభావం
- ఇక పేమెంట్ సేవలనూ అందించనున్న అమెజాన్
- ఫైనాన్స్ టెక్నాలజీ స్టార్టప్‌ల కొనుగోలు యోచన
- సీబీఐ ఇన్‌సైట్స్ రీసెర్చ్ రిపోర్టు

న్యూఢిల్లీ: ఈ-కామర్స్ ద్వారా ఇప్పటి వరకు చిన్న, మధ్య తరహా వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపిన అమెజాన్.. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగాన్ని అతలాకుతలం చేయబోతుంది. 'బ్యాంకు ఆఫ్ అమెజాన్'తో భారత్, మెక్సికో దేశాల్లో పేమెంట్ సర్వీసులను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. పెట్టుబడులు, కొనుగోళ్ల కోసం ఫైనాన్స్ టెక్నాలజీ స్టార్టప్‌లను కూడా సంప్రదిస్తున్నట్టు సీబీఐ ఇన్‌సైట్స్ రీసెర్చ్ రిపోర్టు చేసింది. భారత్‌లో ఇంటివద్దే క్యాష్-పిక్‌అప్ సర్వీసుల కోసం అమెజాన్ ప్రత్యేకంగా తన వినిమోగదారులకు డిజిటల్ వాలెట్ కూడా తీసుకొస్తుంది. బ్యాంక్ ఎలా పని చేస్తుందో అదే విధమైన సర్వీసులను అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కనెక్టివిటీ ఇస్తోంది. వీటితోపాటు స్టార్టప్ కంపెనీలు కొనుగోలు చేయడం, ఉన్నవాటిలో పెట్టుబడులు పెట్టటం ద్వారా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తోంది. మెక్సికోలో కూడా క్రెడిట్, డెబిట్ కార్డులకు ప్రత్యామ్నాయంగా అమెజాన్ క్యాష్‌పేమెంట్ సర్వీసులను తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. కాగ, అమెరికాలో ప్రారంభించిన ఈ సర్వీసులకు అనూహ్య స్పందన వస్తోంది.



సంప్రదాయ సర్వీసులను ఇది అందించనప్పటికీ, అమెరికా ఆర్థిక వ్యవస్థపై దీని ప్రభావం అధికంగానే ఉంది. ఇప్పటికే మూడు కోట్ల మంది అమెరికన్లు బ్యాంకింగ్ వ్యవస్థకు దూరం అయ్యారు. ఈ వ్యవస్థపై నేషనల్ బ్యాంకులకు అమెరికా రెగ్యులేటర్ హెడ్ కెయిత్ నోరికా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సగం బ్యాంకులు, క్రెడిట్ యూనియన్లు, పెద్ద టెక్ కంపెనీలు ముప్పు ఎదుర్కోనున్నాయని అటు ఇన్ఫోసిస్ ఫైనాకిల్ సర్వే కూడా రిపోర్టు చేసింది. అయితే దీనిపై అమెజాన్ మాత్రం స్పందించడం లేదు.

త్వరలో మార్కెట్లోకి ఆపిల్ హోమ్‌పాడ్

న్యూఢిల్లీ: ఎట్టకేలకు అమెజాన్ ఎకోకు, గూగుల్ హోమ్‌కు పోటీగా ఆపిల్ తన హోమ్‌పాడ్‌ను రంగంలోకి దించుతోంది. ఫిబ్రవరి 9న 349 డాలర్లకు(రూ. 22,175) తమ హోమ్‌పాడ్ స్పీకర్‌ను లాంచ్ చేయనున్నట్టు ఆపిల్ ప్రకటించింది. ఈ డివైజ్ ప్రీ-ఆర్డర్లు శుక్రవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు తెలిపింది. అమెజాన్ ఎకో తరహాలో హోమ్‌పాడ్‌ను తీసుకురావాలని ఆపిల్ చాలారోజుల నుంచి సన్నాహాలు చేసిన సంగతి తెలిసిందే. జూన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో, డిసెంబరులో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించింది కూడా. అయితే ఎంతో ముఖ్యమైన ఆ షాపింగ్ సీజన్‌ను ఆపిల్ మిస్ చేసుకుంది. హోమ్‌పాడ్ విడుదల తేదీని వాయిదా వేసింది. ఫ్యాబ్రిక్ మెష్‌తో తెలువు, గ్రే రంగుల్లో అందంగా కనిపించే కంప్యూటర్ ప్రాసెసర్, స్మార్ట్‌ఫోన్‌తో పనిచేస్తుంది. వైర్‌లెస్ స్పీకర్ విషయంలో ఇప్పటికే అమెజాన్ తన ఎకో డివైజ్‌తో ఆధిపత్యంలో ఉంది. ఆపిల్ హోమ్‌పాడ్‌తో వాయిస్ కమాండ్స్ ద్వారా పాటలు వినడం, గది ఉష్ణోగ్రతను అడ్జస్ట్ చేసుకోవడం లాంటివి చాలా పనులు చేయొచ్చు. హోమ్‌పాడ్ సిరి వాయిస్ అసిస్టెంట్ ఆధారంగానే పని చేస్తుంది. స్పీకర్ మార్కెట్ కూడా ఇటీవల కాలంలో గణనీయంగా పెరుగుతోంది. ఈ ఏడాది సుమారు 70 శాతం మంది స్మార్ట్ స్పీకర్ యూజర్లు ఎకోను వాడనున్నట్టు ఈమార్కెటర్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. గూగుల్ హోమ్ 25 శాతం మంది వాడుతున్నట్టు పేర్కొంది.

సెనేట్‌లో హెచ్1బీ వీసాల బిల్లు

వాషింగ్టన్: అమెరికాలో హెచ్1బీ వీసాల సంఖ్యను పెంచాలని కోరుతూ సెనేట్‌లో బిల్లు ప్రవేశపెట్టారు. ప్రతిభావంతుల్ని అమెరికాకు రప్పించాలనే లక్ష్యంతో ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు ఓర్రిన్ హాచ్, జెఫ్ ఫ్లేక్ ఇమ్మిగ్రేషన్ ఇన్నోవేషన్ యాక్ట్ 2018 పేరుతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం హెచ్1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు, పిల్లలకు వర్క్ పర్మిట్ కల్పించాలని కోరుతున్నారు. ఈ వీసాదారులు ఉద్యోగాలు మారేందుకు తగిన సమయం కల్పించాలని భావిస్తున్నారు. ఈ బిల్లుకు మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ సహా అమెరికాలోని పలు ప్రముఖ ఐటీ కంపెనీలు, అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఐటీ ఇండస్ట్రీ కౌన్సిల్ సహా పలు వాణిజ్య సంఘాలు మద్దతిస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థతో అమెరికా పోటీపడేందుకు ఉపయోగపడే విధంగా బిల్లు ప్రతిపాదనలు ఉన్నాయని సెనేటర్లు హాచ్, ఫ్లేక్ పేర్కొన్నారు. అమెరికా ఉద్యోగుల కొరత ఉన్నచోట ఈ హెచ్1బీ వీసాలు కంపెనీలకు ప్రతిభావంతులైన ఉద్యోగులను అందిస్తున్నాయని, మోసవూరిత



ఉద్యోగులను నియంత్రిస్తున్నాయని తెలిపారు. ప్రతిభావంతుల వలసలు దేశానికి లాభం చేకూరుస్తాయని చెప్పారు. అయితే దీనిని ఔట్‌సోర్స్ ఉద్యోగాలకు ఉపయోగించుకోవద్దని, అమెరికన్ల జీతాలు తగ్గేలా ఉండొద్దని వెల్లడించారు. ఈ బిల్లులో హెచ్1బీ వీసాల సంఖ్యను 65వేల నుంచి 85వేలకు పెంచాలని ప్రతిపాదించారు.

బడ్జెట్‌లో తగ్గనున్న పన్ను స్లాబ్‌లు: ఈవై ఇండియా



న్యూఢిల్లీ: ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో ఆదాయవు పన్ను స్లాబ్‌లు, రేట్లను తగ్గించనుందని, డివిడెండ్లపై ప్రస్తుతం ఉన్న ఆదాయవు పన్ను రేట్లను యథావిధిగా కొనసాగించే అవకాశాలున్నాయని ప్రముఖ ట్యాక్స్ కన్సల్టెంట్ ఈవై ఇండియా సంస్థ చేసిన ముందస్తు బడ్జెట్ సర్వేలో వెల్లడించింది. అంతేకాకుండా ఉద్యోగులపై పన్ను భారాన్ని తగ్గించేందుకు వీలుగా ఇప్పటివరకు విధిస్తూ వస్తున్న రకరకాల పన్నుల స్థానంలో ఒక స్టాండర్డ్ డిడక్షన్ పన్ను విధానాన్ని అవలంబిస్తే బాగుంటుందని 59 శాతం మంది ఉద్యోగులు భావిస్తున్నట్లు సంస్థ నివేదికలో పేర్కొంది. జనవరిలో నిర్వహించిన ఈ సర్వేలో కేవలం ప్రజల అభిప్రాయాలు మాత్రమే కాకుండా వివిధ సంస్థలకు చెందిన సీఎఫ్‌వోలు, సీనియర్ ఆర్థికవేత్తలు అభిప్రాయాలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది.


మ్యూట్‌లో ఆటోప్లే వీడియోలు: క్రోమ్



న్యూఢిల్లీ: గూగుల్ తన క్రోమ్ యూజర్లకు బుధవారం సరికొత్త అప్‌డేట్‌ను తీసుకొచ్చింది. కొత్త కొత్త ఫీచర్లతో ఈ అప్‌డేట్‌ను ప్రవేశపెట్టింది. కొన్ని వెబ్‌సైట్‌లలో ఆటోప్లే అయ్యే వీడియోలకు ఈ అప్‌డేట్ శాశ్వత పరిష్కారం అందిస్తోంది. క్రోమ్ 64 పేరుతో ఈ అప్‌డేట్‌ను ప్రవేశపెట్టింది. ఈ క్రోమ్ 64, వెబ్‌సైట్‌లలో ఆటోప్లే అయ్యే వీడియోలను మ్యూట్‌లో పెట్టుకునే ఫీచర్ పొందుపరించింది. చాలా వెబ్‌సైట్లలో కేవలం యాడ్స్ మాత్రమే కాకుండా.. వీడియోలు కూడా ఆటోప్లే అవుతుంటాయి. అలా ఆ వెబ్‌సైట్లలలో ఆటోప్లే అయ్యే వీడియోలను మ్యూట్‌లో పెట్టుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్ ట్యాబ్ పైన రైట్ క్లిక్ ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం 'మ్యూట్ సైట్' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. దీంతో డీఫాల్ట్‌గానే ఆటోప్లే అయ్యే అన్ని వీడియోలు ఆగిపోతాయని వెర్జ్ రిపోర్టులు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనే గూగుల్ ఈ సమస్యపై చర్చించి, దీనికి పరిష్కారంగా క్రోమ్ 64ను తీసుకొస్తున్నట్టు తెలిపింది. వెబ్‌సైట్‌లలో వచ్చే పాప్-అప్స్‌ను సమస్యపై కూడా గూగుల్ పరిష్కారం తీసుకొచ్చింది. పాప్-అప్స్ అనేవి మూడో వ్యక్తి కంటెంట్ కలిగి ఉన్న కొత్త పేజీలు. క్రోమ్ 64 వెబ్‌సైట్లను ప్రభావితం చేసే మెల్ట్‌డౌన్, స్పెక్టర్ భద్రతా లోపాలకు కూడా పరిష్కారం కనుగొంది.

జీపీఎస్, పానిక్ బటన్ తప్పనిసరి: కేంద్రం

న్యూఢిల్లీ: ఏప్రిల్ 1, 2018లోగా అన్ని ప్రజారవాణా వాహనాలు, ట్యాక్సీలు, బస్సుల్లో జీపీఎస్ పరికరాలు, పానిక్ బటన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రవాణా శాఖ ఆదేశించింది. ఈ మేరకు ఓ ట్వీట్ ద్వారా వెల్లడించింది. గతంలో ఈ నిబంధనలు తీసుకువచ్చినప్పటికీ... కొన్ని రాష్ట్రాలు అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జీపీఎస్, పానిక్ బటన్ ఏర్పాటు చేయడానికి ఇదే తుది గడువని, మళ్లీ పొడిగించబోయేది లేదని స్పష్టం చేసింది. వాహనాల్లో మహిళలపై దాడులు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజా భద్రతను పెంచేందుకు రవాణా శాఖ యోచిస్తోంది. బస్సులు, ట్యాక్సీల్లో జీపీఎస్, పానిక్ బటన్ ఉండటం వల్ల ప్రమాదాలను నివారించే అవకాశం ఉంది. అయితే మూడు చక్రాల వాహనాలు, ఈ-రిక్షాలకు ఈ నిబంధనల నుంచి మినహాయింవు కల్పించింది. ఈ జీపీఎస్, పానిక్ బటన్.. రవాణా శాఖ, పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధానించి ఉంటాయి. ఆపదలో ఉన్న ప్రయాణికులు పానిక్ బటన్ను నొక్కగానే విషయం పోలీసులకు, రవాణాశాఖకు చేరుతుంది.



కేటీఆర్‌కు అపూర్వ గౌరవం

● వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో రాష్ట్ర మంత్రి హోదాలో ప్రసంగం ● కేటీఆర్ ప్రసంగానికి ముగ్ధులైన దేశాధినేతలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ఐటి, పరిశ్రమలు, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు అపూర్వ గౌరవం దక్కింది. సదస్సులో భాగంగా పలు దేశాల ఉప ప్రధానులు, మంత్రులు పాల్గొన్న 'లీవరేజింగ్ డిజిటల్ టు డెలివర్ వ్యాల్యూ టు సొసైటీఅనే' సెషన్‌లో కేటీఆర్ ప్రసంగించారు. మిగతా వారంతా ఆయా దేశాల కేంద్ర ప్రభుత్వాలకు ప్రాతినిథ్యం వహించగా... కేటీఆర్ మాత్రమే రాష్ట్ర మంత్రి. డిజిటల్ తెలంగాణ, ఫైబర్ గ్రిడ్, డిజిటల్ సేవలను ఈ సందర్భంగా వివరించిన మంత్రి.. డిజిటల్ అక్షరాస్యత కోసం చేపట్టిన కార్యక్రమాలను సెషన్‌లో ప్రస్తావించారు. కేటీఆర్ ప్రసంగానికి వివిధ దేశాధినేతలు ముగ్ధులయ్యారు. ఇన్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో డెవలపింగ్ ఆర్డీ ఇన్ ఇండియా అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలోనూ మంత్రి ప్రసంగించారు. పరిశోధనా రంగానికి ప్రాధాన్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా పరిశోధనా, ఉన్నత విద్యాసంస్థలు మరింత చొరవ తీసుకోవాలన్నారు. పరిశోధనానంతర ఫలితాల ఆధారంగా ప్రభుత్వ ప్రోత్సాహకాలుండేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పరిశోధనా సంస్థలే సిలికాన్ వ్యాలీలో గొప్ప విజయాలకు కారణమని, హైదరాబాద్‌లో 50 పరిశోధనా సంస్థలను అనుసంధానిస్తూ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ రిచ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్దకంపెనీల నుంచి కాకుండా అంకురాల నుంచే వస్తాయని మంత్రి కేటీఆర్ అన్నారు. అందుకే ఈ రంగానికి తాము అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పరిశోధనా, అభివృద్ధి రంగాల్లో ఆసక్తి గల కంపెనీలకు తెలంగాణ ఆహ్వానం పలుకుతోందని, టీహబ్, టీవర్క్స్, రిచ్‌లలో భాగస్వాములు అయ్యేందుకు ముందుకు రావాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో పరిశోధన పట్ల ఆసక్తి నెలకొనేలా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రమంత్రి సురేష్ ప్రభు, సేల్స్ ఫోర్స్ సీఈఓ మార్క్ బేనియఫ్, ప్రెసిడెంట్ అమీ వీవర్ తదితరులతోనూ కేటీఆర్ సమావేశమయ్యారు. పవన విద్యుత్ సంస్థ సుజ్లాన్ ఛైర్మన్ తులసి తంతితో సమావేశమైన ఆయన... సౌరవిద్యుత్ ఉత్పాదనలో రాష్ట్రం ముందు వరసలో ఉందని, సౌర-పవన విద్యుత్‌లో మరిన్ని పరిశోధనలు అవసరమని అన్నారు.

69వ గణతంత్ర దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్



(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల శ్రేయస్సు కోసం వినూత్న కార్యక్రమాలుకి అమలు చేస్తూ నూతన పంథాలో ముందుకు వెళ్లుతుందని రాబోయే రోజుల్లో ఇదే ఒరవడిని కొనసాగిస్తుందని రాష్ట్ర గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అవరణలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ పాల్గొన్ని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ తన సందేశాన్ని అందించారు. గవర్నర్ తన ప్రసంగంలో రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తూన్న వివిధ పథకాలు, సంక్షేమ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతపై తన ప్రసంగంలో తెలియజేశారు. గవర్నర్ ముఖ్యంగా తన ప్రసంగంలో రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో తలెత్తిన ఇబ్బందులను అధిగమిస్తూ చేపట్టిన చర్యలను తెలియజేశారు. రాష్ట్ర ప్రజల సంతోష సూచికలను తెలియజేసే విధానాల ద్వారా 80 శాతం మంది ప్రజలు ప్రభుత్వ పథకాలపై తమ సంతోషాన్ని వెలిబుచ్చారన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తూన్న ఆహార భద్రత పై వివరిస్తూ 1.42 కోట్ల బి.పి.యల్ కుటుంబాలకు చేయూతను అందించేందుకు బియ్యం, గోధుమ పిండి, కందిపొప, రాగిపిండి తదితరమైనవి సబ్సీడీపై అందిస్తున్నామని తెలియజేశారు. రూపాయికే కిలోబియ్యం, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న రంజాన్ తోఫా, చంద్రన్న క్రిస్మస్ కానుక పేరుతో ఆయా పండుల సందర్భంగా ఆరు రకాల నిత్యవసర వస్తువులను ఉచితంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. చౌకధరల దుకాణాలలో ఆటోమేషన్‌తో 1525.87 కోట్ల


ప్రజల శ్రేయస్సు కోసం వినూత్న కార్యక్రమాలు

రూపాయలు వ్యయం ఆదా అయ్యిందన్నారు. 201718లో 12.46 లక్షల ఎల్.పి.జి కనెక్షన్‌లు దీపం పథకం క్రింద ఇచ్చామని, దీంతో ఎల్.పి.జి కుటుంబాల సంఖ్య రాష్ట్రంలో 54.39 లక్షలకు చేరిందన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా చంద్రన్న విలేజ్ మాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని వీటిలో తక్కువ ధరకే వినియోగ వస్తువులను మొదటి దశలో 6,500 చౌకధరల దుకాణాలలో అందించే ఏర్పాటు చేశామన్నారు. డా. ఎన్.టి.ఆర్ వైద్యసేవ ద్వారా, 108 అంబులెన్స్‌ల ద్వారా, చంద్రన్న సంచార చికిత్స ద్వారా, పేదవారికి వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. నగరాలలో 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ ఆధ్వర్యంలో 100 శాతం ఓ.డి.ఎఫ్ సాధించేందుకు మార్చి 31, 2018 లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో 10,270 కిలోమీటర్ల రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడంతో పాటు 167 బ్రిడ్జిలను 7,621 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ మిషన్ ద్వారా 179 ప్రాజెక్టులను 3,762 కోట్ల రూపాయలతో వివిధ నగరాలలో చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వెనుబడిన తరగతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. కావు, తెలగ, జలిజ, ఒంటరి కులాలకు 5 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు బి.సిఎఫ్ క్యాటగిరిగా గుర్తిస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం జరిగిందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 1067 హాస్టళ్లు, 188 రెసిడెన్సియల్ స్కూల్స్‌లలో 2.14 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు 75 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా స్టేడియాలు నిర్మించి, రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణానదికి తీసుకువచ్చి కృష్ణా డెల్టా రైతులను, పంటలు కాపాడామన్నారు. రాష్ట్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉద్యానవన పంటల విస్తీర్ణం 40 లక్షల నుంచి కోటి లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో పనిచేస్తూన్నామన్నారు. మత్స్య శాఖలో 33.76 శాతం వృద్ధితో 2017 వ సంవత్సరంలో ప్రగతి సాధించామన్నారు. చేనేత కార్మికులకు 73,368 వృద్ధాప్య ఫించన్లు అందిస్తూ 65 సంవత్సరాలుగా ఉన్న అర్హత వయస్సును 50 సంవత్సరాలకు తగ్గించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అందిస్తూ వారి ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చంద్రన్న బీమా క్రింద 2.46 కోట్ల మంది ప్రజలకు ఇన్యూరెన్స్ మరియు యాక్సిడెంట్ ఇన్యూరెన్స్ కల్పించడం జరిగిందన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా క్రింద పెన్షన్‌లను నెలకు 1,000 మరియు 1,500 రూపాయలు 45.39 లక్షల మంది ప్రజలకి అందిస్తున్నామన్నారు. చిన్న, మధ్య తరహా రైతులకు రూ.10.24 కోట్ల రివాల్వింగ్ ఫండ్గ అందించామన్నారు. కావు కార్పొరేషన్ ద్వారా 56,865 మందికి రూ.396 కోట్లతో స్వయం ఉపాధి పథకం అమలు చేశామన్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేని వారికి ఎన్.టి.ఆర్ హౌసింగ్ ప్రోగ్రామ్ ద్వారా 7.62 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతిస్తూ రూ.12,924 కోట్లతో చేపట్టడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని నిరుపేదలకు 16 లక్షల గృహాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మహాత్మాగాంధీ నేషనల్ గ్యారంటీ స్కీమ్ ద్వారా 13 జిల్లాలలో 12,947 హ్యాబిటేషన్స్ చేపట్టామన్నారు. వాటర్ గ్రిడ్ల ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 1340 గ్రామ పంచాయతీలలో 2,366.70 కిలోమీటర్ల పొడవుతో అండర్ గ్రౌండ్గ డ్రైనేజీ నిర్మాణం చేపట్టామన్నారు. 6 వాటర్ సప్లయ్ ప్రాజెక్ట్స్ ను విజయనగరం, కాకినాడ, మార్కాపురం, బద్వేల్, గుంటూరు, అనంతపురంలలో రూ.1046.52 కోట్లతో ప్రారంభించి పనులు 2018 మార్చి నాటికి పూర్తవుతాయన్నారు. నాన్‌అమృత్ టౌన్స్ పథకంలో భాగంగా రూ.3,577.92 కోట్లతో రాష్ట్రంలో వాటర్ సప్లయ్ కల్పిస్తున్నామన్నారు.

మొదటి పేజీ తరువాయి

అంబరానికి గణతంత్ర సంబరం







విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. సైన్యానికి చెందిన టీ-90 ట్యాంకులు, బ్రహ్మోస్ మిసైల్స్, ఆకాశ్ వెపన్ సిస్టమ్లతో పాటు 113 మంది మహిళలతో కూడిన 'సీమా భవానీ' పరేడ్‌లో కదులుతున్న వేళ ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. బైకులపై జవాన్లు చేసిన విన్యాసాలు కూడా ఆకర్షించాయి.

కాగా, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఒకింత ఉద్వేగం చెందారు. తాను ధరించిన కళ్లజోడు తీసి చెమ్మగిల్లిన తన కళ్లను కర్చీఫ్‌తో తుడుచుకున్న దృశ్యం ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిగింది. అత్యున్నత సేవా పురస్కారమైన అశోక చక్ర అవార్డును ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోని ప్రత్యేక ఫోర్స్ గరుడ్ కమాండోకు చెందిన కార్పొరల్ జ్యోతి ప్రకాశ్ నిరాలా కుటుంబానికి అందజేసే సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. జ్యోతి ప్రకాశ్ నిరాలా భార్య సుష్మా, ఆయన తల్లి మాల్తీ దేవికి ఈ పురస్కారాన్ని అందజేసే సమయంలో రామ్ నాథ్ కోవింద్ కళ్లు చెమ్మగిల్లాయి. కాగా, జమ్మూ కాశ్మీర్‌లో గత ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు టెర్ర రిస్టులను జ్యోతి ప్రకాశ్ నిరాలా హతమార్చారు. పరస్పరం కాల్పుల నేపథ్యంలో జ్యోతి ప్రకాశ్ నిరాలా శరీరంలో బుల్లెట్లు దిగినా వెనుకడుగు వేయకుండా ధైర్యసాహసాలను ప్రదర్శించి పోరాడి భద్రతా దళాలకు విజయాన్ని అందించారు. వీరమరణం పొందిన జ్యోతి ప్రకాశ్ నిరాలాకు అశోక చక్ర అత్యున్నత సేవా పురస్కారాన్ని ప్రకటించింది. జ్యోతి ప్రకాశ్ నిరాలా బీహార్ కు చెందిన వ్యక్తి. 2005లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోకి ఆయన ప్రవేశించారు.

రాహుల్‌కు అవమానంపై కాంగ్రెస్ ఫైర్ : రిపబ్లిక్ దినోత్సవ పరేడ్‌కు హాజరైన కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరవ వరసలో తనకు కేటాయించిన సీట్లో కూర్చున్నారు. అయితే సీటు వివాదంపై కాంగ్రెస్ మరోసారి మోడీ సర్కార్‌పై విరుచుకుపడింది. ప్రభుత్వం సంప్రదాయాన్ని పక్కన పెట్టి చవకబారు రాజకీయాలకు దిగుతోందని విమర్శించింది. రాహుల్‌కు ముందు వరుసలో సీటు కేటాయించకుండా ప్రభుత్వం చౌకబారు ఎత్తుగడలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సూర్జేవాలా వ్యాఖ్యానించారు. గతంలో ఏఐసీసీ అధినేత్రిగా సోనియా గాంధీ రిపబ్లిక దినోత్సవ పరేడ్‌లో ముందు వరుసలో కూర్చునేవారని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాహుల్‌ను ఉద్దేశపూర్వకంగానే ఆరవ వరసలో కూర్చోపెట్టారని, ప్రభుత్వ అభిమతమేదైనా తమకు మాత్రం రిపబ్లిక్ డే వేడుకలే ప్రధానమని చెప్పుకొచ్చిన సూర్జేవాలా రిపబ్లిక్ డే వేడుకల్లో సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ పక్కన కూర్చున రాహుల్ ఫోటోను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ముందు వరుసలో మాజీ ప్రధానులు హెచ్‌డి దేవెగౌడ, మన్మోహన్ సింగ్ కూర్చున్నారు.

పాక్‌కు షాక్! : 'ఇక మీ స్వీట్లు మాకొద్దు'

సరిహద్దు వద్ద స్వీట్లు పంచుకుంటున్న భారత్, పాక్ బలగాలు

అటారి (వాఘా సరిహద్దు) : పాకిస్తాన్ రేంజర్లకు భారత సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్) జవాన్లు షాకిచ్చారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాక్ రేంజర్లు ఆఫర్ చేసిన తీపి తినుబండారాలను తీసుకునేందుకు నిరాకరించాయి. సరిహద్దు వెంట ఆక్రమణ చర్యలకు, దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ రూపంలో నిరసన తెలిపాయి. అదే సమయంలో బంగ్లాదేశ్ బలగాలతో మాత్రం స్వీట్లు పంచుకున్నాయి. ప్రతి గణతంత్ర దినోత్సవానికి, స్వాతంత్ర్య దినోత్సవానికి సరిహద్దు వద్ద ఉన్న గేట్లను ఓసారి ఓపెన్ చేసి ఇరు దేశాలకు చెందిన సైనికులు గౌరవ వందనం చేసుకోవడంతో పాటు స్వీట్లు కూడా పంచుకుంటారు. కొన్ని పండుగల సమయాల్లో ప్రత్యేకంగా స్వీట్లు పంచుకుంటారు. అంతకు ముందు ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ రోజుల్లో మాత్రం మంచి సహకారం, దయాగుణం ప్రదర్శిస్తారు. కానీ, ఈ సారి మాత్రం ఆ సంప్రదాయానికి బ్రేక్ పడింది. అందుకు పాక్ కారణమైంది. 'రెండు దేశాల మధ్య ఎలాంటి సమస్యా లేనట్లయితే, ఉద్రిక్త పరిస్థితులు లేనట్లయితే శుభాకాంక్షలు చెప్పుకునేవాళ్లం. స్వీట్లు తీసుకునేవాళ్లం. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు' అని బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఇటీవల పాక్ రేంజర్లు నిత్యం సరిహద్దులోని గ్రామాలపై దాడులకు పాల్పడుతుండడమే కాకుండా సైనికులపై కూడా కాల్పులు జరుపుతున్న విషయం తెలిసిందే.

సియోల్‌లోని ఓ ఆసుపత్రిలో ఘోర అగ్ని ప్రమాదం

- **41 మంది సజీవ దహనం ● మరి 80 మందికి గాయాలు**
- **క్షతగాత్రులను మరో ఆసుపత్రికి తరలించిన రెస్క్యూ సిబ్బంది**
- **అగ్ని ప్రమాదం సమయంలో ఆసుపత్రిలో సుమారు 200 మంది**



సియోల్ : దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లోని సెజాంగ్ ఆసుపత్రిలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, మరి 80 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటనతో ఆసుపత్రి ప్రాంతంలో దట్టంగా పొగలు అలముకున్నాయి. ఆసుపత్రిలోని మొదటి, రెండవ అంతస్తుల్లో ఉన్న వారే బాధితుల్లో ఎక్కువ మంది ఉన్నారని అక్కడి అధికారులు చెప్పారు. గాయపడిన వారిని రెస్క్యూ సిబ్బంది మరో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో ఆ ఆసుపత్రిలో సుమారు 200 మంది ఉన్నారని అక్కడి అధికారులు చెప్పారు. అగ్ని ప్రమాదం జరుగుతోందని అరుస్తూ, ఓ నర్సు అందరినీ అలర్ట్ చేయడంతో కొంత మంది అత్యవసర ద్వారాల ద్వారా బయటకు పరుగెత్తి ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు. నెల రోజుల క్రితం దక్షిణ కొరియాలోని ఓ ఫిట్‌నెస్ క్లబ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుని 29 మంది మృతి చెందిన ఘటన మరవక ముందే ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.

దళిత తేజం-తెలుగుదేశం



సైతం పక్కదోవ పట్టించారన్నారు. దళితుల కోసం అప్పటి ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి వారికి పంపిణీ చేయలేదన్నారు. కానీ 10 సంవత్సరాల తరువాత ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఖర్చు చేసి భూములు కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. దేశంలోనే దళితులకు 75 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం మ్రాతమే. కులాంతర వివాహాలకు రూ.50వేలు, వివాహాలకు చంద్రన్న పెళ్లి కానుక కింద 40వేలు పంపిణీ చేస్తున్నామన్నారు. దళితుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తున్నారు. 9500 కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్‌కు కేటాయించి పూర్తిగా ఖర్చు చేస్తున్నామన్నారు. దళిత తేజం, తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు ఇది ఒక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం ఈ రోజు నా జన్మ ధన్యమయ్యిందన్నారు. రిపబ్లిక్ డే రోజు ఈ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ ఒకటే చెప్పారు బడుగు బలహీన వర్గాల వారే పార్టీకి పునాది అని, నాకు అంబేద్కర్ స్ఫూర్తి, జగ్జీవన్ రావుతో కలిసి పనిచేసింది మన నాయకుడు ఎన్టీఆర్, అంతకుముందు ఎవ్వరు కూడా అంబేద్కర్‌ను, జగ్జీవన్‌రావుని గౌరవించలేదన్నారు. నాయకులకు సరైన గుర్తింపు కూడా ఇవ్వలేదు, జగ్జీవన్‌రావుకి భారత రత్న ఇచ్చింది ఎన్డీయే ప్రభుత్వం తప్పా కాంగ్రెస్ కాదు-బాలయోగిని లోక్ సభ స్పీకర్‌ను చేశామన్నారు. మొట్ట మొదటిసారి ఆర్థిక శాఖ మంత్రిగా మహేంద్రనాథ్‌ని తెలుగుదేశం పెట్టిందన్నారు. షెడ్యూల్డ్ కులాలకు న్యాయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం మ్రాతమే, షెడ్యూల్డ్ కులాల కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. దళితులు ఐక్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త దళితుల నాయకత్వంలో ముందుకెళ్లాలన్నారు. మన జీవితాలకు వెలుగునిచ్చింది అంబేద్కర్. దళితులు అన్నిరంగాల్లో ఎదిగేంతవరకు నేను అండగా ఉంటానన్నారు. దళితులకు రిజర్వేషన్లు ఎన్టీఆర్ కల్పించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను కూడా మూసివేసిన ఘనత ఆ నాయకులదన్నారు. చంద్రన్న పెళ్లి కానుక ద్వారా రూ.40 వేలు సహాయం చేస్తామన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులన్ని పూర్తిచేశామన్నారు. రూ. 9500 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకోచ్చామన్నారు. దళిత పిల్లల పోటీ పరీక్షలకు సహాయం చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 20 మంది చొప్పున ప్రతినిధులు ఉంటారన్నారు అంబేద్కర్ స్మ తివనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్సీ పిల్లలను పారిశ్రామికవేత్తలుగా చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. దళితుల్లో ఐక్యత పెంచుతామన్నారు. ఎక్కడ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నామన్నారు సీఎం.

నేడు పవన్ అనంతపురం పర్యటన



(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి) : శనివారం నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అనంతపురం జిల్లాలో కరువు యాత్ర పేరుతో మూడు రోజులు పర్యటించనున్నారు. జిల్లాలో కరువుపై అధ్యయనం చేయనున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రేపు మధ్యాహ్నం అనంతపురం జిల్లా గుత్తి రోడ్డులో జనసేన కార్యాలయానికి భూమిపూజ చేస్తారు. తర్వాత నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. అనంతరం గుత్తిలోని కే.టి.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే 'సీమ కరువుకు పరిష్కార మార్గాలు' అనే అంశంపై రైతులు, వ్యవసాయ, నీటిపారుదల నిపుణులతో చర్చలు జరుపుతారు. 28న కదిరిలో పవన్ పర్యటిస్తారు. ముందుగా అక్కడ నర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. తర్వాత పుట్టపర్తికి ప్రయాణమవుతారు. హనుమాన్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం పుట్టపర్తి చేరుకుని సత్యసాయి మందిరం, మంచినీటి పథకం, ఆస్పత్రిని సందర్శిస్తారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 29న ధర్మవరానికి వెళతారు. అక్కడ చేనేత కార్మికులతో మాట్లాడతారు. తర్వాత హిందూపురం వెళతారు. జనసేన కార్యకర్తలతో సమావేశం అవుతారు. సాయంత్రం చిక్బళ్లాపూర్‌కు వెళతారు. అక్కడ సి.వి.వి. ఇనిస్టిట్యూట్‌ను సందర్శించిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరతారు.

న్యాయం ఇంకెంతదూరం?

తెలంగాణాలో ముస్లిం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ బీసీల రిజర్వేషన్లపై నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏపీలో కాపులకు రిజర్వేషన్లు అమలు చేస్తే సహించేది లేదని ఇదివరకే బీసీలు తేల్చి చెప్పారు. ఇక తెలంగాణాలో బీసీల జనా భా లెక్కల సేకరణలో అధికారులు వివరా లను సేకరిస్తున్నారని, త్వరలోనే రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ప్రభు త్వం జాప్యం చేస్తోంది. అగ్రవర్ణాల పాలకుల కుట్రల ఫలితంగానే 70ఏళ్ల స్వతంత్ర్య భారతంలో రాజకీయంగా బీసీలు ఎదగలేక పోతున్నారని బీసీ నేతలు ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆ బిల్లును ఆమోదించే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేయాలని, రాజకీయాలకు అతీతంగా తమ హక్కుల సాధనకోసం ఐక్యంగా కదలి రావాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. జనాభాలో 59శాతం ఉన్న బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 59శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ముస్లీం మైనార్టీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిన సర్కార్, తమను పట్టించుకోవడం లేదని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్లు పెంచాలన్న తమ డిమాండ్‌ను సాధించేందుకు బీసీలు ఆందోళనకు శ్రీకారం చుట్టబోతున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జనాభా ధామాషాప్రకారం రిజర్వేషన్లు పెంచాల్సిందేనంటూ డిమాండ్ చేస్తున్నారు. బీసీల డిమాండ్ న్యాయబద్ధంగా ఉండడంతో రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు సైతం మద్దతు ప్రకటించడంతో పాటు ఆందోళనకు సంఘీభావం ప్రకటించాయి. ఇందులో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ర్యాగ కృష్ణయ్య ఆధ్వర్యంలో 14 బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు పెద్ద ఎత్తున సర్కార్‌పై ఒత్తిడి తీసుకరావాలని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు గుజ్జ కృష్ణ, డాక్టర్ ర్యాగ అరుణ్, నీల వెంకటేశ్ తదితరులతో కలిసి కృష్ణయ్య మాట్లాడారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టేలా తెలుగు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సైతం బీసీల డిమాండ్లను ఆమోదించే దిశగా యోచిస్తున్నారని, ఇదే అనువైన సమయమని ఆయన తెలుగు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. బీసీ బిల్లుకోసం నవంబర్ నెలలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని ఆయన వెల్లడించారు. అయితే రాష్ట్రంలో ముస్లింలకు,



ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ప్రభుత్వానికి బీసీలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. సమగ్ర సర్వేలో బీసీ జనాభా లెక్కలు 56శాతంగా తేలిందని, అందువల్ల బీసీల రిజర్వేషన్లు పెంచాలని, న్యాయపరమైన వివాదాలు కూడా రావని సూచించారు. తమిళనాడులో 70, కర్ణాటకలో 69శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇటీవల సుప్రీం కోర్టు బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించవచ్చునని ఉత్తరప్రదేశ్‌కు సంబంధించిన ఒక కేసులో కీలక తీర్పు చెప్పిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం, సుప్రీం కోర్టు, మండల్ కమిషన్, వివిధ బిసి కమిషన్లు బీసీ జాబితాలో కలుపే కులాలకు రెండు పారామీటర్లు నిర్ణయించారని తెలిపారు. బీసీల హక్కులను కాపాడుకునేందుకు పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదింప జేసే విధంగా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని కృష్ణయ్య వెల్లడించారు.

తుపాను భవనాల నిర్వహణకు రూ.2.50కోట్లు విడుదల



అమరావతి, సూర్య బ్యూరో : రాష్ట్ర పరిధిలో సముద్ర తీరప్రాంతంలోని బహుళార్థ సాధక (మల్టీపర్పస్) తుపాను భవనాల నిర్వహణకు ప్రభుత్వం మూడో త్రైమాసికం కింద రూ.2.50కోట్లు విడుదల చేసింది. నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్టు కింద స్టేట్ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ ద్వారా ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు విపత్తు నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

కొలువుల భర్తీపై మంత్రి ఆరా



అనంతపురం,సూర్యబ్యూరో: స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీ విషయంలో ఏం జరిగింది? అనర్హులకు పోస్టులు ఇచ్చారా? ప్రతిభావంతులకు ఎందుకు ఇవ్వలేదు? దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదిక పంపండి... అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ వీరపాండియన్‌కు ఫోన్ చేసి ఈవిధంగా నిర్దేశించినట్లు తెలిసింది.

జిల్లాలో వైద్య విధాన పరిషత్తు ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల ఎంపిక ప్రక్రియలో గందరగోళం ఏర్పడటానికి కారణం ఏంటి? ప్రతిభ, రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించడంలో ఏవైనా లోపాలు, పొరపాట్లు జరిగాయా అని ఆరా తీశారు.

ఖమ్మం కాంగ్రెస్‌లో టిక్కెట్ల లొల్లి

- ఖమ్మం అసెంబ్లీకి ఇప్పటికే నలుగురు
- నామినేషన్ల నాటికి మరెందరో
- రేణుకచుట్టూ పోట్ల, మానుకొండలు
- తనకే కావాలంటున్న సుధాకర్‌రెడ్డి
- తనకే టిక్కెట్ అన్న ధీమాతో గాయత్రి రవి





(మేజర్‌న్యూస్ బ్యూరో–ఖమ్మం): ఎన్నికల ఈ సంవత్సరం చివరల్లో ఐదు నెలల ముందుగానే వచ్చే ఆవకాశం ఉందని కాంగ్రెస్ నేతలే ప్రచారం చేస్తుండటంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఖమ్మం అసెంబ్లీకి టిక్కెట్ల లొల్లి ప్రారంభమైంది. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా నియోజకవర్గాల్లో పోటీచేసే వారి జాబితాలు సిద్ధం అవుతున్నాయి. ప్రధానంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్ కోసం ఇప్పటికే నలుగురు పోటీపడుతున్నారు. ఇందులో ఏవరిని టిక్కెట్ వరిస్తుందో , మరేంతమంది రానున్నారోననే ఆశక్తి నెలకొన్నది. నామినేషన్లు నాటికి మరి కొంతమంది వచ్చే ఆవకాశం లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాజ్యసభ సభ్యురాలు రేణాకాచౌదరి చూట్టు ఇప్పటికే ఇద్దరు తమకు టిక్కెట్ కావాలని తిరుగుతున్నారు. వారిద్దరు కమ్మ సామాజికవర్గానికి చెందినవారు కావటం గమనార్హం. ఢిల్లీ స్థాయిలో పరిచయాలు ఉండి ఎఐసిసి కార్యద ర్శిగా పనిచేసిన ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఖమ్మం అసెంబ్లీ ఆశిస్తున్నారు. ఆయన పట్టు పడితే ఆయనకే టిక్కెట్ దక్కే ఆవకాశం ఉంటుందని ఒక సీనియర్ కాంగ్రెస్ అభిప్రాయపడ్డారు. దీంతో ఖమ్మం అసెంబ్లీ రాజకీయాలు గమ్మత్తుగా మారాయి. ఎవరికి వారే టిక్కెట్ తమకే వస్తుందనే దీమాతో ఉండగా అధిష్టానం మాత్రం రహస్యసర్వేలు చేయిస్తున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్నప్పటికి సరైన నాయకుడులేడు. ఉన్న నేతలు తలో దారిలో ఉన్నారు. కలిసినప్పుడు నవ్వకుంటారు. వర్గాలు లేవని చెబుతారు. కాని ఎవరి దారి వారిదే అన్న చందంగా ఉంది. ఖమ్మం నియోజకవర్గంలో 2014లో కాంగ్రెస్ తరుపున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచిన పువ్వాడ అజయ్‌కుమార్ అధికార టిఆర్‌యస్ పార్టీలో చేరారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 10 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ తరుపున గెలిచినప్పటికి వారిలో 7గురు టిఆర్‌యస్‌లో చేరారు. దీంతో ఖమ్మంలో కాంగ్రెస్ పరిస్థితి దారుణంగా తయారైంది. కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు లేకుండా పోయాడు. ఎమ్మెల్యే పార్టీని మారిన తరువాత నియోజకవర్గానికి ఇన్‌చార్జీని నియమించాల్సి ఉన్నప్పటికి అదిజరగలేదు. దీంతో తాడు బొంగరం లేని చందంగా ఖమ్మం నియోజకవర్గం ఉంది. అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా టిఆర్‌యస్‌లో చేరారు. దీంతో దిక్కుదివానంలేనిదిగా తయారైంది. జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు ఐతం సత్యం జిల్లా కేంద్రంలో ఉంటున్నప్పటికి ఆయన డైనమిక్ లేడనే అభిప్రాయాలు ఉన్నాయి.కాకపోతే గతంలో ఏకాంగ్రెస్ అధ్యక్షుడు లేని విధంగా ప్రతిరోజు కాంగ్రెస్ కార్యాలయానికి వస్తున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో ఉన్న అర్బన్ మండలంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మానుకొండ రాధాకిషోర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చేసినప్పటికి ఆయన పట్టణంలో కార్యకర్తలను పట్టించుకున్న దాఖలాలు లేవు. గతంలో మాజీ మంత్రి దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి అనుచ రుడిగా ఉండి ఆయన మరణానంతరం రేణుకాచౌదరి చెంతచేరారు. ఆయన ఖమ్మం టిక్కెట్ ఆశిస్తున్నారు. రాధాకిషోర్ ఉండగానే అదే సామాజికవర్గానికి చెందిన పోట్ల నాగేశ్వరరావు టిఆర్‌యస్‌కు గుడ్ బైచెప్పి కాంగ్రెస్ పార్టీలో ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ సమక్షంలో చేరారు. ఎఐసిసి కార్యదర్శిగా పనిచేసి కాంగ్రెస్ జెండాను నమ్ముకున్న సుధాకర్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉంటూ తరుచూ ఖమ్మం వస్తున్నప్పటికి ఖమ్మంలోసమస్యలపై అంతంత మాత్రంగానే స్పందిస్తుంటారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇక్కడ వచ్చి తరుచు ప్రెస్ మీట్లు పెట్టడం చేస్తుంటారు. ఇక గాయత్రి రవిగా పేరున్న వద్దిరాజు రవిచంద్ర ఈ సారి ఖమ్మం అసెంబ్లీకి లేదా పార్లమెంట్‌కు పోటిచేయాలనే ఆశక్తిని కనబరుస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్‌కు పోటిచేసేందుకు పావులు కదిపారు. కాంగ్రెస్ ,సిపిఐ పొత్తులో బాగంగా ఖమ్మం పార్లమెంట్ సీటును సిపిఐకి కేటాయించటంతో ఆ పార్టీకి చెందిన డాక్టర్ కె.నారాయణ ఇక్కడ నుంచి పోటీచేశారు. ఈసారి ఎన్నికల్లోనూ సిపిఐ, కాంగ్రెస్ ఎన్నికల పొత్తు ఉండే ఆవకాశం ఉంది. ఈ సారి ఖమ్మం పార్లమెంట్‌ను సిపిఐకి ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్దంగా లేదు. ఖమ్మం పార్లమెంట్ నుంచి రేణుకాచౌదరి పోటీచేసేందుకు సిద్దపడుతుండగా తనకు కాంగ్రెస్ ఆవకాశం కల్పిస్తే పోటీచేస్తానని గాయత్రి రవి చెబుతున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అద్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోనూ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పటికే ఆయన పోటికి పావులు కదుపుతున్నారు. బిసి వర్గాల్లో ఆయనకు మంచి పట్టు ఉంది. ఆయను టిఆర్‌యస్‌లో చేరాలనే వత్తిడి జరుగుతున్నట్లు తెలుస్తుంది. తనకు ఖమ్మం అసెంబ్లీ టిక్కెట్ ఇస్తే చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఖమ్మం సిట్టింగ్ శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ ఉన్నందున టిఆర్‌యస్ అందుకు సిద్దంగా లేదు. ఖమ్మం కాంగ్రెస్ వర్గ తగాదాల్లో చివరి నిమిషం వరకు ఏవరికి టిక్కెట్ వస్తుందో చెప్పలేని పరిస్థితి . పోట్ల నాగేశ్వరావు టిఆర్‌యస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సందర్బంగా కాంగ్రెస్‌లోని భట్టి,సుధాకర్‌రెడ్డి వర్గాలకు చెప్పకుండానే నేరుగా రేణుకాచౌదరి ద్వారా చేరటం మిగతా వారికి మింగుడు పడటంలేదు. ప్రధానంగా టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్న భట్టికి చెప్పకుండానే చేరిటం కొంత వివాదానికి దారి తీసింది. కొంత మంది కాంగ్రెస్ నాయకులు జిల్లా కమిటీలకు తెలియకుండానే నేరుగా ఎఐసిసి, పిసిసి ద్వారా పార్టీలో చేరటంపై స్థానిక నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

అచ్చెన్నాయుడికి ఇదే నా వార్నింగ్



హైదరాబాద్,సూర్యబ్యూరో: తాను పూటకో మాట మాట్లాడుతున్నానని విమర్శ లు గుప్పించిన ఆంధ్రప్రదేశ్ మంత్రి అచ్చెన్నాయుడిపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు తీవ్రంగా మండిపడ్డారు.శుక్రవారం ఆయన వ్యాఖ్యలను ఖండించిన విష్ణు కుమార్ రాజు, తాను ఎప్పుడు మాట మార్చానో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ తాను ఒకే మాటపై నిలబడే వ్యక్తినని, వ్యక్తిగత దూషణ లు, ఆరోపణలకు దిగేముందు ఒకటికి రెండుసార్లు నిజానిజాలను నిర్ధారించు కోవాలని ఆయనకు వార్నింగ్ ఇస్తున్నానని అన్నారు.ఒకరి వ్యక్తిత్వంపై విమర్శించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి వుంటుం దని, కానీ అచ్చెన్నాయుడు బాధ్యతా రాహిత్యాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. నీతి, నిజాయతీలతో కూడిన రాజకీయాలను మాత్రమే తాను చేస్తానని, ఆ సంగతిని అచ్చెన్నాయుడికి గుర్తు చేస్తున్నానని అన్నారు.

తుళ్లూరులోనూ బసవతారకం ఆస్పత్రి

సినీ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ



హైదరాబాద్,సూర్యబ్యూరో: తెలుగు ప్రజలందరికీ బసవతారకం ఇండో అమెరికన్ ఆస్పత్రి తరవున ఆస్పత్రి ఛైర్మన్, సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 69వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ జెండా ముందు ప్రజలంతా సమానమే అని చిన్నా పెద్దా తేడా లేదన్నారు. ఉన్నది నలుగురికి పంచాలన్న ఉద్దేశంతోనే క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకి సహాయం చేసేందుకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి , రీసెర్చ్ సెంటర్‌ని ప్రారంభించామన్నారు. వచ్చే నెలలో ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరు ప్రాంతంలోనూ బసవతారకం ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్టు బాలకృష్ణ ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం 15ఎకరాల భూమిని కేటాయించిందన్న ఆయన తమకు ఎంతగానో సహకరిస్తున్న ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు

ప్రతి పల్లెకు రుణపడి ఉంటా : మంత్రి దేవినేని ఉమా



నందిగామ : దళిత తేజం ద్వారా దళితుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిష్కరిస్తున్నారనిరాష్ట్ర హోంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని 7వ వార్డులోని దళిత వాడల్లో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో కలిసి దళిత తేజం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా దళితులతో కలిసి సహాఫంక్తి భోజనం చేశారు. అనంతరం హోంమంత్రి చినరాజప్ప దళితులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దళిత తేజం కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. దళితుల సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. దళితుల అభ్యున్నతికి ఎస్‌సి, ఎస్‌టి కార్పోరేషన్ ఏర్పాటుతో ప్రజలకు అనేక సౌకర్యాలను కల్పిస్తూ వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వం దోహద పడుతుందని చెప్పారు. దళితులు పిల్లల చదువులను పూర్తిగా ప్రభుత్వం భరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దూర విద్య కొరకు ఒక్కొక్క విద్యార్థికి రూ.10 లక్షలను కార్పోరేషన్ ద్వారా అందించటం జరుగుతుందని తెలిపారు. అలాగే ఫించన్లను, కాలనీల అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయించటం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో సుమారు 13 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 3.50 లక్షలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మరుగుదోడ్ల నిర్మాణం 100 శాతం పూర్తయిందని చెప్పారు. కాలనీ ప్రాంతాల్లో కూడా మరుగుదోడ్లను వాడేలా అవగాహన సదస్సులు కూడా పెడుతున్నామని పేర్కొన్నారు. తొలుత మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు తాను రుణ పడి ఉంటానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ దారులు పంట పొలాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దాని కోసం వీలైనన్ని ఎత్తిపోతల పథకాలను ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. కృష్ణాజిల్లాలోనే రూ.170 కోట్లతో ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి కోట్లతో ఎత్తిపోతల పథకాలను నిర్మించి, రైతులకు పంటలకు నీళ్లు అందిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. స్వర్గీయ దేవినేని వెంకట రమణ, తంగిరాల ప్రభాకరరావుల సేవలను గుర్తు చేశారు. దళిత తేజం ద్వారా ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకునేందుకు,ఎంఎల్‌ఏలు నాయకులు దళితులకు దగ్గర కావాలని కోరారు. చంద్రబాబు ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు. పదవులు పొందిన వారు కష్ట పడి పని చేయాలని, లేని పక్షంలో వారంతటికీ వారే తప్పుకోవాలని సూచించారు. నీటి సంఘాల అధ్యక్షులు కూడా పదవులు పొంది కూర్చొంటే చూస్తూ ఊరుకోనని, ఎటువంటి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని నాయకులకు హెచ్చరించారు. సుబాబులు ఎస్‌పిఎం కంపెనీ బాదిత రైతులకు వారం రోజుల్లో 75 శాతం బకాయిలు రైతులు ఎకౌంట్లలో జమ చేస్తామని, మిగిలిన 25 శాతం కంపెనీపై ఉన్న కేసులు పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని, దాని ద్వారా త్వరితగతిన రైతులకు బకాయిలు చెల్లించేలా చూస్తామని వివరించారు. 1997లో అప్పటి మంత్రి దేవినేని రమణ హయాంలో, అప్పటి హోంమంత్రి మాదవరెడ్డితో నందిగామ డిఎస్‌పి కార్యాలయం ప్రారంభించ సమయంలో, నందిగామ పట్టణ పోలీసుస్టేషన్ భవనం మంజూరు చేయాలని కోరగా, ప్రస్థుత హోం మంత్రి నిమ్మకాయల రాజప్పతో 20 సంవత్సరాల తర్వాత ప్రారంభించు కోవటం అభినందనీయం అని అన్నారు.

నందిగామ ఎంఎల్‌ఏ సౌమ్య మాట్లాడుతూ నందిగామకు 67 లక్షలతో నూతన పోలీసు భవనం నిర్మించుకోవటంతో పాటు, నియోజకవర్గానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటూ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి కొరకు ఎనలేని కృషిచేస్తున్న మంత్రి దేవినేని ఉమా కృషి మరవలేనిదని అన్నారు. పోలీసులకు వాహనాలు , క్వార్టర్స్ నిర్మాణాలు, సిబ్బంది కొరత భర్తీ చేయాలని హోంమంత్రి రాజప్పను కోరారు. ఈ కార్యక్రమంలో .జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, పోలీసు హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ నాగుల్ మీరా, ఎస్‌పి సర్వశ్రేష్టి త్రిపాఠి, డిఎస్‌పి టి.రాధేష్ మురళీ, యార్డు ఛైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మినారాయణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ వై.పద్మావతి, జడ్పిటిసిలు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, కావుకార్పోరేషన్ వడ్డేల్లి సాంబశివరావు, వైస్ ఛైర్ పర్సన్ వడ్డేల్లి అశోకకుమారి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ ఖాజా, గాడిపర్తి రామకృష్ణ, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, పోలీసు అధికారులు తదితరులు ప్గొన్నారు.

నందిగామ గాంధీ సెంటరులో మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలామ్ విగ్రహానికి హోం మంత్రి చినరాజప్ప, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్యలు శంకుస్థాపన చేశారు. పారుపల్లి మురళీ ఇంటికి వెళ్లికి హోంమంత్రి తేనేటి విందును ఆవిష్కరించారు.

'దళితుల బాగుకోసం శ్రమిస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే'



అమరావతి,సూర్యబ్యూరో: దళితుల బాగు కోసం శ్రమిస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. దళితతేజం- తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే దళితుల జీతాలు బాగు పడ్డాయన్నారు. దళితుల అభివృద్ధి కోసం టీడీపీ ఎనలేని కృషి చేస్తుందని ఆయన తెలిపారు. పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూసిందని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు.

బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

గుంటూరు, సూర్య బ్యూరో : బైబిల్ మిషన్ మహోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 27 నుంచి మూడురోజుల పాటు జరిగే 80వ మహోత్సవాలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న సువిశాల ప్రాంగణం ముస్తాబవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది క్రైస్తవ భక్తులు తరలిరానున్న నేపథ్యంలో సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో గతంలో కంటే ఈ ఏడాది విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. హైవే నుంచి మహోత్సవాలకు చేరుకునేందుకు నాలుగు మార్గాలను ఏర్పాటు చేశారు. బస్సు మార్గంలో వచ్చేవారు నేరుగా మహోత్సవ ప్రాంగణంలో దిగేందుకు ఏర్పాట్లు చేశారు. రైలు మార్గం నుంచి వచ్చే వారు నాగార్జున రైల్వే హాల్ట్ వద్ద దిగి నడక మార్గాన బైబిల్ మిషన్ వెనుక మార్గం నుంచి లోపలికి ప్రవేశించవచ్చు. పోలీస్, అగ్నిమాపక, మెడికల్ అండ్ హెల్త్ వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శిబిరాలను నెలకొల్పనున్నామని మహాసభల కన్వీనర్ శామ్యూల్ కిరణ్ తెలిపారు. బైబిల్ మిషన్ మహోత్సవాల్లో పాల్గొనే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, లక్షలాది మంది భక్తులకు ఉచితంగా భోజన, వసతి సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. భక్తులకు సహాయ సహకారాలతోనే మహోత్సవాలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు క్రైస్తవ పండుగగా భావించి మహోత్సవాల్లో పాల్గొని ప్రభువు ఆశీస్సులు పొందాలని తెలిపారు.

దుర్గగుడి వైదిక కమిటీ మార్పు



విజయవాడ, సూర్య బ్యూరో : దుర్గగుడిలో ప్రక్షాళన ప్రారంభమైంది. దేవాదాయ కమిషనర్ వై.వి అనురాధ ఇన్‌చార్జి ఈవోగా భాధ్యతలను స్వీకరించిన తరువాత ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా వైదిక కమిటీని మారుస్తామని, ఇంతమంది ఎందుకని కూడా ఆమె నేరుగా అర్చకులతో సమాశంలో కూడా ప్రస్తావించారు. దీంతో వైదిక కమిటీని మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పదిమంది ఉన్న వైదిక కమిటీని ఐదుగురికే పరిమితం చేశారు. తాజాగా కమిటీలో మల్లేశ్వరాలయం ప్రధాన అర్చకుడు మల్లేశ్వరశాస్త్రికి చోటు కల్పించారు. ఈయనతో పాటుస్థానాచార్యుడు వి.శివప్రసాదశర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు ఎల్.దుర్గాప్రసాద్, కృష్ణ యజుర్వేద పండితుడు షణ్ముఖేశ్వర శాస్త్రి, అధర్వణ వేద పండితులు కపిలవాయి రామకృష్ణ శాస్త్రి లను నియమించారు. కమిటీ నుంచి తొలగించిన వారిలో శంకరశాండిల్య, రంగా వర్జుల శ్రీనివాసశాస్త్రి, వీఎల్ నరసింహ రావు(బుజ్జి), భద్రినాథ్‌బాబు, శ్యావాస మహర్షిలు ఉన్నారు. ఆలయంలో శాస్త్ర సమ్మతంగా నిర్వహించే పూజలు, థార్మిక మండలి సూచించిన కార్యక్రమాల నిర్వహణలో వైదిక కమిటీ కీలకపాత్ర పోషిస్తుంది.

దేవాలయాల నిర్వహణకు స్వయం ప్రతిపత్తి

- వెంకన్న దర్శనానికీ ఇక కోటా
- ఏటా రెండు సార్లు మాత్రమే అవకాశం
- ఆధార్‌తో దర్శనం అనుసంధానం
- ఏపీ దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు వెల్లడి



అమరావతి, సూర్య బ్యూరో : దేవాలయాల నిర్వహణకు ఎన్నికల కమిషన్ తరహాలో స్వయంప్రతిపత్తి కలిగిన పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలని, దీనిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాలని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు అభిప్రాయపడ్డారు. బెంగళూరు ఐఐఎం విద్యార్థుల వద్ద తాను ఇదే అంశాన్ని ప్రస్తావించానని, దీనికి చక్కటి పరిష్కారాలు ఆలోచిం చాలని కూడా కోరానని తెలిపారు. ప్రైవేటు సంస్థల నిర్వహణలోని ఆలయాల తో పోలిస్తే ప్రభుత్వ అజమాయిషీలోని అన్ని ప్రసిద్ధ ఆలయాల్లో పాలన భేషుగ్గా ఉందని చెప్పారు. తిరుమల వెంకన్నను ఏటా రెండుసార్లు మాత్రమే దర్శించుకునేలా నియంత్రణ విధించే ఆలోచన ఉందని దేవాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు వెల్లడించారు. ప్రస్తుతం 70 వేల నుంచి 90 వేల మంది భక్తులకు మాత్రమే శ్రీవారి దర్శన భాగ్యం దక్కుతోంది. రోజూ సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకోకుండానే నిరాశతో వెనుదిరుగుతున్నారు. అన్ని రకాల దర్శనాలను ఆధార్‌తో అనుసంధానించి ఏటా రెండుసార్లు మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతించాలనే ఆలోచన ఉంది. రానున్న రోజుల్లో తిరుమల కొండపైకి భక్తులు ఎప్పుడు పడితే అప్పుడు రాకుండా తమకు కేటాయించిన నిర్ణీత సమయంలోనే వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేయాలని కూడా భావిస్తున్నామని మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. ఇదే సమయంలో లౌకిక ప్రభుత్వాలకు హిందూ దేవాలయాలపై పెత్తనం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న కూడా తలెత్తుతోందన్నారు. ముస్లింలు, క్రైస్తవుల ప్రార్థనా మందిరాల నిర్వహణలో ఎక్కడా ప్రభుత్వ జోక్యం కనిపించదని, ఇలాంటి వెసులుబాటు హిందూ ఆలయాలకు ఎందుకు కల్పించడం లేదని చాలా మంది ప్రశ్నిస్తున్నారని మంత్రి చెప్పారు. ఎన్నికల కమిషన్ తరహాలో స్వయంప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ బద్ధమైన అధికారాలు కలిగిన సంస్థను ఏర్పాటు చేస్తే హిందూ ఆలయాలకు చెందిన కోట్లాది రూపాయల విలువచేసే ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడవచ్చన్నారు.

విజయవాడ నుంచి నరసాపూరం వరకు డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్



(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి): విజయవాడ, నర్సపూర్ మధ్య డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనులు చకచకా జరుగుతున్నాయి. విజయవాడ నుంచి 221 కిలోమీటర్లు దూరం.. నర్సపూర్ వరకు .రూ 1504 కోట్లతో డబ్లింగ్ పనులు చేపట్టారు. వీటిని రైల్ వికాస్ నిగమ్ సంస్థ ఆధ్వర్యాన జరుగుతున్నాయి. రైల్వే డివిజన్ పరిధిలో విజయవాడ- గుడివాడ, గుడివాడ- భీమ వరం, భీమవరం- నిడదవోలు, గుడివాడ- మచిలీపట్నం, భీమవరం- నరసాపూరం వరకు ప్రస్తుతం సింగల్ లైనే. దీంతో క్రాసింగ్‌ల కారణంగా చాలాసేవు రైళ్ల నిలిపేయాల్సిన పరిస్థితి ఉంది. దీని నివారించడానికి 30 ఏళ్ల నుంచి ఎంపీలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు. బీజేపీ అ?ధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ ఈ రైల్వే లైనుకు ప్రాధాన్యమిచ్చారు. దీనికోసం మూడేళ్ల కిందట రైల్వే బడ్జెట్‌లో రూ 1504 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 221 కిలోమీటర్ల దూరం డబ్లింగ్ పనులు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీనికి కేంద్రం పచ్చజెండా ఇవ్వడంతో పనులు మొదలయ్యాయి.

ఐదు ప్యాకేజీలు...

ఈ పనులు ఐదు ప్యాకేజీల్లో జరుగుతాయని ప్రకటించారు. విజయవాడ- గుడివాడ, గుడివాడ- భీమవరం, భీమవరం- నిడదవోలు, గుడివాడ- మచిలీపట్నం, భీమవరం- నర్సపూర్ మధ్య పనులు జరగాలి. వీటిని వేర్వేరుగా ప్రకటించినా మొత్తం పనులు 2020 నాటికి పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైల్ వికాస్ నిగమ్ సంస్థ అదనపు జనరల్ మేనేజర్ మూర్తి రెండు రోజులకోసారి పనుల పురోగతిపై సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఈ లైన్‌లో 66 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, గూడ్సు రైళ్లు వెళుతున్నాయి. సింగిల్ లైన్ కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులు పూర్తయితే అవస్థలు తొలగుతాయి.


భూసేకరణలో అడ్డంకులు...

అయితే పనుల కోసం అవసరమైన భూసేకరణ విషయంలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం అవసరమైన నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. భూసేకరణ పనులు పూర్తి చేసేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

సమయానికి పూర్తి చేస్తాం...

ఎన్ని అడ్డంకులు వచ్చినా2020కి డబ్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేయడానికి పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాము. దీంతో పాటు విజయవాడ- బ్రిగుంట మధ్య మూడో లైను ఏర్పాటు చేయడానికి టెండర్ల దశ దాటింది. భూసేకరణ ఇంకా ప్రారంభం కాలేదు. ప్లాన్‌లు, డిజైన్లు సిద్ధంగా ఉన్నాయని రైల్ వికాస్ నిగమ్ సంస్థ అదనపు జీఎం మూర్తి అన్నారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తిరుపతి – కాకినాడటౌన్, తిరుపతి – నాగర్‌సోల్ మధ్య ప్రత్యేక రైళ్లను నడువుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మరికొన్ని రైళ్లకు అదనపు బోగీలు అమరుస్తున్నట్లు తెలిపారు. తిరుపతి – కాకినాడ టౌన్ (రేణిగుంట స్పెషల్) : రైలు నెంబరు 07942 ప్రత్యేక రైలు మార్చి 4, 11, 18, 25 ఏప్రిల్ 1, 8, 15, 22, 29 మే 6, 13, 20, 27 జూన్ 3, 10, 17, 24 తేదీల్లో తిరుపతిలో రాత్రి 7 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.30కి కాకినాడటౌన్ చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07941 నెంబరుతో మార్చి 5, 12, 19, 26, ఏప్రిల్ 2, 9, 16, 23, 30 మే 7, 14, 21, 28 జూన్ 25 తేదీల్లో కాకినాడ టౌన్‌లో రాత్రి 7 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు రేణిగుంట చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్ర, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది. తిరుపతి – నాగర్‌సోల్ – తిరుపతి (వారాంతపు రైలు) : రైలు నెంబరు 07417 ప్రత్యేక రైలు మార్చి 2, 9, 16, 23, 30 ఏప్రిల్ 6, 13, 20, 27 మే 4, 11, 18, 25 జూన్ 1, 8, 15, 22, 29 తేదీల్లో తిరుపతిలో ఉదయం 7.30కి బయలుదేరి అదే రోజు రాత్ర 8.15కి సికింద్రాబాద్, మరుసటి రోజు ఉదయం 11.55కి నాగర్‌సోల్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07418 నెంబరుతో మార్చి 3, 10, 17, 24, 31 ఏప్రిల్ 7, 14, 21, 28, 25 మే 5, 12, 19, 26 జూన్ 2, 9, 16, 23, 30 తేదీల్లో నాగర్‌సోల్‌లో రాత్ర 10 గంటలకు బయలుదేరుతుంది. మరుసటిరోజు ఉదయం 11.55కి సికింద్రాబాద్, రెండో రోజు ఉదయం 4 గంటలకు తిరుపతి చేరుకోనుంది. ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగుడ, నల్గొండ, చెర్లపల్లి, బేగంపేట, లింగంపల్లి, శంకరపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, లాతూర్‌రోడ్, ఔరంగబాద్ స్టేషన్లలో ఆగుతుంది. నాందేడ్ – తిరుపతి – నాందేడ్ : రైలు నెంబరు 07607 ప్రత్యేక రైలు మార్చి 6, 13, 20, 27 ఏప్రిల్ 3, 10, 17, 24, మే 1, 8, 15, 22, 29 జూన్ 5, 12, 19, 26 తేదీల్లో నాందేడ్‌లో సాయంత్రం 6.45కి బయలుదేరి రాత్ర 12.10కి సికింద్రాబాద్ మరుసటిరోజు మధ్యాహ్నం 2గంటలకు తిరుపతి చేరుకుంటుంది. సికింద్రాబాద్ – విజయవాడ – సికింద్రాబాద్ (వయా గుంటూరు) : రైలు నెంబరు 07757 ప్రత్యేక రైలు మార్చి 4, 11, 18, 25, ఏప్రిల్ 1, 8, 15, 22, 29 మే 6, 13, 20, 27 జూన్ 3, 10, 17, 24 తేదీల్లో సికింద్రాబాద్‌లో ఉదయం 5.30కి బయలుదేరి 10.45కి విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు నెంబరు 07758 మార్చి 4, 11, 18, 25 ఏప్రిల్ 1, 8, 15, 22, 29 మే 6, 13, 20, 27 జూన్ 3, 10, 17, 24 తేదీల్లో విజయవాడలో సాయంత్రం 5.30కి బయలుదేరి రాత్ర 10.50కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, మంగళగిరి స్టేషన్లలో ఆగుతుంది.

పలు రైళ్లకు ఆదనపు బోగీలు...

రైలు నెంబరు 17256/17255 హైదరాబాద్ – నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ త్రీటైర్ బోగీ (మార్చి 1 నుంచి 28వరకు). రైలు నెంబరు 12795/12796 విజయవాడ – సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ ఛైర్‌కార్. (ఫిబ్రవరి 1 నుంచి 28వరకు) రైలు నెంబరు 07757 సికింద్రాబాద్ – విజయవాడ వారాంతపు ప్రత్యేక రైలుకు ఒక ఏసీ ఛైర్‌కార్ (ఫిబ్రవరి 4 నుంచి 25వరకు). రైలు నెంబరు 12747/12748 గుంటూరు – వికారాబాద్ పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ ఛైర్‌కార్ (ఫిబ్రవరి 1 నుంచి 28వరకు). రైలు నెంబరు 12715/12716 నాందేడ్ – అమ్రిత్‌సర్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ త్రీటైర్ (జనవరి 26 నుంచి ఫిబ్రవరి 28వరకు). రైలు నెంబరు 17618/17617 నాందేడ్ – ముంబయి ఎక్స్‌ప్రెస్‌కు ఒక ఏసీ ఛైర్‌కార్ (ఫిబ్రవరి 1 నుంచి 28వరకు) అందుబాటులో ఉంటుంది.

డేటా వినియోగం ద్వారా పాలనలో నూతన ఆవిష్కరణలు : మంత్రి నారా లోకేష్

(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి): న్యూయార్క్ యూనివర్సిటీ గవర్నమెంట్ ల్యాబ్ ప్రొఫెసర్ బెత్ సైమెన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ప్రభుత్వ పాలనలో నూతన ఆవిష్కరణలు చేస్తున్న న్యూయార్క్ యూనివర్సిటీ గవర్నమెంట్ ల్యాబ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి గవర్నెన్స్‌లో అనేక ఇన్నోవేషన్స్ చేస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న డేటా వినియోగం ద్వారా ప్రజలకు ఉపయోగపడేలా అనేక ఆవిష్కరణలు చేసామన్నారు న్యూయార్క్ యూనివర్సిటీ గవర్నమెంట్ ల్యాబ్ ప్రొఫెసర్ బెత్ సైమెన్. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు, రాష్ట్ర అభివద్దే మా లక్ష్యమన్నారు. పెద్ద ఎత్తున సెన్సార్లు, డ్రోన్లు వినియోగిస్తున్నామన్నారు. పెన్షన్లు, రేషన్, భూ సారా పరీక్షలు, భూగర్భ జలాలు, వాతావరణం, ఈ ఫైల్స్ క్లీయరెన్స్ ఇలా అనేక చోట్ల టెక్నాలజీ వినియోగించి రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామన్నారు.

డేటా వినియోగం ద్వారా పాలనలో నూతన ఆవిష్కరణలు, పెరఫార్మెన్స్ మ్యానేజ్మెంట్, డ్యాష్ బోర్డింగ్‌లో సహకారం అందించండన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో న్యూయార్క్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ గవర్నమెంట్ ల్యాబ్ ఏర్పాటు చెయ్యాలన్నారు. ఇన్నోవేషన్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసే అవకాశం ఉంటుందన్నారు మంత్రి నారా లోకేష్. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఏర్పాటు చేస్తాం. అమెరికా నుండి ఉత్తమ ప్రొఫెసర్లను తీసుకొచ్చి శిక్షణ ఇప్పిస్తాం. మీ అమెరికా పర్యట నలో భాగంగా న్యూయార్క్ యూనివర్సిటీ గవర్నమెంట్ ల్యాబ్‌కి రావాలి అని మంత్రి లోకేష్‌ను ప్రొఫెసర్ బెత్ సైమెన్ ఆహ్వానించారు.



ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- మరో 8 మందికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఇద్దరు పిల్లలు
- దైవ సన్నిధికి వెళాదామని బయలు దేరిన ఆ కుంటుంబాన్ని మార్గ మధ్యలో కబళించిన మృత్యువు
- మరికొద్ది సేపటికి గమ్యాన్ని చేరుకుంటాననే లోపు మరో మహిళ మృతి

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.తెల్లవారు ఝామునే లేచి కుంటుంబంతొ కలిసి ద్వారకాతిరుమలలోని చిన్న వెంకన్నను దర్శించు కుని మొక్కులు తీర్చుకుందామని నిడదవోలు నుండి ద్వారాకతిరుమలకు ఆర్టీసి బస్సులొ భయలుదేరిన ఆ కుటుంబానికి కొద్ది సేపటికే సిమెంటు లారీ రూపం లొ వారి పాలిట యమపాశం అయ్యింది. ఆ కుటుంబానికి తీరని వ్యధను మిగి ల్చింది, మరికొంత మంది క్షతగాత్రులుగా మిగిలారు. వివరాల్లోకి వెలితే కొవ్వూ రు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు రాజమండ్రి నుండి ఏలూరూకు బయలుదేరి వెళ్తుండగా నల్లజర్ల మండలం అనంతపల్లి ఎర్రకాలువ వంతేన వద్దకు వచ్చే



సరికి ఎదురుగా రాజమండ్రి వైవు సిమెంటు లోడుతో వస్తున్న ఏపి37టిహెచ్ 0248 నెంబరు గల లారీ అతివేగంగా ఢీకోట్టిడంతో ప్రమాదం జరిగింది. లారీ టైరు పేలడంతో అదువుతప్పి బస్సును వేగంగా ఢీకోట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. లారీ వేంగంగా వచ్చి బస్సును ఢీకోట్టడంతో పక్కబాగం మొత్తం ధ్వంసమై సీట్లలొ కూర్చున ప్రయాణికుల మీదకి లారీ దూసుకువెళ్ళింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా .పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలపాలైయ్యారు. మృతులలో ఒకే కుటుంబానికి చెందిన వారు ముగ్గురు కావడం ఆ కుటుంబంలొ తీరని విషాదం నింపింది. మృతులు తూర్పుగోదావరి జిల్లా తునికి చెందిన కావుశెట్టి జ్యోతి(35), కావుశెట్టి శివసాయి(14), కావుశెట్టి సంతోషి అఖిల(13), నిడదవోలుకు చెందిన గాలం లక్ష్మీ(56), దూబచర్లకు చెందిన పల్లా సావిత్రమ్మ (56) అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులు మద్దా రుతి, కండెక్టర్ ఎం.పి కుమారి, పెద్దిరెడ్డి భవాని, మల్లాది సావిత్రి తదితరులను తాడేపల్లిగూడెం ఏరియా అసుపత్రికి తరతిం చారు. పెద్దిరెడ్డి భవానికి తీవ్రంగా గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ అసుపత్రికి తరలించారు.ప్రమాదం తెలుసుకున్న స్ధానికులు బస్సులో వున్న క్షత గాత్రులను అంబులెన్సు ద్వార తాడేపల్లిగూడెం ఏరియా అసుపత్రికి తరలించారు. మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం తరలించారు.

పెంటపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని ప్రమాద విదరాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు.తుని నుండి తన అత్తగారిల్లు నిడదవోలుకు వచ్చి అక్కడ నుండి ద్వారకా తిరుమలలోని వెంకన్నను దర్శించుకుని మెక్కులు తీర్చుకుందాంమని బస్సులో ప్రయాణం చేస్తుండగా ప్రమాదం సంబవించి తన కుటుంబాన్ని కొల్పోవడం జరిగిదిని ఏరియా అసుపత్రిలో బందువుల రోధనలతొ ఆ ప్రాంత మంతా శ్లోక సంద్రంలా మారింది.

జాతీయ జెండాను ఎగురవేసిన నారా భువనేశ్వరి



(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, మనవడు దేవన్షుతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్ముడి చ్రిపటానికి వుప్పగుచ్ఛములుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ అందరికి స్వీట్లు పంచారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మనుమడుతో కలిసి భువనేశ్వరి పాల్గన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టేడియంలో పలు కార్యక్రమాలు జరిగాయి.


అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మంత్రులు నిమ్మకాయల చిన్నరాజప్ప, దేవినేని ఉమామహేశ్వరరావు, కళా వెంకట్రావు, కామినేని శ్రీనివాసరావు, కొల్లు రవీంద్ర, శిద్దా రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

మార్చి మొదటి వారం నుంచి బడ్జెట్ సమావేశాలు : స్పీకర్ కోడెల



సచివాలయం, సూర్య బ్యూరో : మార్చి మొదటి వారం నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర శాసన సభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యమొచ్చి 71 ఏళ్లు ర్తవుతున్నాయన్నారు. ప్రపంచంలో వేగంగా అభివద్ధి చెందుతున్న దేశంగా ఇండియాకు గుర్తింపు లభించిందన్నారు. దేశంలోని 137 కోట్ల మంది కుల, మతాలకు అతీతంగా కషి చేస్తే, రాబోయే కొద్ది సంవత్సరాల్లో భారతదేశం అభివద్ధి చెందిన దేశంగా గుర్తింపు పొందడం ఖాయమన్నారు. నవ్యాంధ్ర అభివ ద్ధికి రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా కషి చేయాలన్నారు. ప్రధానమంతి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతత్వంలో దేశం, రాష్ట్రం అభివద్ధి పథంలో సాగుతున్నాయన్నారు. మార్చి మొదటి వారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. అదే నెల ఆఖరు వరకూ ఈ సమావేశాలు కొనసాగుతాయన్నారు. అంతకుముందు ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉద్యోగులు పాల్గొన్నారు.

విజయవాడలో మరో మినీ ఇన్నర్ రింగ్ సీఆర్డీయే ప్రణాళిక



(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి): రోజు రోజుకూ రద్దీతో సతమతమౌతున్న విజయవాడ నగరానికి ఆ బెడదను తగ్గించే కార్యాచరణ ప్రణాళికను సీఆర్డీయే రూపొందిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. నగరం మీదుగా సాగే రెండు జాతీయ రహదారులు (మచిలీపట్నం-హైదరాబాద్, చెన్నై- కోల్‌కతా)ను కలిపే తాడిగడప-ఎనికేపాడు వంద అడుగుల రోడ్డును ఇందుకు ఆలంబనగా చేసుకుంటున్నట్లు సమాచారం. కొన్ని నెలల క్రితమే మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో, నాలుగు వరుసల భారీ రహదారిగా సీఆర్డీయే ద్వారా అభివ ద్ధి చెందిన ఈ రహదారి కొద్దికాలంలోనే ఏలూరు, బందరు రోడ్లను కలిపే ప్రధాన రహదారిగా (విజయవాడ రింగ్ రోడ్డు తర్వాత) రూపాంతరం చెందింది. న్యూ ఆటోనగర్, కామినేని ఆస్పత్రి, శ్రీ చైతన్య మెయిన్ క్యాంపస్, కేఎంపీ ప్రాజెక్ట్ భారీ వెంచర్ వివాన్‌లతోపాటు ఈ రోడ్డుకు ఇరువైపులా వివిధ కాలనీలు, భారీ భవంతులు నిర్మితమవుతుండడంతో ఇది అంతకంతకూ ప్రాధాన్యాన్ని పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ రహదారే నగరం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ వెతలను కొంతవరకు తగ్గించగలిగే మార్గంగా సీఆర్డీయే, వివిధ ప్రభుత్వ శాఖలు భావిస్తున్నాయి. ఎనికేపాడు వద్ద వంద అడుగుల రోడ్డులోకి ప్రవేశించిన వాహనాలు విజయవాడను తాకకుండానే కష్ణానది కరకట్ట రోడ్డును స్వల్ప వ్యవధిలోనే చేరుకోగలుగుతాయి. అక్కడి నుంచి కుడివైవునకు తిరిగితే అమరావతి, గుంటూరు, చెన్నై తదితర ప్రాంతాలకు, ఎడమ వైవునకు తిరిగితే అవనిగడ్డ, రేపల్లె ప్రదేశాలకు సులభంగా వెళ్లిపోతాయి. అదేవిధంగా అవనిగడ్డ తదితర ప్రదేశాల నుంచి ఏలూరు, నూజివీడు, హైదరాబాద్ ప్రాంతాల వైవు వెళ్లే వాహనాలు కూడా నగరాన్ని తాకకుండానే ఎనికేపాడు సెంటర్‌కు చేరి, అక్కడి నుంచి తమ ప్రస్థానాన్ని కొనసాగించే వీలుంటుంది. ఇందులో భాగంగా తాడిగడప-ఎనికేపాడు వంద అడుగుల రహదారి బందరు రోడ్డు వద్ద ప్రారంభమయ్యే ప్రదేశానికి పక్కనే ఉన్న బందరు కాల్వపై వంతెన నిర్మించనున్నారు. తర్వాత అక్కడి నుంచి దక్షిణం దిశగా తాడిగడప, పెదవులిపాక పంచాయతీల పరిధుల్లో ఇప్పటికే గుర్తించి న భూముల ద్వారా రహదారి వేస్తారు. ఈ రెండు గ్రామాల పక్కగా వెళ్లే ఈ రోడ్డు పెదవులిపాక వద్ద కష్ణానది కరకట్ట (అవనిగడ్డ రోడ్డు)ను కలిసేందుకు వీలుగా మధ్యలో ఉన్న కరువు కాల్వపై వంతెన నిర్మించాలని ప్రతిపాదించినట్లు సమాచారం.

పలు ప్రాంతాల వెతలకు పరిష్కారంగా...

సాధారణంగా పెరిగే వాహనాల సంఖ్యకు తోడు రాజధానిగా అమరావతి ప్రకటన తర్వాత వచ్చిన జనాభా, వారి వాహనాలతో విజయవాడలోని పలు ప్రదేశాలు దాదాపు రోజూ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుని, విలవిల్లాడుతుండడం తెలిసిందే. రామవరప్పాడు రింగ్ నుంచి గొల్లపూడి బైపాస్ రహదారిని కలిపే విజయవాడ ఇన్నర్ రింగ్‌రోడ్డు పూర్తవడంతో కొంత ఉపశమనం లభించినప్పటికీ కనకదుర్గమ్మ ఫ్లైవోవర్, బెంజ్‌సర్కిల్ ఫ్లైవోవర్ నిర్మాణం కొనసాగుతుండడంతో తరచుగా స్తంభించే ట్రాఫిక్ నగరవాసులతోపాటు నగరం మీదుగా రాకపోకలు సాగించే ఇతర ప్రాంతాల వారికీ చుక్కలు చూవుతోంది. వాటిల్లో దుర్గగుడి ఫ్లైవోవర్ సంగతి అలా ఉంచితే, బెంజ్‌సర్కిల్ మీదుగా జ్యోతిమహల్ నుంచి రమేష్ ఆస్పత్రి కూడలి దాటేవరకూ చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఫ్లైవోవర్ కారణంగా మరిన్ని ట్రాఫిక్ చిక్కులు ఎదురౌతున్నాయి. ప్రత్యామ్నాయ రహదారులను అభివద్ధి పరచినప్పటికీ ఈ మార్గంలోని పలు జంక్షన్ల వద్ద వాహనాలు చాలాసేవు ఆగిపోతుండడం పరిపాటైంది. మరొక పక్క ఏలూరు వైవు నుంచి నగరం మీదుగా చెన్నై, అమరావతి ప్రాంతాలకు వెళ్లే వాహనాలు మార్గమధ్యంలోని ప్రసాదంపాడు, రామవరప్పాడు, రింగ్‌సెంటర్, మహానాడు, రమేష్ ఆస్పత్రి, నిర్మలా కాన్వెంట్, బెంజ్‌సర్కిల్ జంక్షన్ల వద్ద తరచూ స్తంభిస్తూ, ట్రాఫిక్‌లో చిక్కుకోవడమూ నిత్యకత్యమైంది. బెంజ్‌సర్కిల్‌పై నిర్మించే ఫ్లైవోవర్ పూర్తయ్యేందుకు ఎంత లేదన్నా కనీసం మరో ఏడాదికిపైగానే పట్టే అవకాశముంది. అది పూర్తయిన తర్వాత కూడా అంతకంతకూ విస్తరిస్తున్న నగరం, పరిసరాల దష్ట్యా ప్రస్తుతమున్న విజయవాడ రింగ్‌రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరో రహదారిని నిర్మిస్తే మేలని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటినీ దష్టిలో ఉంచుకుని తాడిగడప-ఎనికేపాడు వంద అడుగుల రహదారిని విస్తరించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

జాతీయ నాయకుల స్ఫూర్తితో సేవలందించాలి



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టిటిడి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించాలని టిటిడి తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు ఉద్ఘాటించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం ప్రాంగణంలో శుక్రవారం నాడు జరిగిన 69వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న జెఈవో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం టిటిడి పలు చర్యలు చేపడుతోందన్నారు. భక్తులకు పారదర్శకంగా గదులు కేటాయించేందుకు ఎలక్ట్రానిక్ టోకెన్ విధానాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. కాలినడక భక్తుల కోసం ఒక రోజుకు అలిపిరి మార్గంలో 14 వేలు, శ్రీవారి మెట్టు మార్గంలో 6 వేల టోకెన్లు జారీ చేస్తున్నామన్నారు. ఈ రెండు విధానాలు ప్రస్తుతం చక్కగా అమలవుతున్నట్టు చెప్పారు. ఉద్యోగులు చక్కటి సేవలు అందిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ సేవలందించాలని కోరారు. భక్తులకు నాణ్యమైన సేవలందించేందుకు భవిష్యత్తులో మరిన్ని నూతన కార్యక్రమాలను టిటిడి అమలుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో కోదండరామారావు, ఎస్ఇ-2 రామచంద్రా రెడ్డి, ఆరోగ్యాధికారి డాక్టర్ శర్మిష్ణ, విజివోలు సదాలక్ష్మి, రవీంద్రారెడ్డి తదితర అధికారులు, ఉద్యోగులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివద్ధిలో ఉద్యోగుల త్యాగం మరువలేనిది

- శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూక్
- శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు




సచివాలయం, సూర్య బ్యూరో : రాష్ట్రాభివ ద్ధిలో ఉద్యోగుల త్యాగం మరువలేని దని శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూక్ కొనియాడారు. రిపబ్లిక్ డే సందర్భంగా శాసనసభ, మండలి ఉద్యోగులతో అసెంబ్లీలోని కానారేన్స్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద రావుతో కలిసి మాట్లాడారు. కుటుంబాలు హైదరాబాద్‌లో ఉన్నా, సీఎం చంద్ర బాబునాయుడు ఆశయ సాధనకు ఉద్యోగులు కష్టించి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రాభివద్ధిలో ఉద్యోగుల త్యాగం మరువలేనిదన్నారు. 1950లో మద్రాసులో, 1953లో కర్నూలులో, 1956 లో హైదరాబాద్‌లో, ఇప్పుడు అమరావతిలో గణతంత్ర దినోత్సవాలు జరువుకుంటున్నామన్నారు. ప్రస్తుతం చట్ట సభల నిర్వహణ కష్టంగా మారిందని, అయినప్పటికీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తున్నామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా సీఎం చంద్రబాబునాయుడు అభివద్ధి చేశారన్నారు. అంతకంటే ఎక్కువగా అమరావతిని సీఎం చంద్రబాబు అభివద్ధి చేయడం ఖాయమన్నారు.

రాష్ట్రాభివ ద్ధికి వునరంకితమవుదాం...

ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ నవ్యాంధ్ర ప్రదేశ్ అభివ ద్ధికి వునరంకితమవుదామని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు పిలువునిచ్చారు. చట్ట సభలు సజావుగా పనిచేస్తేనే ప్రజాస్వామ్యం విజయవంత మవుతుందని స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేవి చట్ట సభలన్నారు. ప్రజాప్రతినిధులు తమ ప్రాంత సమస్యల పరిష్కా రానికి చట్ట సభలను వేదికగా చేసుకుంటారన్నారు. పాలన సవ్యంగా సాగా లంటే ఉద్యోగుల సహకారం ఎంతో అవపరమన్నారు. రాష్ట్ర విభజన అసంవూ ర్తిగా జరిగిందన్నారు. చట్టసభలు ఎంత ముఖ్యమో దాంట్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కూడా ప్రభుత్వానికి అంతేముఖ్యమన్నారు. ఇప్పటికీ 60 శాతం సౌకర్యాలతోనే ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. త్వరలో అసెంబ్లీ, శాసనమండలి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ కూడా చేస్తామని స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. విధుల నిర్వహణలో ఉద్యోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలో కొత్త భవనం నిర్మించనున్నారన్నారు. ఆ భవనం అందుబాటులోకి వస్తే ఉద్యోగులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందన్నారు. ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీలో ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యమిస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యమొచ్చి దేశానికి 71 ఏళ్ల కావస్తోందన్నారు. అభివ ద్ధి పరంగా భారతదేశం దూసుకుపోతోందన్నారు. త్వరలో అభివ ద్ధి చెందిన దేశంగా ఇండియా అవతరించడం ఖాయమన్నారు. ఇందుకు దేశ ప్రజలంతా ఐక్యంగా కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్ర విభజనతో అన్యాయం జరిగిందనే భావన రాష్ట్ర ప్రజల్లో నెలకొందన్నారు. ఆంధ్రపదేశ్ ప్రజలకు కష్టించే గుణం ఉందన్నారు. త్వరలోనే ఏపీ అభివ ద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయమన్నా రు. విదేశాల్లో ఉన్న ఆంధ్రులు కూడా కష్టపడుతూ, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెస్తున్నారన్నారు. అనంతరం ఉద్యోగులకు హెల్త్ కార్డులను శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూక్, శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద రావు అందజేశారు. సంక్రాంతి, రిపబ్లిక్ డే ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు కూడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలో పలు చోట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకటమహేష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలన్నారు. స్వాతంత్ర్య కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను, వారి ఆశయాలను నేటి యువతరం తెలుసుకొని అందుకు అనుగుణంగా దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవం అంటారని తెలిపారు. స్వాతంత్ర్యంను రక్షించుకొనుటకు, తమకు గాను తమ హక్కులకుగాను దృఢంగా స్థిరపచుకొనుటకుగాను చేసుకొనిన హక్కులను శాసనమే ఈ రాజ్యాంగ శాసనం అని తెలిపారు. అట్లాగే పేదరికాన్ని, నిరక్షరాస్యతను, ఆర్థిక అసమానతలను రూవుమాపడమే రాజ్యాంగం యొక్క లక్షణం అని కానీ నేడు దేశంలోగాని రాష్ట్రంలో గాని ఈ దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారా లేదా అని ప్రజలు ఒక్కసారి తర్కించుకోవాలని పిలువునిచ్చారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు, పేదలకు బట్టలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేష్, రావాడి రమాదేవి, మురళీకృష్ణ, హరీష్, రజనీ, తమ్మిన రఘు, పోతిన ఆదిత్, బాలరాజు, రాము, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, శ్రీనివాస రావు, బాబు, పవన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో 'అమ్మకు వందనం'



విజయవాడ, సూర్య బ్యూరో : మాత దేవోభవ...అందుకే అమ్మ దేవత...అమ్మే పరబ్రహ్మం...తల్లిని గౌరవించని వాళ్ళు లేరు...అమ్మకు పాదాభివంద నం...69వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా దేశాభిమానమే కాకుండా నేటి తరానికి విద్యలో నైపుణ్యంతోపాటు కన్నతల్లి గొప్పతనం కూడా అందరూ తెలుసుకోని ప్రతి ఒక్కరూ గౌరవించి పూజించాలి. సత్యానారాయణవురంలోని రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్ 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగం 'అమ్మకు వందనం' కార్యక్రమం నిర్వహించి చదువులో ప్రావీణ్యం, వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ వెలంకి దీప కలసి బహుమతులు అందజేశారు. నేటి యాంత్రిక యుగంలో అంతరించిపోతున్న పోతున్న తల్లిపిల్లల మధ్య సంబంధబాంధవ్యాలు గురించి నేటి విద్యార్థులకు గమనంలో తీసుకువచ్చే సరికొత్త ప్రకియ ద్వారా విద్యార్థులతో వారి తల్లికి పాదాభివందనం చేయించి వారి ఆశీస్సులు తీసుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు. తమ పాఠశాలలో చదువుతో పాటు ఆటలో అత్యంత ప్రతిభ చూపించి గెలుపొందిన 6వ తరగతి విద్యార్థి కొండూరి వెంకట కార్తీక్‌కు వైస్ ప్రిన్సిపాల్, ఎకనమిక్ ఆఫీసర్ వెలంకి దీప మెడల్‌తోపాటు సర్టిఫికెట్‌ను అందజేసి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులు పేరు తేవాలని అభినందించారు.

కార్తీక్‌ను అందరూ స్ఫూర్తిగా తీసుకుని విద్యతోపాటు ఆటపాటలలో ప్రతి విద్యార్థి ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ ఇన్‌ఛార్జి శ్యామల, ఉపాధ్యాయినులు శశిరేఖ, నాగలక్ష్మి, వర్ధని, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం
మేమ్ము సైతం త్యాగాలకు సిద్ధం

ఏపిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి

విజయవాడ, సూర్య బ్యూరో : బావూజీ మహాత్మాగాంధీ నాయకత్వంలో నాడు అంబేద్కర్ నేతృత్వంలో రచించబడ్డ రాజ్యాంగాన్ని పరిపరక్షించుకోవడానికి గాంధీ వారసులంగా, కాంగ్రెస్ వారసులుగా మేము సైతం త్యాగాలకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏపిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూలు ఒడికారు. కార్యాలయంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను రఘువీరారెడ్డి ప్రారంభించారు. ఏపి సోషల్ మీడియా శిక్షణ తరగతులను రఘువీరారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అందరికి సమానం కావాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఆనాడు అంబేద్కర్ చెప్పిన మాట రాజ్యాంగం మంచిది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదన్నారు. నేడు దురదృష్టవశాత్తు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనునిత్యం రాజ్యాంగం మీద దాడి చేస్తుంది. దీన్ని మేమందరం కూడా ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడం ద్వారానే మీకందరికీ రక్ష ఉంటుందని నమ్మేవాళ్ళంగా ఈ దుర్మార్గమైన రాజ్యాంగ వ్యతిరేకంగా పనిచేస్తున్న కంచె చేను మేస్తున్న ఈ ప్రభుత్వాల మీద పోరాడదాం, మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకుందామని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఏపిసిసి ఉపాధ్యక్షులు నాదెండ్ల మనోహర్, నేషనల్ కోఆర్డినేటర్ ఆసిపాబేగమ్, ఏపిసిసి ఉపాధ్యక్షులు తులసిరెడ్డి, ఎం.జే.రత్నకుమార్, ప్రధాన కార్యదర్శి నగరహారశెట్టి నరసింహారావు, నగర అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, ఏపి సేవాదళ చైర్మన్ భవానీ నాగేంద్రప్రసాద్, మీసాల రాజేశ్వరరావు, అధికార ప్రతినిధులు కె.శివాజి, వి.గురునాథం, నిమ్మల జ్యోతికా, కార్యదర్శులు బషిర్ ఆహ్మద్, అన్వర్‌హుస్సేన్, కిరణ్, పిసిసి అనుబంధ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలు



సచివాలయం, సూర్య బ్యూరో : ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో రిపబ్లిక్‌డే శుక్రవారం ఘనంగా జరిగింది. సచివాలయ సర్వీసెస్ విభాగం ముఖ్య కార్యదర్శి గోపాల కష్ణ దివ్వేది జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన బాటలో అందరూ పయనించాలని పిలువునిచ్చారు. ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. రాష్ట్ర విభజనతో నవ్యాంధ్ర ప్రదేశ్ వునాదుల స్థాయి నుంచి నిర్మించుకోవాల్సిన పరిస్థితుల ఏర్పడ్డాయన్నారు. ఉద్యోగులంతా కష్టించి పనిచేసి, రాష్ట్రాభివ ద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ భద్రతాధికారి కె.కె.మూర్తి, పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



సరస్వతీ మయం దృష్ట్వా.. వీణా పుస్తక ధారిణీమ్
హంస వాహన సమాయుక్తా.. విద్యా దానకరీ మమ



తెలంగాణ వన దేవతలు సమ్మక్క సారక్కలు

పుట్టు భయ్యక్క పేట పురమందు వెలసిన ఆ చందా పరుమయ్యా ఆ యింటి సమ్మక్క.సమ్మక్క భయ్యక్కపేటలో పుట్టింది. చందా అనే పేరు గల పరుమయ్య ఇంట్లో ఉండేది. ప్రస్తుతం గుడి బయ్య క్కపేటలో ఉంది. బయ్యక్కపేటలో ఉండలేను. మేడారం పంపించమని కోరుతుంది. చందా పరుమయ్య మేడారం గ్రామం వచ్చి (మేడారానికి బయ్యక్కపేట 10 కి.మీ దూరంలో ఉంటుంది.) అక్కడి గ్రామ తల్పతి (కులపెద్ద), వడ్డె (పూజారి), అర్థి బిడ్డతో (అక్షిశితులను) మాట్లాడి సమ్మక్క బయ్యక్కపేటలో ఉండను అంది. కాబట్టి, మేడారం తీసుకెళ్తున్నానని 3వ గోత్రికం కొక్కెర అను ఇంటి పేరు గలవారిని, 5వ గోత్రికం సిద్ధబోయిన అనే ఇంటి పేరుగల వారిని వడ్డెలు ఒప్పించి మేడారంలో దించిపోతాడు. ఆనాటి నుండి ఇప్పటివరకూ వాళ్లే పూజారులు. బయ్యక్కపేట గుడి ఇప్పటికీ ఉంది. గద్దెలు మేడారంలో ఉన్నాయి. సమ్మక్క జాతరకు చిలుకల గట్టు నుండి గద్దెకు వస్తుంది. రెండు రోజులుండి మళ్లీ చిలుకల గట్టుకు వెళ్లిపోతుంది.

సారలమ్మ ఎవరు?

కోయ కుల పురాణంలో 4వ గోత్రానికి ఇలవేల్పు సమ్మక్క. మేడారానికి 4 కి.మీ. దూరంలో కన్నెపల్లి గ్రామంలో ఉండేది. 4వ గోత్రానికి చెందిన కాక అనే ఇంటిపేరు గల వారు సమ్మక్కకు పూజారులు. కన్నెపల్లిలో సారలమ్మ గుడి ఉంది.

సారలమ్మ ఎలా స్థిరపడింది?

సారలమ్మ బస్తర్లో కాటమయ్య ఇంట్లో పుట్టింది. నిరుపేద కుటుంబం. సారలమ్మ పుట్టగానే అదృష్టం కలిసి వచ్చి అతను ధనవంతుడెపోయాడు. ఒకరోజు కూర ఏమీ లేదని కాటమయ్య బాధపడుతుంటే సారలమ్మ పులి అవతారమెత్తి దుప్పిని చంపుతుంది. కాటమయ్యతో నువ్వు అడవికి వెళ్లి, ఫలానా దగ్గర ఓ దుప్పిని పులి చంపింది. పోయి ఆ దుప్పి మాంసం తెచ్చుకో అంటుంది. కాటమయ్య దుప్పిని తెచ్చుకొని కోసి తొందర తొందరగా స్నానం చేసి రక్తం పూర్తిగా పోకుండానే సారలమ్మకు మొక్కుతాడు. దీంతో సారలమ్మకు కోపం వచ్చి, అహంకారం పెరిగి రక్తం పోకుండానే స్నానం చేసి నన్ను మొక్కుతావా? నేనుండను. వెళ్లి పోతాను అని పోరుపెడుతుంది. దాంతో సారలమ్మను కాటమయ్య బస్తర్ నుండి ఖమ్మం జిల్లా తాళ్లపల్లి అనే గ్రామ పొలిమేరల్లో వదిలి పెడతాడు.
సారలమ్మను చూసిన ఓ గొర్రెలకాపరి ఈమె ఎవరో దేవత అనుకుని, ఆమె జన్మ వృత్తాంతం శివ శక్తి ద్వారా తెలుసుకొంటాడు.. సారలమ్మ కోరిక మేరకు ఆమెను గంగ (గోదావరి) దాటించి ఏటూరు నాగారం మండలం దొడ్ల అనే గ్రామంలో వదిలిపెడతాడు. దొడ్ల గ్రామంలో కోయ తెగవారు కొన్ని రోజులు ఏలుకొని, సారలమ్మ కోరిక మేరకు ఆమెను కన్నెపల్లి గ్రామంలో వదిలి పెడతారు. అందుకే కన్నెపల్లిలో 4వ గోత్రానికి చెందిన కాక ఇంటి పేరుగల వారు సారలమ్మకు పూజారులు. ఆ నాటి నుండి నేటి వరకు పూజాధికాలు వారే చేస్తున్నారు. ఆ ఊర్లో సారలమ్మ గుడి ఉంది. గద్దె మాత్రం మేడారంలో ఉంటుంది. జాతర సమయంలో సమ్మక్క కంటే ఒకరోజు ముందు సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. సమ్మక్క పోయిన తర్వాత సారలమ్మను కన్నెపల్లికి తీసుకెళ్తారు.

చారిత్రక కథాంశం

ఓరుగల్లు రాజధానిగా క్రీ.శ.1083 నుండి క్రీ.శ.1323 వరకు కాకతీయ సామ్రాజ్యాన్ని ప్రతాపరు ద్రుడు పరిపాలించాడు. ఆ సమయంలో మేడారం ప్రాంతాన్ని పగిడిద్దరాజు పాలిస్తున్నాడు. ఆయ న భార్య సమ్మక్క. వారికి సారలమ్మ, నాగులమ్మ అనే కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు ఉన్నా డు. ఆ రోజులోనే కాకతీయ సామ్రాజ్యంలో తీవ్రమెన కరువు ఏర్పడిందట. కప్పం కట్టవలసిందిగా ప్రతాపరుద్రుడు పగిడిద్దరాజును ఆజ్ఞాపించాడు. అయితే దానికి పగిడిద్దరాజు నిరాకరించడంతో ఆయన మీద యుద్ధం ప్రకటించాడు ప్రతాపరుద్రుడు. అది గమనించిన పగిడిద్దరాజు కుమార్తె నాగులమ్మ, అల్లుడు గోవిందరాజు, కుమారుడు జంపన్నలతో కలిసి కాకతీయ సైన్యంపై తిరుగు బాటు చేస్తారు. సంపెంగ వాగు దగ్గర జరిగిన యుద్ధంలో వీరోచితంగా పోరాడిన జంపన్న వీర మరణం పొందుతాడు. దీంతో ఆయన రక్తంతో వాగు ఎర్రబారుతుంది. అలా ఎర్రబారిన వాగును నేడు జంపన్న వాగుగా పిలిస్తారు. కాకతీయుల వంతి రాజులను ఎదిరించి సమ్మక్క, సారక్క పగిడిద్ద రాజులతో పాటు వారి కుటుంబమంతా వీరమరణం పొందింది. అలా మరణించిన గిరిజన వీరులను నేడు గిరిజనులు దేవతలుగా పూజిస్తున్నారు.

★★రెండేళ్లకోసారి జాతర

తెలంగాణలో జరిగే ఈ జాతర రెండు ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునేవారు. కాని 1940తర్వాత తెలంగాణా ప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు. ప్రతియేటా జనం పెరుగుతుండటంతో జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు. అమ్మవార్ల చిహ్నంగా గద్దెలు ఏర్పాటుచేయబడి ఉంటాయి. ఈ గద్దెలపైకి జాతర రోజు అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఉన్న కుంకుమ భరిణలను తీసుకువస్తారు. పూర్తిగా గిరిజన సంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణా నుండే కాకుండా మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలనుండి కూడా అధిక సంఖ్యలో భక్తజనం వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు.
జాతర మొదటిరోజున కన్నెపల్లి నుండి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవరోజున చిలుకల గుట్టలో భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్టిస్తారు.
దేవతలు గద్దెలపై ప్రతిష్టించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజు సాయంత్రం ఆవాహన పలికి దేవతలను ఇద్దరినీ తిరిగి యుద్ధస్థానానికి తరలిస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోరికలను తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) వెవేద్యంగా సమర్పించుకుంటారు.

తెలంగాణ రాష్ట్రంలో జరిగే సమ్మక్క సారక్క జాతరపై ప్రభుత్వం అన్ని రకాల సన్నాహాలు పూర్తి చేసింది. ఈ జాతరకు దాదాపు 8 లక్షల వరకు భక్తులు హాజరవుతారని అధికారులు. అంచానా వేశారు. ఈ వేడుకలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ ప్రాంతంలో మంచినీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రవాణా, మెడికల్ క్యాంపులు, టాయిలెట్లు, పార్కింగ్, రోడ్ల మరమ్మత్తులు తదితర పనుల నిమిత్తం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయగా, అధికారులు పనులు పూర్తి చేసారు. కాగా మేడారం జాతరకు ముందే భక్తుల తాకిడి ఈ ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తోంది. వందలాది వాహనాలు ఈ ప్రాంతంలో బారులు తీరుతుండటం కనిపించింది. తెలంగాణతో పాటుగా దేశంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు మూడురోజు పండుగకోసం వేచి చూస్తున్నారు.

హక్కుదారులెవరు?

సమ్మక్క-సారలమ్మ దేవతలకు జాతరను నిర్వహించే గిరిజనులు ఎవరు? ఆ పూజారులు ఎవరు? హక్కుదారులు ఎవరు? సమ్మక్క సారలమ్మలకు గిరిజనులకు సంబంధం ఏమిటి? ఎందుకు సమ్మక్క-సారలమ్మ జాతర చేస్తున్నారు? అనే అంశాలు తెలుసుకోదగ్గవి. సమ్మక్క-సారలమ్మ జాతరను నిర్వహించేది కోయతెగకు చెందిన గిరిజనులు. అయితే, కోయ తెగలో 12 రకాల వారున్నారు. వారు రాచకోయ. గంపకోయ. గొత్తికోయ. పూసకోయ. గొట్టెకోయ. చెంచుకోయ. పారటాకుల కోయ. గీతకోయ. భాషకోయ. కొండకోయ. వెదురుకోయ. అమ్ముల కోయ. ఈ కోయల్లో వరంగల్ జిల్లాలో రాచకోయ వారున్నారు. ఈ తెగకు చెందిన కోయలే మేడారం సమ్మక్క-సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నారు. వీరే దీనికి హక్కుదారులు, పూజారులు. పూజారులను కోయలు వడ్డెలు అని కూడా అంటారు.
కోయ తెగలో గోత్రాలుంటాయి. ఒక్కొక్క గోత్రానికి ఒక్కొక్క దేవత ఇలవేల్పుగా ఉంటుంది.డోలి, పట్టడి వారి కుల పురాణం ప్రకారం ఆసాసరావు, నూలిముత్తికి నాగులమ్మ, సడలమ్మ, సారలమ్మ, సీడలమ్మ, పుట్టలమ్మ అనే ఐదుగురు ఆడ సంతానం. సడలమ్మనే సమ్మక్క అంటారు. ఆసాసరావు. దూలిముత్తి సమ్మక్కకు పెండ్లి చెయ్యాలని పగిడిద్ద రాజును చూస్తారు. పగిడిద్ద రాజును సమ్మక్క చూస్తే సొల్లు కార్చుతూ, కుష్టువ్యాధి కలిగి, ముసలివాడిలా దుర్వాసనతో ఉంటాడు. అతణ్ని చూసి సమ్మక్క మెచ్చదు. సమ్మక్క మెచ్చనందువల్ల తల్లిదండ్రులు పగిడిద్దరాజుకు నాగులమ్మనిచ్చి పెండ్లి చేయడానికి నిర్ణయిస్తారు. పెళ్లి కోసం పోలు మీదికి పగిడిద్ద రాజు వచ్చి కూర్చున్నాడు. నాగులమ్మను పెండ్లికూతురును చేసి, ఆమెను తీసుకుని సమ్మక్క పోలు మీదికి వచ్చి పగిడిద్ద రాజును చూస్తుంది. తను చూసినవుడు అంధ వికారం కలిగి కుష్టువ్యాధితో, సొల్లు కారుతూ, ముసలి వాడిలా ఉన్నవాడు పెండ్లి పీటల మీద కూర్చునేటప్పటికి నొసట చిత్ర కన్ను, అరికాళ్ల దేవర పద్మం, పల్లె పరుసా మాను, వీపున వింజామర, మహాసుందరంగా అబ్బా..! సూర్యుడా, నువ్వు పొడవకు నేనే పొడుస్తానని భరభర మండుకుంటూ వచ్చినట్టు కన్పిస్తాడు.పగిడిద్ద రాజును చూసిన సమ్మక్క ఇంత అందగాడా. అని ఆశ్చర్యపోయి, మనసుపడి, నాగులమ్మను కూర్చుండబెట్టి, పగిడిద్ద రాజు, నాగులమ్మల మధ్య పోలులో తానూ వచ్చి కూర్చుంటుంది. పగిడిద్ద రాజు నాగులమ్మపై తలవాలు, బియ్యం పోస్తే అవి సమ్మక్కపై పడతాయి. ఇది చూసిన కులపెద్ద (తల్పతి) ఇది సరికాదని సమ్మక్కను పోలునుండి బయటికి పంపిస్తారు. సమ్మక్క అక్కడి నుండి అటే వెళ్లి పోతుంది. పెండ్లి చేసుకోదు. కానీ, పగిడిద్ద రాజుతో పెండ్లి జరిగినట్లే ఆమె భావిస్తుంది. దెవమె దేశాలకు వెళ్లి పోతుంది.

స్థల పురాణం

మేడారం గ్రామంలో సమ్మక్క సారల మ్మలకు ఒక ప్రత్యే కమెన ఆకారం లేదు. గద్దెలు నిర్మించి, వాటికి ఒక కర్ర నాటి ఉంటుంది. వీటిని సమ్మక్క, సారలమ్మల గద్దెలు అంటారు. ఆ గద్దెలకు సంబం ధించిన స్థల పురాణం ఒకటి ప్రచారంలో ఉంది. ప్రతాపరుద్రుడు కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న కాలంలో మేడారం ప్రాంతాన్ని సామంతుడిగా పగిడిద్ద రాజు పాలించేవాడు. అతను ప్రతి యేటా ప్రతాపరువూదునికి కప్పం చెల్లించేవాడు. ఇలా ఉండగా ఒకనాటి ప్రకృాఎతి వెపరీత్యాల వల్ల వర్షం పడక కరువు వస్తుంది. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా గిరిజనులు పన్ను చెల్లించనందున పగిడిద్ద రాజు ప్రతాపరుద్రునికి కప్పం చెల్లించలేకపోతాడు. ప్రతాపరుద్రుడు అపార్థం చేసుకొని, కప్పం కట్టకుండా, తానే స్వయంగా రాజుగా ప్రకటించుకున్నాడని, యుగంధరునితో పాటు సైన్యాన్ని పగిడిద్ద రాజు పైకి దండయావూతకు పంపిస్తాడు. పగిడిద్ద రాజు ఆ సైన్యంతో యుద్ధం చేసి మరణిస్తాడు. భర్త మరణ వార్త విన్న సమ్మక్క యుద్ధానికి వచ్చి తానూ మరణిస్తుంది. ఆ తర్వాత సారలమ్మ, జంపన్న, గోవిందరాజులు కూడా యుద్ధంలో మరణిస్తారు.

జాతర రద్దీని తట్టుకోలేక ..

ఎవరైనా జాతర సమయంలోనే వచ్చి మొక్కులు తీర్చుకోవాలనుకుంటారు. 20 ఏళ్ల క్రితం గద్దెలపైకి వెళ్లి అమ్మలను తాకే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ వీలు లేదు. తీసుకువచ్చిన కానుకలను గద్దెలపై వేసే అవకాశం ఉండటం లేదు. ముందుగా వెళ్తే గద్దెలపైకి వెళ్లడంతోపాటు అమ్మలను తనివితీరా దర్శించుకునే అవకాశం లభిస్తోంది.

రాహుల్ రాక..

కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు రాహుల్ ఇప్పటికే దేవాలయాలు, మందిరాల్లో పర్యటనకు ఆసక్తి కనబర్చుతున్న ఈ క్రమంలో ఇటు తెలంగాణ పర్యటనకు రావడం దాంతోపాటుగా ప్రతిష్టాత్మక జాతరకు రావాలని స్దానిక కాంగ్రెస నేతలు కోరిన వెంటనే అంగీకరించినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పర్యటన మేడారం జాతరకు ముందుగాని తరువాత గాని ఉంటుందని సమాచారం.





భక్తులు సమర్పించిన చీరలు, కానుకలతో సమ్మక్క సారలమ్మ దేవతలు



నాగశౌర్యలో నన్ను నేను చూసుకున్నాను!

ఛలో ప్రి రిలీజ్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి




యంగ్ హీరో నాగశౌర్య హీరోగా రష్మిక మండన్నా హీరోయిన్‌గా ఐరా క్రియేషన్స్ పతాకంపై శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్పణలో వెంకీ కుడుముల దర్శకత్వంలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్న చిత్రం 'ఛలో'. ఈ చిత్రం టీజర్‌కి, ట్రైలర్‌కి సోషల్ మీడియాలో హైయ్యస్ట్ వ్యూస్ వస్తున్నాయి. మహతి స్వర సాగర్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'చూసి చూడంగానే' పాట సంగీత ప్రియుల్ని ఆకట్టుకుంటోంది. అన్ని పాటలు మంచి హిట్ అవడంతో మ్యూజికల్‌గా ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. కాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ హైదరాబాద్ యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో అభిమానులు, సినీ ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరవ్వగా, ప్రముఖ దర్శకులు వంశీ పైడిపల్లి, నందినిరెడ్డి, ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్, సంగీత దర్శకులు మహతి స్వర సాగర్, కళ్యాణి మాలిక్, నటి ప్రగతి, చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ – "ఈ ఫంక్షన్‌కి నేను రావడం ఏంటి అని అందరికీ అన్పించొచ్చు. నాగశౌర్య నన్ను కలవాలని చాలాసార్లు ఫోన్ ద్వారా మా ఆఫీస్‌కి కాంటాక్ట్ చేశాడు. నేను అందుబాటులో లేక రెస్పాండ్ కాలేకపోయాను. మళ్ళీ మళ్ళీ ఫోన్ చేస్తే ఎందుకో.. ఏమిటోనని రమ్మన్నాను. వారి అమ్మగారితో మా ఇంటికి వచ్చారు. ప్రీ రిలీజ్ ఫంక్షన్ చేస్తున్నాం. మీ సమక్షంలో జరగాలి. తప్పకుండా రావాలని అడిగాడు. ఒక్క నిమిషం ఆలోచించకుండా నాగశౌర్యకి వస్తాను అని చెప్పాను. దీనికి కారణం ఒక్కసారి గతంలోకి వెళ్లాలి. నా కెరీర్ బిగినింగ్ స్టేజ్‌లో ఆ రోజుల్లో నా సినిమా హండ్రెడ్ డేస్ ఫంక్షన్‌కి నేను అభిమానించే ఓ పెద్ద స్టార్ వస్తే బాగుంటుంది. ఆ ఉత్సాహం, ప్రోత్సాహం వేరు అని అడిగితే.. ఆయన బిజీగా రాలేని పరిస్థితి వుండి రాలేకపోతున్నాను.. ఏమీ అనుకోవద్దు అని చెప్పడం జరిగింది. ఆయన లేకుండా ఆ ఫంక్షన్ తూతూ మంత్రంగా చేసుకున్నాం. ఆరోజు నాకు చాలా డిజప్పాయింట్‌గా అన్పించింది. ఆ సంఘటన గుర్తుకొచ్చినప్పుడు నాగశౌర్యలో నన్ను నేను చూసుకున్నాను. నన్ను రమ్మని కోరుతున్నాడు అంటే ఆ ఉత్సాహం, ఆ ప్రోత్సాహం వేరు కాబట్టి నాగశౌర్యకి ప్రోత్సాహం ఇవ్వాలి. అతన్ని ఉత్సాహపర్చాలి. ఒక ఆర్టిస్ట్‌గా ఎంత మోటివేట్ చేస్తుంది అనేది నాకు తెల్సు. నేను చవి చూశాను. అలాంటి ఫీలింగ్ నాగశౌర్యకి ఇవ్వాలి అని వెంటనే వస్తానని చెప్పటంతో చాలా ఆనందించాడు. నాగశౌర్య సినిమాలు పెద్ద స్క్రీన్ మీద ఏదీ చూడలేదు. మా నిహారికతో చేసిన సినిమా టీవీలో చూశాను. చాలా హ్యాండ్‌సమ్‌గా వున్నాడు. స్పార్క్‌గా వున్నాడు. మంచి పర్సనాల్టీతో బావున్నాడు. ఇలాంటి హీరోలు ఖచ్చితంగా ఇండస్ట్రీకి రావాలి, కావాలి. అప్పుడే ఇండస్ట్రీకి ఒక ఫ్రెష్‌నెస్, కొత్త ఉత్సాహం వుంటుంది. నాగశౌర్యలాంటి నటులు ఇండస్ట్రీకి వస్తే ఫ్రెష్‌నెస్సే కాదు కొత్త రక్తం కూడా ఇండస్ట్రీకి వచ్చినట్లుగా వుంటుంది. ఒలింపిక్ గేమ్స్‌కి వెళ్లే ఆటగాళ్లు వన్‌వీక్ ముందు రక్తం డొనేట్ చేస్తారు. ఆ తర్వాత కొత్త రక్త కణాలతో ఫ్రెష్‌నెస్ వస్తుంది. అప్పుడు స్పోర్ట్స్ పర్సన్స్‌కి వచ్చే నూతన ఉత్సాహం వేరు. ఒలింపిక్స్‌లో కొత్త ఉత్సాహంతో ప్లేయర్స్ ఎలా పరుగెడతారో అదేరకంగా ఈ పరిశ్రమకి నాగశౌర్యలాంటి కొత్త నటులు కావాలి. రెండు మూడు సంవత్సరాలుగా చూస్తే పెద్ద హీరోల సినిమాలు ఎంత హిట్ అయ్యాయో యంగ్ హీరోస్ చిత్రాలు కూడా అంతకంటే హిట్ అయ్యాయి. ఇది చాలా హెల్దీ వాతావరణం. 'ఉయ్యాలా జంపాలా' 'పెళ్ళి చూపులు', 'అర్జున్ రెడ్డి' 'ఊహలు గుసగుసలాడే', 'శతమానం భవతి' 'ఫిదా', అలాగే ఈమధ్య రిలీజ్ అయిన 'హలో' ఇవన్నీ ప్రేక్షకుల ఆదరణ పొందాయి. కొత్తవారిని అక్కున చేర్చుకుని ఇండస్ట్రీలో మంచి స్థానాన్ని ఇచ్చే గొప్ప మనసున్న ప్రేక్షకులు తెలుగు ప్రేక్షకులు. 'ఛలో' కూడా పెద్ద స్థాయిలో విజయం సాధించాలని నాగశౌర్య కెరీర్‌లో 'ఛలో' బెస్ట్ సినిమాగా నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. 'ఛలో' ట్రైలర్ చూశాక ఆంధ్ర, తమిళనాడు బోర్డర్‌లో జరిగే ప్రేమకథా చిత్రంలా కన్పిస్తుంది. బోర్డర్‌లో జనరల్‌గా ఉద్రిక్త వాతావరణం వుంటుంది. అలాంటి వాతావరణంలో యాక్షన్ డ్రమెటిక్ సీన్స్‌కి, రెండు భాషల వారి మధ్య జరిగే సన్నివేశాలు అద్భుతంగా వుంటాయి. ట్రైలర్ చూడగానే ఈ సినిమా ఎంత త్వరగా చూడాలా అని నాకు అన్పించింది. ఈ సినిమా ఖచ్చితంగా అందర్నీ అలరించే సినిమా అవ్వాలని శంకర్ ప్రసాద్, గౌతం, ఉషగారికి వారి బేనర్‌లో మంచి సినిమాగా నిలవాలని ఆశిస్తున్నాను. వెంకీ కుడుముల ఒక డైరెక్టర్‌లా కన్పించలేదు. అభిమానుల్లో ఒకడిగా అన్పించాడు. తన ఎమోషన్ చూస్తుంటే నా అభిమాని ఒక డైరెక్టర్ అయ్యాడు. ఈ సినిమా అందర్నీ అలరించి సూపర్‌డూపర్ హిట్ అవ్వాలని కోరుకుంటూ, ఇలాంటి సినిమాలు విజయం పరిశ్రమకి అవసరం. అందరూ సినిమా చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా" అన్నారు.

చిత్ర దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ – "చిరంజీవిగారికున్న ఫ్యాన్స్, భక్తుల్లో నేను ఒకడ్ని. 'ఇంద్ర', 'ఠాగూర్' ఎన్నో సినిమాలకి కటౌట్‌లు కట్టాను. అయితే ఆయనను కలిసే అవకాశం మాత్రం రాలేదు. మా సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో కలుస్తానని అస్సలు ఊహించలేదు. ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ని అయిన నన్ను డైరెక్షన్ ఛాన్స్ ఇచ్చిన ఐరా క్రియేషన్స్‌కి, నాగశౌర్యకి థాంక్స్. శంకర్ ప్రసాద్, ఉషగారు లేకపోతే ఈ సినిమా వచ్చేది కాదు. సాయి శ్రీరామ్ వండ్రఫుల్ విజువల్స్ ఇచ్చారు. సాగర్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చాడు' అన్నారు.

హీరో నాగశౌర్య మాట్లాడుతూ – "నేను చాలా చిన్నవాణ్ణి. చిరంజీవిగారి చెయ్యి నా మీద పడింది. ఇది చాలు నాకు. ఎప్పటికీ మెగాస్టార్ కుర్చీ మెగాస్టార్‌గారిదే. మళ్ళీ జన్మంటూ వుంటే మా అమ్మా, నాన్నలకే పుడతాను. మెగాస్టార్ అభిమానిగానే పుడతాను. నన్ను సపోర్ట్ చేయడానికి వచ్చిన చిరంజీవిగారికి చాలా చాలా థాంక్స్. వెంకీ చాలా అద్భుతమైన డైరెక్టర్. టు ఇయర్స్‌లో వెంకీ పెద్ద డైరెక్టర్ అయి చిరంజీవిగారితో సినిమా చెయ్యాలని కోరుకుంటున్నాను. కెమెరామెన్ సాయిశ్రీరామ్ లేకుండా ఈ సినిమా లేదు. మా ఐరా క్రియేషన్స్ పెట్టి వాళ్లమే కాదు. మా టీమ్ అందరూ చాలా కష్టపడి వర్క్ చేశారు. అందరికీ థాంక్స్" అన్నారు.

ఓ సైనికా నీకిదే మా కానుక



సరిహద్దున నువ్వు లేకుంటే ఏ కనుపాప కంటి నిండుగా నిదరపోదురా.. నిదరపోదురా. నిలువెత్తున నిప్పు కంచెవై నువ్వుంటేనే జాతి బావుటా ఎగురుతుందిరా.. పైకెగురుతుందిరా. ఇల్లే ఇండియా.. దిల్లే ఇండియా. నీ తల్లే ఇండియా. తన భరోసా నువ్వే దేశం కొడకా. సెలవే లేని సేవకా.. ఓ సైనికా. పనిలో పరుగే తీరికా.. ఓ సైనికా. ప్రాణం అంత తేలికా.. ఓ సైనికా. పోరాటం నీకో వేడుకా.. ఓ సైనికా...'

మన కోసం దేశ సరిహద్దుల్లో కంటి మీద కునుకులేకుండా కాపలా కాసే సైనికుడిని అల్లు అర్జున్ కీర్తించిన తీరు ఇది. గణతంత్ర దినోత్సవం నాడు మన సైనికుడిని కీర్తించడం కన్నా గొప్ప దేశభక్తి ఏముంటుంది. అందుకే ఆ సైనికుడిని కీర్తిస్తూ అల్లు అర్జున్ ఓ కానుక ఇచ్చాడు. అదే ఈ పాట. అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా'. వక్కంతం వంశీ దర్శకుడు. రామలక్ష్మి సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీషా శ్రీధర్ లగడపాటి, బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బన్నీ సైనికుడిగా కనిపించనున్న సంగతి తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా ఆ సినిమాలోని 'సైనిక' సాంగ్‌ను విడుదల చేశారు.

తల్లి రూప్ కి రాణి తనయ రీమేకుల రాణి



తెలుగులో 'జగదేక వీరుడు అతిలోక సుందరి' అనే పేరు గల సినిమా చేసినప్పటినుంచి ఆమెను అందరూ 'అతిలోక సుందరి' అని పిలవడం మొదలు పెట్టారు. ఇప్పటికీ ఆ పిలుపును కొనసాగిస్తూనే ఉన్నారు. అలాగే ఈ సినిమా టైటిల్ స్ఫూర్తితో హిందీలో 'రూప్ కి రాణి చోరోంకి రాజా' అనే సినిమా తీశారు శ్రీదేవితో. శ్రీదేవి భర్త బోనీకపూర్ సోదరుడు అనిల్ కపూర్ ఈ చిత్రంలో హీరో. ఇప్పుడిదంతా ఎందుకంటే.. అతిలోక సుందరిగా, రూప్ కి రాణిగా నీరాజనాలందుకున్న శ్రీదేవికి వారసురాలిగా తెరంగేట్రం చేస్తున్న జాన్వీ కపూర్ వరసగా రీమేక్ సినిమాలకు సంతకాలు చేస్తోంది. మరాఠీలో అద్భుత విజయం సాధించిన 'సైరాత్' చిత్రంతో ఎంట్రీ ఇస్తున్న జాన్వి రెండో చిత్రం కూడా ఓ రీమేక్ చిత్రం కానుండడం అందరి దృష్టినీ అమితంగా ఆకర్షిస్తోంది. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎన్టీఆర్–కాజల్ జంటగా నటించిన 'టెంపర్' చిత్రం హిందీ రీమేక్‌లో హీరోయిన్‌గా జాన్విని ఎంపిక చేశారని తెలుస్తోంది. రణవీర్ సింగ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి రోహిత్ శెట్టి దర్శకత్వం వహించనున్నారు. ఈ విషయం అధికారికంగా త్వరలో ప్రకటించనున్నారు. వరసగా రెండు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ రీమేక్స్ చేస్తున్న జాన్విని 'రీమేకుల రాణి'గా పిలవడం తథ్యం!!

భరత్ అనే నేను



సూపర్‌స్టార్ మహేష్ బాబు, సూపర్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న భారీ చిత్రం 'భరత్ అనే నేను' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఉదయం 7 గంటలకు 'భరత్ అనే నేను' ఫస్ట్ ఓత్, 8 గంటలకు లోగో, 9 గంటలకు ఫస్ట్ లుక్ విడుదలైంది. ఈ సందర్భంగా దర్శకుడు కొరటాల శివ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ విడిపోక ముందు జరిగే ఫిక్షనల్ పొలిటికల్ డ్రామా ఇది. ఈ సినిమా ప్రమోషన్‌కి జనవరి 26 మంచి సందర్భం అని మేమంతా భావించి 'భరత్ అనే నేను' ఫస్ట్ ఓత్ పేరుతో ఉదయం 7 గంటలకు ఆడియోను రిలీజ్ చేశాం. ఇలాంటి కంటెంట్‌కి వీడియో కంటే ఆడియోను రిలీజ్ చేస్తే మంచి ఇంపాక్ట్ ఉంటుందని మేమంతా భావించాం. అందుకే మహేష్‌బాబు వాయిస్‌తో ఫస్ట్ ఓత్‌ని రిలీజ్ చేయడంతో ప్రమోషన్ స్టార్ట్ చేశాం" అన్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దానయ్య డి.వి.వి. మాట్లాడుతూ "ఈరోజు ఉదయం విడుదల చేసిన 'భరత్ అనే నేను' ఫస్ట్‌లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించి రామ్‌లక్ష్మణ్ నేతృత్వంలో క్లైమాక్స్ చిత్రీకరణ జరుగుతోంది. మహేష్‌గారితో కొరటాల శివ కాంబినేషన్‌లో ఇంత భారీ చిత్రం చేయడం చాలా ఆనందంగా ఉంది. మా బేనర్‌కి ఇది ఓ ప్రెస్టీజియస్ మూవీ అవుతుంది" అన్నారు.

చేసుకున్న బాసలు చెరిగిపోవని.. మరచిపోనని..



అరుణ్ రాహుల్, అంజనా జంటగా సుమన్, భానుచందర్ ప్రధాన పాత్రల్లో కట్ల రాజేంద్ర ప్రసాద్ దర్శకత్వంలో కె జె రాజేష్ నిర్మిస్తున్న చిత్రం చేతిలోన చెయ్యేసి చెప్పుబావా శుక్రవారం అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభం అయింది. హీరో హీరోయిన్స్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత సాయి వెంకట్ క్లాప్ కొట్టారు. నటులు సుమన్, భానుచందర్ దర్శకుడికి స్క్రిప్ట్ అందచేశారు.

హీరో రాజేష్ మాట్లాడుతూ .. మలయాళం, తమిళ భాషల్లో నటించిన నేను మొదటిసారి తెలుగు సినిమాలోకి ఎంట్రీ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. బాహుబలి లాంటి అద్భుత చిత్రాన్ని అందించిన టాలీవుడ్ లాంటి పెద్ద పరిశ్రమలో హీరోగా నిలబడాలని ఉంది. మంచి కథతో చేస్తున్న ప్రయత్నాన్ని సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ చిత్రానికి సంగీతం : పార్థ సారధి , కెమెరా : వేణు మురళీధరన్ వి, ఆర్ట్ : శ్రీను , కథ – నిర్మాత – కె జె రాజేష్ , డాన్స్ – స్క్రీన్ ప్లే – డైలాగ్స్– దర్శకత్వం – కట్ల రాజేంద్ర ప్రసాద్ .

ఫన్ లవర్స్ హార్ట్స్ టచ్ చేసే సినిమా



రన్ రాజా రన్ చిత్రంలో తెలుగు రంగ ప్రవేశం చేసిన చిన్నది సీరత్ కపూర్. ఆ చిత్రం ఘన విజయం సాధించడంతో అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోకుండా వరుసగా సినిమాలు చేస్తూ లైమ్ లైట్‌లో ఉంటూనే ఉన్న సీరత్ తాజాగా నటించిన చిత్రం 'టచ్ చేసి చూడు' ఫిబ్రవరి 2న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఇందులో నా పాత్ర భిన్నంగా ఉంటుంది. హీరోని డామినేట్ చేసే బాబిలీ క్యారక్టర్. రవితేజలాంటి పెద్ద హీరోతో నటించడం చాలా హ్యాపీగా ఉంది. మొన్న నాగార్జునతోనూ ఒక సినిమా (రాజుగారి గది) చేయడం గర్వంగా ఉంది. రవితేజ విషయానికి వస్తే.. ఆయన చాలా సింపుల్‌గా ఉంటారు. సెట్స్‌లో సరదాగా ఉంటారు. ఇండస్ట్రీలో ఇన్నేళ్లు ఉన్న తర్వాత కూడా అలా ఉండటం మామూలు విషయంకాదు. ఎప్పుడూ ఎనర్జీగా, లైఫ్‌ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇక డైరెక్టర్ విక్రమ్ సిరికొండ గురించి చెప్పాలంటే.. ఆయన చాలా పెద్ద డైరెక్టర్ అవుతారు. తను ఏం తీయాలనుకుంటున్నారనే దానిపై ఆయనకు పూర్తి క్లారిటీ ఉంటుంది. ప్రతి క్యారక్టర్‌ని చాలా బ్యూటిఫుల్‌గా డిజైన్ చేశారు. ప్రొడ్యూసర్ బుజ్జిగారు మేకింగ్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. నా నెక్ట్స్ సినిమా రానా దగ్గుబాటి సురేష్ ప్రొడక్షన్లో చేస్తున్నాను. రవికాంత్ పేరెపు డైరెక్టర్. 'గుంటూరు టాకీస్' సిద్ధు అందులో హీరో.

అనసూయ అడ్డా

అనసూయను అందరూ బుల్లితెర అనుష్క అంటారు. అందుకేనేమో 'భాగమతి' విడుదల సందర్భంగా ఈ భామ తన కొత్త ఫోటో షూట్ నుంచి కొన్ని హాట్ పిక్స్ సెలెక్ట్ చేసి సోషల్ మీడియాలో వదిలింది. పెళ్లి చేసుకొని, మాతృత్వాన్ని అనుభూతించడం కోసం ఉదయభాను తీసుకొన్న గ్యాప్‌లో చెలరేగిపోయి తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న అనసూయ చాలా ప్లాన్డ్‌గా తన క్రేజ్‌ని కాపాడుకుంటూ వస్తోంది. అప్పట్లో ఉదయభాను అందుబాటులో లేని సోషల్ మీడియాని అడ్డాగా చేసుకొని అనసూయ ఎప్పటికప్పుడు తన ఫ్యాన్ ఫాలోయింగ్‌ని పెంచుకుంటూ పోతోంది. అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్ ఎకౌంట్‌లో తాజాగా పోస్ట్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి!





అశోక చక్ర పురస్కారం అందజేస్తూ రాష్ట్రపతి కోవింద్ భావోద్వేగం

● పురస్కారాన్ని అందుకున్న కార్పొరల్ జ్యోతి ప్రకాశ్ కుటుంబం ● జ్యోతి ప్రకాశ్ భార్య, తల్లికి అవార్డు అందజేసిన రాష్ట్రపతి ● చెమ్మగిల్లిన కోవింద్ కళ్లు .. కర్చీఫ్‌తో తుడుచుకున్న వైనం

న్యూఢిల్లీ : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఒకింత ఉద్వేగం చెందారు. తాను ధరించిన కళ్లజోడు తీసి చెమ్మగిల్లిన తన కళ్లను కర్చీఫ్‌తో తుడుచుకున్న దృశ్యం ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిగింది. అత్యున్నత సేవా పురస్కారమైన అశోక చక్ర అవార్డును ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోని ప్రత్యేక ఫోర్స్ గరుడ్ కమాండోకు చెందిన కార్పొరల్ జ్యోతి ప్రకాశ్ నిరాలా కుటుంబానికి అందజేసే సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. జ్యోతి ప్రకాశ్ నిరాలా భార్య సుష్మా, ఆయన తల్లి మాల్తీ దేవికి ఈ పురస్కారాన్ని అందజేసే సమయంలో రామ్ నాథ్ కోవింద్ కళ్లు చెమ్మగిల్లాయి. కాగా, జమ్మూ కాశ్మీర్‌లో గత ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు టెర్రరిస్టులను జ్యోతి ప్రకాశ్ నిరాలా హతమార్చారు. పరస్పరం కాల్పుల నేపథ్యంలో జ్యోతి ప్రకాశ్ నిరాలా శరీరంలో బుల్లెట్లు దిగినా వెనుకడుగు వేయకుండా ధైర్యసాహసాలను ప్రదర్శించి పోరాడి భద్రతా దళాలకు విజయాన్ని అందించారు. వీరమరణం పొందిన జ్యోతి ప్రకాశ్ నిరాలాకు అశోక చక్ర అత్యున్నత సేవా పురస్కారాన్ని ప్రకటించింది. జ్యోతి ప్రకాశ్ నిరాలా బీహార్ కు చెందిన వ్యక్తి. 2005లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోకి ఆయన ప్రవేశించారు.

ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు







ఇదీ మా సత్తా... పది దేశాల అధినేతల ముందు బలాన్ని చూపిన ఇండియా!

● ఘనంగా 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ● 100 అడుగుల భారీ వేదికపై ఆసీనులైన పది దేశాల అధినేతలు ● ఆకర్షించిన యుద్ధ విమానాలు, క్షిపణులు

న్యూఢిల్లీ : 69వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని న్యూఢిల్లీలో ఘనంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 ఆసియాన్ దేశాలకు చెంది న అధినేతలు ఆసీనులైన వేళ, రాజ్‌పథ్‌లో నిర్వహించిన సైనిక పరేడ్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇండియా సార్వభౌమత్వాన్ని ప్రదర్శిస్తూ, వివిధ ర కాల అత్యాధునిక క్షిపణులు, సైనికుల విన్యాసాలతో సాగిన పరేడ్‌ను ప్రజ లతో పాటు పది దేశాల అధినేతలు కన్నార్పకుండా తిలకించారు. అంతకు ముందు పది దేశాల అధినేతలూ ఒక్కొక్కరుగా రాజ్‌పథ్‌కు వస్తుండగా, ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆహ్వానం పలికారు. ఆపై రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, త్రివిధ దళాధిపతులు వారికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ రాజ్‌పథ్‌కు రావడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా



మొదలయ్యాయి. కాగా, దాదాపు 100 అడుగుల పొడవైన వేదికను అతి థుల కోసం ఏర్పాటు చేయగా, వారి భద్రత నిమిత్తం 60 వేల మంది సిబ్బందిని కేంద్రం ఏర్పాటు చేసింది. ఢిల్లీ పోలీసులతో పాటు బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఆర్ఏఎఫ్ సహా వివిధ విభాగాలు భాగస్వామ్యమయ్యాయి. చుట్టుపక్కల భవనాలపై స్నిపర్స్‌ను ఏర్పాటు చేశారు. ఎయిర్ ఫోర్స్ సీ- 130 జే సూపర్ హెర్క్యులెస్, సీ-17 గ్లోబ్ మాస్టర్, సుఖోయ్ - 30 ఎంకెఐ ఎస్, లైట్ కాంబాట్ తేజాస్ విమానాలు గాలిలో చేసిన విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. సైన్యానికి చెందిన టీ-90 ట్యాంకులు, బ్రహ్మోస్ మిసైల్స్, ఆకాశ్ వెపన్ సిస్టమ్లతో పాటు 113 మంది మహిళలతో కూడిన 'సీమా భవానీ' పరేడ్‌లో కదులుతున్న వేళ ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. బైకులపై జవాన్లు చేసిన విన్యాసాలు కూడా ఆకర్షించాయి.

సిస్టర్ అంటే పిస్టోల్ అనుకుని..

శశి థరూర్ మాటలకు భయపడిన ప్రయాణికుడు



జైపూర్ : కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఫోన్‌లో మాట్లాడిన మాటలు తప్పుగా అర్థం చేసుకున్నాడు ఓ ప్రయాణికుడు. ఆయన మాటలకు భయపడి అతను ఏమి చేశాడో చూడండి. ఇంతకీ జరి గిందేమిటంటే, గురువారం శశి థరూర్ తన సోదరిని రిసీవ్ చేసుకోవడానికి జైపూర్ విమానాశ్రయానికి వెళ్లారు. విమానాశ్రయంలో ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతూ, 'ఢిల్లీ నుంచి నా సిస్టర్ వస్తోంది. ఆమె కోసం విమానాశ్రయంలో ఎదురుచూస్తున్నా' అని చెప్పారు. ఆయన సిస్టర్ అంటే పక్కనే ఉన్న ఓ ప్రయాణికుడికి పిస్టోల్ అని వినపడింది. దాంతో అతను ఏమి చేయాలో తెలీక విమానాశ్రయంలో ఉన్న ప్యానిక్ బటన్ నొక్కాడట. దాంతో ఎయిర్‌పోర్ట్‌లో గందరగోళం నెలకొంది. సిబ్బంది శశి థరూర్ వద్దకు చేరుకొని విచారించారు. ఆయన జరిగిందంతా వివరించడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.


'భారత్ గొప్పది.. స్నేహం విలువైనది'



మాస్కో : దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ ప్ర దాని నరేంద్ర మోడీకి ఓ లేఖ రాశారు. అందులో ముందుగా భారత్‌కు గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెబు తున్నట్లు తెలిపారు. ఆర్థిక, సామాజిక, వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞాన రంగాల లో భారత్ సాధించిన పురోగతి అందరికీ బాగా తెలుసని అన్న ఆయన ప్రపంచానికి భారత్ ఎంతో చేస్తుందని శ్లాఘించారు. అంతర్జాతీయ స్థిం త్వానికి, భద్రతకు, ప్రాంతీయ, గ్లోబల్ ఎజెండాతో ఉన్న సమస్యల పరి ష్కారంలో కూడా భారత్ పాత్ర చాలా గొప్పదని అన్నారు. భారత్‌తో భాగస్వామ్యాన్ని విలువైనదిగా రష్యా ఎప్పటికీ పరిగణిస్తుందని, మున్ముందు కూడా క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం ద్వైపాక్షిక చర్చలతో, మంచి సహకారంతో అన్ని రంగాల్లో కలసి సాగేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పుతిన్ తెలిపారు. భారత ప్రజలు, ప్రధానిగా మీరు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లుతూ విజయ పథాన ముందుకు వెళ్లాలని తాను మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పుతిన్ లేఖలో పేర్కొన్నారు.

మోడీకి తమిళ ప్రజలంటే ఇష్టం: ఇళయరాజా

చెన్నై : ప్రధాని నరేంద్ర మోడీకి తమిళ ప్రజలంటే మక్కువ అని అంటు న్నారు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా. కేంద్ర ప్రభుత్వం గురువారం ఇళయరాజాకు పద్మ విభూషణ్ అవార్డును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇళయరాజా మీడియాతో మాట్లాడారు. 'నాకు పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించారని సమాచార శాఖకు చెందిన ఓ అధికారి ఫోన్ చేసి చెప్పారు. మీకు ఈ అవార్డు అందుకోవడం ఇష్టమేనా అని అడిగారు. నేను ఇష్టమేనని చెప్పాను. అవార్డు తీసుకోవడానికి ఫంక్షన్‌కీ వస్తానని చెప్పాను. మోడీకి తమిళనాడు అన్నా, తమిళ ప్రజలన్నా చాలా ఇష్టం. అందుకే నాకు ఈ గౌరవం దక్కింది. ఆమాటకు వస్తే దక్షిణ భారతావనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నా' అని ఇళయరాజా తెలిపారు. ఇళయరాజాకు, మరి 85 మందికి పద్మ అవార్డులను కేంద్రం ప్రకటించింది. పద్మ విభూషణ్ పురస్కారం అందుకుంటున్న సందర్భంగా ఇళయరాజాకు ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇళయరాజా కంపోజ్ చేసిన 'రాజా! రాజాధిరాజా' తమిళ పాటను పియానోపై వాయిస్తూ, 'భారతీయ చిత్ర



పరిశ్రమలో వెలకట్టలేని ఎన్నో పాటలు అందించి ఎందరో యువ సంగీత దర్శకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన మిమ్మల్ని పద్మ విభూషణ్ వరించింది. కంగ్రాట్స్ సర్' అని పేర్కొన్నారు. దేవిశ్రీతో పాటు ప్రముఖ నటులు రజనీకాంత్, కమల్ హాసన్, ఎఆర్ రెహమాన్ ట్విటర్ వేదికగా ఇళయరాజాకు అభినందనలు తెలిపారు.

దక్షిణ కొరియా ముందు కిమ్ జాంగ్ అనూహ్య ఆఫర్

● ఆశ్చర్యపోతున్న ప్రజలు ● కొరియా దేశాల విలీనానికి పిలుపు ఇచ్చిన కిమ్ ● ఎవరి సహాయం లేకుండా ముందడుగు వేద్దామని పిలుపు ● మనసులో ఆలోచన వేరేగా ఉందంటున్న పరిశీలకులు

సియోల్ : ప్రపంచమంతా నమ్మలేని విధంగా ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ తాజాగా మాట్లాడారు. స్వదేశీయులు సైతం తమ నేత ఇలాంటి వ్యాఖ్యలు చేశారా? నిజమేనా? అని చర్చించుకుంటూ, అదే జరిగితే ఎంత బాగుంటుందోనని అనుకుంటున్నారట. ఇంతకీ కిమ్ ఏమన్నారో తెలుసా? ఉత్తర కొరియా, దక్షిణ కొరియా విలీనమైపోయి, సమష్టిగా అభివృద్ధి చెందాలన్నది తమ అభిమతమని తెలిపారు. ఎవరి సహాయం లేకుండా ముందడుగు వేయాలంటే, రెండు దేశాలూ కలవాలని ఆయన పిలుపు ఇచ్చారు. కొరియన్లు అందరూ ఒకరికి ఒకరు తోడుగా నిలవాలని, ఏకీకరణను వ్యతిరేకించే వారికి ఎదురొడ్డి నిలవాలని చెప్పుకొచ్చారు. రెండు దేశాల విలీనానికి ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని, వాటిని తాను ఎదిరిస్తానని కూడా చెప్పారు. ఇది ఇలా ఉండగా, కిమ్ పైకి మాత్రమే ఏకీకరణ మంత్రం జపిస్తున్నారని, ఆయనది దొంగాట అని కొందరు పరిశీలకులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో దక్షిణ కొరియాలోని ప్యాంగ్ చాంగ్‌లో వింటర్ ఒలింపిక్స్ జరగనుండగా, ఇరు దేశాల క్రీడాకారులూ కలసి మార్చ్ పాస్ట్ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదన కూడా కిమ్ నుంచి రాగా దక్షిణ కొరియా అంగీకరిం చింది. ఆపై కిమ్ తన దేశం నుంచి చీర్ లీడర్స్‌ను కూడా పంపించారు. ఆ బాధ్యతలను స్వయంగా తన రహస్య ప్రియురాలికి అప్పగించా రు. కాగా, పైకి ఇలా ఉన్న కిమ్ తన సైన్యానికి వేరే తరహా ఆదేశా లు ఇచ్చారని తెలుస్తోంది. ఉత్తర కొరియా 70వ సైనిక వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 8న పెద్ద ఎత్తున మిలిటరీ



పరేడ్‌ను రాజధాని ప్యాంగ్ యాంగ్‌లో నిర్వహించి తన దేశ బలాన్ని చూపాలని ఆయన ఆదేశించినట్టు సమాచారం. ఏది ఏమైనా కిమ్ తాజా ప్రతిపాదనపై ఇప్పుడు తెగ చర్చ జరుగుతోంది.

రాహుల్ మౌనం కాంగ్రెస్‌కే ప్రమాదం

న్యూఢిల్లీ : బాలీవుడ్ చిత్రం 'పద్మావత్'కు వ్యతిరేకంగా ఆరేడు రాష్ట్రాల్లో ఆందోళన చేస్తూ కర్ణిసేన కార్యకర్తలు విధ్వంసానికి దిగుతున్నా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇంత వరకు నోరు విప్పి నిర్ద్వం దంగా ఖండించక పోవడం పట్ల ప్రగతిశీల పౌరుల్లో విస్మయం వ్యక్తం అవుతుంది. తనకు తాను లౌకిక పార్టీగా, ప్రగతిశీల శక్తిగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ భావ ప్రకటన స్వేచ్ఛను వ్యతిరేకిస్తున్న రాజ్‌పుత్‌లను ఎందుకు ఖండించడం లేదు? రాజస్థాన్ రాష్ట్రంలో రానున్న ఉప ఎన్ని కలు, ఆ తరువాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వోట్ల కోసం రాజీ పడు తోందా? రాజ్‌పుత్‌లు పార్టీకి దూరం అవుతారని భయపడుతోందా? హర్యానాలో ఓ చిన్న పిల్లల స్కూల్ బస్సుపై జరిగిన రాళ్ల దాడి వార్త దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో ఎంత పెద్ద కారణం ఉన్నప్పటికీ పిల్లలపై జరిగిన దాడిని ఎవరూ సమర్థించు కోలేరు అని ట్వీట్ ద్వారా మాత్రమే రాహుల్ గాంధీ తేలిగ్గా స్పందించారు. మీరు చేస్తున్నది తప్పు అంటూ బహిరంగంగా రాజ్‌పుత్‌లను నిలదీయా ల్సిన రాహుల్ మెతక వైఖరిని అవలంబించడాన్ని ప్రగతిశీల పౌరులు, ముఖ్యంగా మేధావులు విమర్శిస్తున్నారు. గోవధను నిషేధిస్తూ బీజేపీ పాలిత రాష్ట్రాలు తీసుకువచ్చిన కఠిన చట్టాలను నిరోధించడంలో విఫల



మైన కాంగ్రెస్ పార్టీ ఆ తరువాత గో రక్షకుల పేరిట జరిగిన దాడుల నుంచి దళితులను, మైనారిటీలను రక్షించడంలో ఇలాంటి మెతక వైఖరి కారణంగానే విఫలమైంది. ఇప్పుడు రాజ్‌పుత్‌ల ఆందోళన పట్ల కూడా రాహుల్ గాంధీ తన మౌనాన్ని కొనసాగించినట్లయితే మున్ముందు అందు కు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని రాజకీయ పరిశీలకులు భావి స్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రాజ్‌పుత్‌లు ఆందోళన చేస్తున్నారు గదా! పైగా రాజ్‌పుత్‌లకు రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైనందున వారంతా బీజేకీ వ్యతిరేకంగా ఉన్నారు కదా! అలాంటి వారిని ఖండించి దూరం చేసుకోవడం ఎందుకు? అని కాంగ్రెస్ పార్టీ భావిస్తుండవచ్చు. అప్పుడు ఇక్కడ పార్టీ నైతిక ప్రవర్తన ప్రశ్నార్థకం అవుతుందన్న విషయాన్ని గ్రహించకపోతే ప్రమాదం. 'పద్మావత్' సినిమా ను తమ రాష్ట్రంలో నిషేధించాలని రాజస్థాన్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసి నప్పుడు కూడా రాహుల్ గాంధీ అది సరైన మార్గం కాదని నచ్చచెప్పలేక పోయారు. దాంతో కొందరి మనోభావాలను దెబ్బ తీసే చారిత్రక చిత్రా లను తీయకపోవడమే మంచిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ వ్యాఖ్యానించే వరకు వెళ్లింది. ఈ పరిణామాలన్నీ కాంగ్రెస్‌కు ఉన్న సెక్యులర్ భావాలను చెరిపేస్తాయని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తు న్నారు. రాజులకు పుత్రులుగా చెప్పుకునే రాజ్‌పుత్‌ల పూర్వీకులు ఎక్కు వగా మొగల్ చక్రవర్తులు దగ్గర సామంత రాజులుగా పని చేశారు. ఆ తరువాత బ్రిటీష్ ఇండియా సైన్యంలో చేరి మార్షల్ రేస్ (సుశిక్షితులైన యోధులు) అని పిలిపించుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరు వాత భూస్వాములుగా ఉత్తర భారతమంతా విస్తరించారు. రాజస్థాన్‌లో అధికంగా ఉన్న రాజ్‌పుత్ యువత ప్రభుత్వ ఉద్యోగ, విద్యా రంగాల్లో రిజ ర్వేషన్ల కోసం పోరాడేందుకు ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఆధ్వర్యాన 2006లో శ్రీరాజ్‌పుత్ కర్ణి సేనగా ఏర్పడింది. ఆ తరువాత వివిధ రాజ కీయ పార్టీలకు అనుకూలంగా మూడు ముక్కలుగా విడిపోయింది.







ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్య మాలిక

పద్మ అవార్డు వాజేతలు

● మహేంద్రసింగ్ ధోనీకి పద్మభూషణ్
● ముగ్గురికి పద్మవిభూషణ్, 9 మందికి పద్మభూషణ్
● 73 మందికి పద్మశ్రీ పురస్కారాలు

న్యూఢిల్లీ,: వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. 2018 సంవత్సరానికిగాను ముగ్గురికి పద్మవిభూషణ్, 9మందికి పద్మభూషణ్, 73మందికి పద్మశ్రీ అవార్డులను గురువారం ప్రకటించారు. సంగీత దర్శకుడు ఇళయరాజాను పద్మవిభూషణ్ అవార్డు వరించింది. పద్మ అవార్డుల్లో తెలంగాణకు చోటు దక్కలేదు. విదేశీయులకు 16, రాష్ట్రాల వారీగా మహారాష్ట్రకు 11, కర్ణాటకకు 7, తమిళనాడుకు 6చొప్పున అవార్డులు దక్కాయి.

పద్మవిభూషణ్

	పేరు	రంగం	రాష్ట్రం
1.	ఇళయరాజా కళలు	(సంగీతం)	తమిళనాడు
2.	గులాం ముస్తాఫా ఖాన్	కళలు(సంగీతం)	మహారాష్ట్ర
3.	పరమేశ్వరన్	సాహిత్యం, విద్య	కేరళ

పద్మభూషణ్

	పేరు	రంగం	రాష్ట్రం
1.	పంకజ్ అద్వానీ	క్రీడలు(బిలియర్డ్స్)	కర్ణాటక
2.	పిలిపోస్ మార్ క్రైసోస్తమ్	ఆధ్యాత్మికం	కేరళ
3.	మహేంద్రసింగ్ ధోనీ	క్రీడలు(క్రికెట్)	జార్ఖండ్
4.	అలెగ్జాండర్ కడకిన్ (విదేశీయుడు/మరణానంతరం)	ప్రజాసంబంధాలు	రష్యా
5.	రామచంద్రన్ నాగస్వామి	పురావస్తు	తమిళనాడు
6.	వేద్‌ప్రకాశ్ నందా	సాహిత్యం, విద్య	అమెరికా
7.	లక్ష్మణ్ పాయ్	సంగీతం	గోవా
8.	అరవింద్ పారిక్	సంగీతం	మహారాష్ట్ర
9.	శారద సిన్హా	సంగీతం	బీహార్

పద్మశ్రీ

	పేరు	రంగం	రాష్ట్రం
1.	అభయ్‌బంగ్ రాణిబంగ్	వైద్యం	మహారాష్ట్ర
2	దామోదర్ గణేశ్ బపత్	సామాజిక సేవ	ఛత్తీస్‌గఢ్
3.	ప్రఫుల్లా గోవింద బరుహా	సాహిత్యం, విద్య, జర్నలిజం	అసోం
4.	మోహన్ స్వరూప్ భాటియా	జానపదసంగీతం	ఉత్తర్‌ప్రదేశ్
5.	సుధన్‌షూ బిస్వాస్	సామాజిక సేవ	శ్చిమబెంగాల్
6.	సాయిఖోం మీరాబాయ్	ఛనాక్రీడలు(వెయిట్‌లిఫ్టింగ్)	మణిపూర్
7.	పండిట్ శ్యాంలాల్ చతుర్వేది	సాహిత్యం, విద్య, జర్నలిజం	ఛత్తీస్‌గఢ్
8.	జోస్ మా జాయ్(విదేశీయుడు)	పారిశ్రామికం/వాణిజ్యం	ఫిలిప్పీన్స్
9.	సుబదాని దేవి	కళలు(అల్లికలు)	మణిపూర్
10.	సోమ్‌దేవ్ దేవ్‌వర్మన్	క్రీడలు(టెన్నిస్)	త్రిపుర
11.	యెషి దోడెన్	వైద్యం	మాచల్‌ప్రదేశ్
12.	అరుప్‌కుమార్ దత్తా	సాహిత్యం, విద్య	అసోం
13.	దొడ్డరేంజ్ గౌడ	కళలు(గేయరచన)	కర్ణాటక
14.	అరవింద్ గుప్తా	సాహిత్యం, విద్య	మహారాష్ట్ర
15.	దిగంబర్ హన్స్‌దా	సాహిత్యం, విద్య	జార్ఖండ్
16.	రాంలి బిన్ ఇబ్రహీం	కళలు(నాట్యం)	మలేషియా
17.	అన్వర్ జలాల్‌పురి (మరణానంతరం)	సాహిత్యం, విద్య	ఉత్తర్‌ప్రదేశ్
18.	పియాంగ్ టెమ్‌జెన్ జమీర్	సాహిత్యం, విద్య	నాగాలాండ్
19.	సితవ్వజోడాటి	సామాజిక సేవ	కర్ణాటక
20.	ఎంఎస్ మాలతీజోషి	సాహిత్యం, విద్య	మధ్యప్రదేశ్
21.	మనోజ్ జోషి	కళలు-నాటకరంగం	మహారాష్ట్ర
22.	రామేశ్వర్‌లాల్ కబ్రా	పారిశ్రామికరంగం	మహారాష్ట్ర
23.	ప్రాణ్‌కిశోర్ కౌల్	కళలు	జమ్ము కశ్మీర్
24.	బౌన్లాప్ కియోకాంగ్న	ఆర్కిటెక్చర్	లావోస్
25.	విజయ్ కిచ్లు	కళలు-సంగీతం	పశ్చిమబెంగాల్
26.	టామీ కోహ్	ప్రజాసంబంధాలు	సింగపూర్
27.	లక్ష్మీకుట్టి	సంప్రదాయవైద్యం	కేరళ
28.	జయశ్రీ గోస్వామి	సాహిత్యం, విద్య	అసోం
29.	నారాయణ్‌దాస్ మహరాజ్	ఆధ్యాత్మికం	రాజస్థాన్
30.	ప్రవాకర మహారానా	శిల్పకళ	ఒడిశా
31.	హున్ మెనీ	ప్రజాసంబంధాలు	కాంబోడియా
32.	నూఫ్ మార్వాయి	యోగా	సౌదీ అరేబియా
33.	జవేరిలాల్ మెహతా	సాహిత్యం-జర్నలిజం	గుజరాత్
34.	కృష్ణబిహారీ మిశ్రా	సాహిత్యం-విద్య	ప.బెంగాల్
35.	పురుషోత్తం మిశ్రా	సినిమా	మహారాష్ట్ర
36.	సుభాషిణీ మిస్త్రీ	సామాజిక సేవ	ప.బెంగాల్
37.	టోమియో మిజోకామి	సాహిత్యం-విద్య	జపాన్
38.	సోందేవ్ మునివోంగ్	ఆధ్యాత్మికం	థాయ్‌లాండ్
39.	కేశవ్‌రావు ముసల్గావోంకర్	సాహిత్యం-విద్య	మధ్యప్రదేశ్
40.	డాక్టర్ థంట్‌మైంట్	ప్రజాసంబంధాలు	మయన్మార్
41.	నానమ్మాళ్	యోగా	తమిళనాడు
42.	సూలగిట్టి నరసమ్మ	సామాజికసేవ	కర్నాటక
43.	విజయలక్ష్మి క్రిష్ణన్	జానపద సంగీతం	తమిళనాడు
44.	న్యోమన్ నార్టా	శిల్పకళ	ఇండోనేషియా
45.	మలయ్ హాజీ అబ్దుల్లా	సామాజిక సేవ	బ్రూనై
46.	గోబర్ధన్ పనిక	చేనేత	ఒడిశా
47.	భవానీచరణ్ పట్నాయక్	ప్రజాసంబంధాలు	ఒడిశా
48.	మురళీకాంత్ పేట్కర్	క్రీడలు	మహారాష్ట్ర
49.	హబీబుల్లో రాజాబౌ	సాహిత్యం, విద్య	తజకిస్థాన్
50.	ఎంఆర్ రాజగోపాల్	వైద్యం	కేరళ
51.	సంపత్‌రాంటేకే	సామాజిక సేవ	మహారాష్ట్ర
52.	చంద్రశేఖర్ రథ్	సాహిత్యం, విద్య	ఒడిశా
53.	ఎస్ఎస్ రాథోడ్	సివిల్ సర్వీస్	గుజరాత్
54.	అమితవరాయ్	సైన్స్, ఇంజినీరింగ్	పశ్చిమబెంగాల్
55.	సందుక్‌రుయిట్	వైద్యం	నేపాల్
56.	ఆర్ సత్యనారాయణ	కళలు(సంగీతం)	కర్ణాటక
57.	పంకజ్ ఎం షా	వైద్యం	గుజరాత్
58.	భజూ శ్యాం	కళలు(పేయింటింగ్)	మధ్యప్రదేశ్
59.	మహరావ్ రఘువీర్‌సింగ్	సాహిత్యం, విద్య	రాజస్థాన్
60.	కిడాంబి శ్రీకాంత్	క్రీడలు(బ్యాడ్మింటన్)	ఆంధ్రప్రదేశ్
61.	ఇబ్రహీం సుతార్	కళలు(సంగీతం)	కర్ణాటక
62.	సిద్ధేశ్వర స్వామిజీ	ఆధ్మాత్మికం	కర్ణాటక
63.	లెంతిన టక్కర్	సామాజిక సేవ	నాగాలాండ్
64.	విక్రమ్ చంద్ర ఠాకూర్	సైన్స్, ఇంజినీరింగ్	ఉత్తరాఖండ్
65.	రుద్రపట్నం తారనాథన్ త్యాగరాజన్	కళలు(సంగీతం)	కర్ణాటక
66.	ఎన్‌గుయన్ తియన్	అధ్యాత్మికం	వియత్నాం
67.	భగీరథ్ ప్రసాద్ త్రిపాఠీ	సాహిత్యం, విద్య	ఉత్తర్‌ప్రదేశ్
68.	రాజగోపాలన్ వాసుదేవన్	సైన్స్, ఇంజినీరింగ్	తమిళనాడు
69.	మనాస్ బిహారీ వర్మ	సైన్స్, ఇంజినీరింగ్	బీహార్
70.	పనాతవానె గంగాధర్‌వితోబాజీ	సాహిత్యం,విద్య	మహారాష్ట్ర
71.	రొములస్ వైటాకర్	జీవవైవిధ్యం	తమిళనాడు
72.	బాబా యోగేంద్ర	కళలు	మధ్యప్రదేశ్
73.	ఏ జకియా	సాహిత్యం, విద్య	మిజోరం

సూర్య
హైదరాబాద్
శనివారం
27 జనవరి 2018

సూర్య స్పోర్ట్స్

కోహ్లీ ఖాతాలో మరో ఘనత

జొహానెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాతో జరుగుతున్న చివరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా సారథి విరాట్ కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు సాధించిన భారత కెప్టెన్‌గా ఘనతకెక్కాడు. అంతకు ముందు ధోనీ పేరుతో ఉన్న రికార్డును కోహ్లీ శుక్రవారం నాడు బద్దలు కొట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ 46 ఓవర్లు ముగిసే సరికి 41 పరుగులు చేశాడు. దీంతో టెస్టుల్లో సారథిగా అతడి పరుగులు 3455కు చేరాయి. ఇందుకు అతడు 57 ఇన్నింగ్స్‌లే తీసుకోవడం గమనార్హం. ధోనీ 96 ఇన్నింగ్స్‌ల్లో 3454 పరుగులు చేశాడు. ఆ తర్వాతి స్థానంలో గావస్కర్ 74 ఇన్నింగ్స్‌ల్లో 3449, మహ్మద్ అజహరుద్దీన్ 68 ఇన్నింగ్స్‌ల్లో 2856, సౌరవ్ గంగూలీ 75 ఇన్నింగుస్‌ల్లో 2561 పరుగులతో ఉన్నారు.



సైనాదే పైచేయి

- సింధుపై సైనా విజయం
- ఇండోనేషియా మాస్టర్స్



జకార్తా : ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీలో పీవీ సింధుపై సైనా నెహ్వాల్ విజయం సాధించింది. టోర్నీలో భాగంగా మహిళల సింగిల్స్ విభాగంలో జరిగిన క్వార్టర్స్‌లో వీరిద్దరూ తలపడ్డారు. రెండు వరుస గేమ్‌ల్లో ఓడిపోయిన సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. 37 నిమిషాల పాటు సాగిన పోరులో సింధు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. మ్యాచ్ ఆరంభం నుంచి సైనాదే పూర్తి ఆధిపత్యం కనబరిచింది. 21-13తో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్న సైనా అదే జోరుతో రెండో గేమ్‌ను ఆరంభించింది. మధ్యమధ్యలో మాత్రమే సింధు నుంచి ప్రతిఘటన ఎదుర్కొన్న సైనా 21-19తో రెండో గేమ్‌ను సొంతం చేసుకుని మ్యాచ్ సొంతం చేసుకుంది. క్వార్ట ర్స్‌లో విజయం సాధించిన సైనా సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. సైనా-సింధు ఇప్పటి వరకు అంతర్జాతీయ వేదికపై 3 సార్లు తలపడగా 2సార్లు సైనా విజయం సాధించింది.

పట్టు దొరికింది..!

- భారత్ రెండో ఇన్నింగ్స్ 247
- దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 17/1
- రాణించిన రహానె, కోహ్లీ, భువి, షమి

జొహానెస్‌బర్గ్ : మూడో రోజు అచ్చొచ్చింది. అద్భుతంగా వుంజుకున్న కోహ్లీసేన అవకాశాలను సృష్టించుకుంది. నిర్దేశించిన లక్ష్యంలోపు దక్షిణాఫ్రికాను కుప్పకూలిస్తే చాలు! విజయం మన సొంతం అవుతుంది. నెర్రలు చాచి.. అస్థిరంగా మారిన పిచ్‌పై బంతి అనూహ్యంగా బౌన్సై బ్యాట్స్‌మెన్‌గాయాల పాలవుతున్న వేళ టీమిండియా అద్భుతంగా ఆడింది. ఆతిథ్య జట్టుకు కష్టతరమైన 240 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. రెండో ఇ న్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌటైంది. నాటకీయ పరిణామాల మధ్య శుక్రవారం ఆట ముగిసే సరికి దక్షిణాఫ్రికా 17/1తో నిలిచింది.



వేగంగా కోహ్లీ

మూడో రోజు ఓవర్‌నైట్ స్కోరు 49/1తో ఆట ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడింది. లోకేశ్ రాహుల్ (16), ఛెతేశ్వర్ పుజారా (16) వెంటవెంటనే ఔటైనా అజింక్య రహానె (48), విరాట్ కోహ్లీ (41) ధాటిగా పోరాడారు. నెర్రలు చాచిన పిచ్‌పై వేసిన బంతులు శరీరానికి తగులుతున్నా భారీ స్కోరు అందించాలన్న లక్ష్యంతో వేగంగా బ్యాటింగ్ చేశారు. క్రీజులోకి వచ్చినప్పట్నుంచి వేగంగా ఆడుతున్న కోహ్లీ చక్కని షాట్లు ఆడాడు. చురకత్తుల్లాంటి బంతులతో దాడి చేస్తున్న సఫారీ బౌలింగ్ బృందంపై ఎదురుదాడికి అర్ధశతకానికి చేరువయ్యాడు. అయితే పేసర్ రబాడ వేసిన ఓ అద్భుత బంతికి విరాట్ పెవిలియన్‌కుపోక తప్పలేదు. ఇన్నింగ్స్ 49.2వ బంతిని రబాడ వేశాడు. చక్కని లైన్ అండ్ లెంగ్త్‌తో వేసిన ఈ బంతి సరిగ్గా పిచ్‌పై ఉన్న ఒక నెర్రపై పడి వేగంగా కోహ్లీ కాళ్లు, బ్యాట్‌కు మధ్యలోంచి దూసుకుపోయింది. అంతకు ముందు సహనంగా ఆడుతున్న మురళీ విజయ్‌ను సైతం రబాడ ఇదే మాదిరిగా పెవిలియన్‌కు పంపించాడు.

రహానె, భువి భాగస్వామ్యం

కోహ్లీ, పాండ్య (4) నిష్క్రమించినా పేసర్ భువనేశ్వర్ కుమార్ (33) అండతో అజింక్య రహానె (48) అద్భుతంగా ఆడాడు. వికెట్ల పతనాన్ని అడ్డుకొని 55 పరుగుల భాగస్వామ్యం అందించాడు. చూడచక్కని షాట్లతో అలరించారు. ఈ క్రమంలో రెండు సార్లు బంతి రహానెను బలంగా తాకింది. అయితే వాటిని కాచుకున్న అతడు నిలకడగా ఆడి అర్ధశతకానికి చేరువయ్యాడు. మరో రెండు పరుగులు చేస్తే అర్ధశతకం పూర్తవుతుందనగా మోర్నీ మోర్కెల్ వేసిన 67.3వ బంతికి పెవిలియన్ చేరాడు. మోర్కెల్ డౌన్ ది లెగ్ వేసిన బంతిని ఆడబోయి కీపర్ డికాక్‌కు క్యాచ్ ఇచ్చాడు. గాల్లోకి ఎగిరి అతడు క్యాచ్ అందుకున్నాడు. చివర్లో భువి, షమి (27) మెరుపులు మెరిపించి స్కోరును 247కు చేర్చారు. ఫిలాండర్, రబాడ, మోర్కెల్ తలో మూడు వికెట్లు పడగొట్టారు.

ఆరంభం నుంచే సఫారీల తడబాటు

విపరీతంగా స్పందిస్తున్న పిచ్‌పై లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా ఆదిలోనే వికెట్ కోల్పోయింది. జట్టు స్కోరు 5 వద్ద అయిడెన్ మార్క్రమ్ (4)ను 1.6వ బంతికి షమి ఔట్ చేశాడు. ఆ తర్వాత ఆమ్లా (2 బ్యాటింగ్; 12 బంతుల్లో), డీన్ ఎల్గర్ (11) నిలకడగా బ్యాటింగ్ చేశారు. ఈ క్రమంలో ఎల్గర్‌కు మూడు సార్లు బంతి తగిలి ఇబ్బంది పడ్డాడు. బుమ్రా వేసిన 8.3వ బంతికి ఎల్గర్ నుదురుకు బలంగా తాకడంతో మ్యాచ్‌ను కాసేపు నిలిపివేశారు. రెండు జట్ల సారథులు మ్యాచ్ రిఫరీతో సమావేశం అయ్యారు. మ్యాచ్ జరుగుతుందా లేదా అని సందేహిస్తున్న సమయంలో వర్షం రావడంతో ఆటను ముగించారు.




ఆటపై దృష్టి పెట్టండి : ద్రవిడ్



క్వీన్స్‌టౌన్ : ఐపీఎల్-2018 ఆటగాళ్ల వేలం ప్రక్రియ ఈ ఉదయం ప్రారంభం కానుంది. బెంగళూరులో జరిగే ఈ కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగనుంది. ఇందుకోసం ఇప్పటికే నిర్వాహకులు ఏర్పాట్లలో మునిగిపోయారు. వేలం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన ద్రవిడ్ పృథ్వీ షా నేతృత్వంలోని అండర్-19 భారత జట్టు ఆటగాళ్లకు ఓ సందేశాన్ని ఇచ్చాడు. ఈ జట్టులోని పలువురు ఆటగాళ్లు ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్న క్రమంలో... ఆటగాళ్లు తాము ఏ జట్టు తరఫున బరిలోకి దిగుతామో, ఎంతకి అమ్ముడుపోతామో, అసలు అమ్ముడుపోతామో లేదో అని ఆందోళన చెందుతున్నారు. వీరి పరిస్థితిని గమనించిన ద్రవిడ్‌కి కోపం వచ్చినట్లుంది. "వేలంపై కాదు ముందు ఆటపై దృష్టి పెట్టండి" అని ఆటగాళ్లకు క్లాస్ పీకాడట. ఐపీఎల్ వేలం ఏటా జరుగుతోంది. కానీ, ఏటా ప్రపంచకప్‌లో ఆడే అవకాశం రాదు. ఈ ఏడాది కాకపోతే వచ్చే ఏడాది అయిన మీరు ఐపీఎల్‌లో ఆడతారు. అప్పుడైనా వేలంలో పాల్గొనవచ్చు. ఇందులో మంచి ప్రదర్శన చేస్తే మీకు కచ్చితంగా స్థానం దక్కుతుంది అని అన్నాడట. ప్రస్తుతం అండర్-19 ప్రపంచకప్‌లో ఆడుతోన్న పృథ్వీ షా, గిల్, హిమాన్షు రానా, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నాగర్ కోటి, శివమ్ మావి, అర్షదీప్ సింగ్, హార్విక్ దేశాయ్ ఐపీఎల్ వేలానికి అందుబాటులో ఉన్నారు.

'ఆస్ట్రేలియా' ఫైనల్లో ఫెడరర్



మెల్‌బోర్న్ : ఊహించనట్లుగానే ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీలో స్విస్ దిగ్గజ ఆటగాడు, డిఫెండింగ్ చాంపియన్ రోజర్ ఫెడరర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్‌లో భాగంగా శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ పోరులో దక్షిణ కొరియాకు చెందిన అన్‌సీడెడ్ హ్యైన్ చుంగ్ మ్యాచ్ మధ్యలో రిటైర్డ్ అయ్యాడు. తొలి సెట్‌ను ఫెడరర్ 6-1తో గెలవడమే కాకుండా రెండో సెట్‌లో 5-2తో ఆధిక్యంతో దూసుకెళ్తున్నసమయంలో హ్యైన్ చుంగ్ అర్ధాంతరంగా మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు. దాంతో ఫెడరర్ మ్యాచ్ పూర్తిగా ఆడకుండానే ఫైనల్‌కు చేరాడు. రేపు జరిగే తుది పోరులో మారిన్ సిలిచ్‌తో ఫెడరర్ అమీతుమీ తేల్చుకోనున్నాడు.

మిక్స్‌డ్ ఫైనల్లో బోపన్న జోడి

ఈ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న(భారత్)- తైమియా బాబోస్(హంగేరి) జంట ఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం నాడే జరిగిన సెమీ ఫైనల్ పోరులో బోపన్న ద్వయం 7-5, 5-7, 10-6 తేడాతో మార్సిలో డిమోలైనర్ (బ్రెజిల్)- మార్టినెజ్ సాంచెజ్ (స్పెయిన్) జంటపై గెలిచి తుది పోరుకు అర్హత సాధించింది. తొలి సెట్‌ను గెలిచిన బోపన్న జంట.. రెండో సెట్‌ను కోల్పోయింది. ఇక నిర్ణయాత్మక మూడో సెట్‌లో తిరిగి వుంజుకున్న బోపన్న ద్వయం ఆ సెట్‌ను గెలవడమే కాకుండా ఫైనల్‌కు చేరింది.టై బ్రేక్‌కు దారి తీసిన మూడో సెట్‌లో ఆధిక్యంలో నిలిచిన బోపన్న జంట ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. శనివారం జరిగే తుది పోరులో బోపన్న-బాబోస్ జోడి.. గాబ్రియేలా డాబ్రోస్కి-మేట్ పావిచ్ జంటతో అమీతుమీ తేల్చుకోనుంది.

సెమీస్‌కు భారత్

- క్వార్టర్స్‌లో బంగ్లాను చిత్తు చేసిన యువసేన
- దాయాది పాకిస్తాన్ జట్టుతో సెమీస్ సమరం
- అండర్-19 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్

క్వీన్స్‌టౌన్ : అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో భారత యువసేన జైత్రయాత్ర కొనసాగుతోంది. పృథ్వీ షా నాయకత్వంలోని భారత్ జట్టు సెమీస్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం నాడు జరిగిన క్వార్టర్ ఫైనల్లో బంగ్లాదేశ్‌ను 131 పరుగుల తేడాతో చిత్తు చేసింది. అన్ని విభాగాల్లో రాణించి ఘన విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. షబ్‌మన్ గిల్ (86), అభిషేక్ శర్మ (50) అర్ధసెంచరీలు సాధించారు. పృథ్వీ షా (40), దేశాయ్ (34) ఫర్వాలేదనిపించారు. 266 పరుగులు లక్ష్యాన్ని బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌ను భారత్ బౌలర్లు వణికించారు. పదునైన బంతులతో బంగ్లా బ్యాట్స్‌మెన్లను పెవిలియన్‌కు వరుస కట్టించారు. దీంతో బంగ్లా 42.1 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో నాగర్‌కోటి 3 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ, శివమ్‌మావి రెండేసి వికెట్లు తీశారు. అనుకుల్ రాయ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఈ నెల 30న జరుగనున్న సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా... పాకిస్తాన్‌తో తలపడనుంది. మరోవైపు ఆస్ట్రేలియా-అఫ్ఘానిస్థాన్ మధ్య ఈ నెల 29న సెమీ ఫైనల్-1 మ్యాచ్ జరగనుంది.





సిరీస్ చేజారాక చిన్న ఊరట

- సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమి తరువాత...
- నాల్గో వన్డేలో ఇంగ్లాండ్‌పై 3 వికెట్ల తేడాతో ఆసీస్ విక్టరీ
- ఇంగ్లాండ్ ఆధిక్యాన్ని 1-3కు తగ్గించిన ఆస్ట్రేలియా



అడిలైడ్ : ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య శుక్రవారం నాడు ఇక్కడ జరిగిన నాలుగో వన్డేలో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ 44.5 ఓవర్లలో 196 పరుగులకు ఆలౌట్ అయింది. ఒక దశలో 8 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. వన్డేల్లో మరో అత్యల్ప స్కోరు నమోదవుతుందనే భావన కల్గింది. ఈ క్రమంలో ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్, ఆల్‌రౌండర్ మహ్మద్ అలీ పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. జట్టు స్కోరు 61 పరుగుల వద్ద మోర్గాన్ (33), 112 పరుగుల వద్ద అలీ అవుటయ్యారు. మోర్గాన్ అవుటయ్యాక క్రీజులోకి వచ్చిన బౌలింగ్ ఆల్‌రౌండర్ క్రిస్ వోక్స్ బాధ్యతాయుతంగా ఆడటంతో ఆ మాత్రం స్కోరు చేయగలిగింది. జట్టు స్కోరు 180 పరుగుల వద్ద వోక్స్ (78, 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) పెవిలియన్‌కు చేరాడు. చివర్లో కుర్రాన్ (35) కూడా రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్‌కు 4, హజల్‌వుడ్‌కు 3, ఆండ్రూ టైకు 3 వికెట్లు దక్కాయి. అనంతరం స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ఆస్ట్రేలియాకు విజయం సాధించడానికి చెమటోడాల్సి వచ్చింది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లో టిమ్ హెడ్(96), మిచెల్ మార్ష్ (32), టిమ్ పెయిన్ (25) రాణించారు. 37 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్‌కు 3 వికెట్లు దక్కాయి. బౌలింగ్‌లో 4 వికెట్లు తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించిన ప్యాట్ కమిన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మొదటి మూడు వన్డేలు ఇంగ్లాండ్ గెలిచిన విషయం తెల్సిందే. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య చివరిదైన ఐదవ వన్డే ఈ నెల 28న పెర్త్‌లో జరుగనుంది.









69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన శకటాల ప్రదర్శన దృశ్యమాలిక

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.